ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

21-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 293 పేజీలు: 10+4 వెల: 6.50


కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు 5లో

ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'



బుధవారం ముంబయిలో ఓటు వేసిన మహారాష్ట్ర సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్ కుటుంబ సభ్యులు

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయే హవా

### పోటాపోటీగా నడిచినా బిజెపి కూటమికే అధికారమంటున్న ఎగ్జిట్ పోల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. అత్యధికంగా మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికే అధికస్థానాలు వస్తున్నాయి. జార్ఖండ్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్డీయేకే ప్రజలు మొగ్గుచూపించినట్లు ముందస్తు అంచనాలు తేటతెల్లంచేస్తున్నాయి. బిజెపి షిండేశివసేన అజిత్‌ఎన్సీపీ మహాయుతి కూటమి 150 నుంచి 195వరకూ అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుందని, ఏకైక అతిపెద్ద పార్టీగా వస్తుందని అంచనావేసాయి. అయితే కేవలం ఒకే ఒక్క సంస్థ పిమార్క్ మాత్రం మహాయుతి స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని, మొత్తం 147 స్థానాలకు మించి ఉండకపోవచ్చని అంచనావేసింది. అదే సమయంలో విపక్ష కూటమి ఎంవిఎ కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేనల కూటమి కూడా గట్టిపోటీ ఇస్తోందని, గరిష్టంగా 130వరకూ స్థానాలు గెలుచుకోవచ్చని సర్వేలు తెలుపుతున్నాయి. అయితే ఈ పిమార్క్ మాత్రం ఎంవిఎకు 126 నుంచి 146 స్థానాల వరకూ లభించే అవకాశం ఉందని ప్రకటించింది. మహారాష్ట్రలోమెజార్టీ మార్కు 145 మాత్రమే. ఇక గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో ఈసారి హేమంత్ సోరెన్ విజయానికి ఎదురీదుతున్నారు. మొత్తం 81 స్థానాల్లో బిజెపి 68 స్థానాలకు పోటీచేస్తే అజ్‌సూ మిత్రపార్టీ 10స్థానాలు, జెడియు రెండు, ఎల్జేపి ఒక స్థానానికి పోటీచేసాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే 42నుంచి 47స్థానాలు గెలుస్తుందని అంచనావేస్తే మహాఘట్‌బంధన్ 25నుంచి 30 స్థానాలు గెలుచుకుంటుందని మ్యాట్రిజ్‌సంస్థ అంచనావేసింది.

జార్ఖండ్‌ముక్తిమోర్చా 41స్థానాలు, కాంగ్రెస్ 30 స్థానాలు, ఆర్జేడి ఆరుస్థానాల్లోను, సిపిఐఎంఎల్ నాలుగు సీట్లలోను పోటీచేసాయి. బిజెపి ఆధ్వర్యం లోని ఎన్డీయే, జెఎంఎం ఆధ్వర్యంలోని ఎంవిఎ కూటమిమధ్యనే గట్టిపోటీ నడుస్తోంది. నాలుగైదు సంస్థలు వెల్లడించిన ఈ ఎగ్జిట్‌పోల్స్‌లో ఎవరికివారి సర్వేలు కొన్ని ఎన్డీయే, మరి >>2

# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

- మొన్న ఎన్నికలు ప్రజాతీర్పు కాదు.. అవినీతి, అక్రమాలపై తిరుగుబాటు
- ఒక్కో ఇటుక పేరుస్తూ ముందుకు వెళ్తున్నా..
- ఎన్ని వేధింపులకు గురి చేసినా రాష్ట్రం కోసం నిలబడ్డా..
- వైఎస్సార్సీ హయాంలో రాష్ట్రం నిర్వీర్యం: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేస్తామని, గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని సిఎం చంద్రబాబు అన్నారు. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై ఎంత తవ్వితే అంత భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. శాసనసభలో సిఎం మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు నన్ను ఆదరించారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ నిత్య విద్యార్థిలా నేర్చుకున్నాను. ఎన్నో కష్టాలు చూశా. అవమానాలు ఎదుర్కొన్నా. 24 క్లైమోర్‌మైన్స్‌తో దాడిచేస్తే వేంకటేశ్వరస్వామి పునర్జన్మ ప్రసాదించి ప్రాణభిక్ష పెట్టారు. ఈ సభలోనే నా కుటుంబసభ్యులను అవనమానపరిచేలా మాట్లాడారు. ఆ సమయంలో తీవ్ర ఆవేదన కలిగింది. వేధింపులకు గురిచేసి చివరికి జైలుకు పంపించారు. నేను ఏ తప్పూ చేయలేదు. చేయను. అనుక్షణ ప్రజల కోసమే పనిచేస్తూ . అలాంటి ఇబ్బందులు పెట్టినప్పుడు ఇంకా మనోధైర్యంతో ముందుకెళ్లాను చాలా అరుదైన సంఘటనలు నా జీవితంలో చూశాను. 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు ప్రపంచదేశాల్లోనని తెలుగువారు రోడ్డు పైకి వచ్చి పోరాడారు. ప్రజలు ఇచ్చిన స్థానాన్ని ఎవరు చెరపాలన్నా చెరగదు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు చేపట్టాను. ఇది అరుదైన అనుభవం.

నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు. అధికారం, సిఎం కుర్చీ, కేంద్ర రాజకీయాలు కూడా కొత్త కాదు. ప్రాంతీయ పార్టీగా టిడిపి కేంద్రంలో ఎన్నోసార్లు కీలకపాత్ర పోషించింది. విధ్వంసమైన వ్యవస్థలు, గాడితప్పిన యంత్రాంగం గత ప్రభుత్వ అప్పులు, తప్పులు ఈ ప్రభుత్వానికి సవాలుగా మారాయి. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలమనే నమ్మకముందా? అని కొందరు అడిగారు. నేను పారిపోను. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేశా ఇప్పుడు కూడా అలాంటి సవాల్‌ను స్వీకరించి మళ్లీ ప్రజలను నిలబెడతాననిచెప్పాను. 21 మంది ఎంపీలతో ఢిల్లీలో మన పరపతి పెరిగింది. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నాం. రాత్రికే రాత్రే ఏదీ సాధ్యం కాదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రజలకు తెలియజేయాలి. అంకిత భావంతో పనిచేస్తూ రాజీ లేకుండా ముందుకెళ్తాం. వైకాపా ప్రభుత్వం శాంతిభద్రతలను గాలి కొదిలేసిందని సిఎం చంద్రబాబు విమర్శిం >>2

## విశాఖ డెయిరీ కుంభకోణంపై అసెంబ్లీలో రభస

### కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతి పెరిగిందని సభ్యుల విమర్శలు

### వేలకోట్లు దోచుకుంటున్నారని ఆరోపణలు



**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ డెయిరీ సహకార రంగం నుంచి కార్పొరేట్ రంగంగా మారడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతికి దారితీసింది' అని పల్లా శ్రీనివాస రావు అన్నారు. 2,000 కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న డెయిరీ నష్టాల బారిన పడటానికి అవకతవకలే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. 'రెండున్నర లక్షల పాడి రైతుల జీవితాలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు.

చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఒకే కుటుంబానికి చెందినవారేనని, వారే ట్రస్టు ఏర్పాటు చేసి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పల్లా పేర్కొన్నారు. "తక్కువ ధరకు పాలను కొనుగోలుచేసి, మార్కెటింగ్‌చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. సహకార రంగం పేరుతో ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందిన వారు, 2006లో కంపెనీ చట్టం కింద మార్పు చేసుకొని ఆస్తులను కాజేశారు" అని ఆరోపించారు.

'రైతుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఎన్నికల ఖర్చులకు డైవర్ట్ చేశారు. రూ. 300 చొప్పున పాడి రైతుల నుంచి వసూలు చేసి, చెన్నై, బెంగుళూరులలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు' అని వివరించారు. టిడిపి ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ డెయిరీ యాజమాన్యంపై కఠిన వ్యాఖ్యలు చేశారు. "డెయిరీని సహకార రంగం నుంచి కార్పొరేట్ చట్టంలోకి మార్చి వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను కాజేసి, నాలుగు రాష్ట్రాల్లో అక్రమ ఆస్తులు ఏర్పరుచుకున్నారు" అని పేర్కొన్నారు.

"విషయం ఎక్కడికి వెళ్లినా, పాల సేకరణ, మార్కెటింగ్, డైరక్టర్ల నియామకాల వరకు అన్నీ ఒకే కుటుంబం ఆధీనంలో ఉండి, పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని' ఆరోపించారు. "రైతుల సంక్షేమం కోసం కేటాయించిన భూములు, నిధులు అన్నీ అక్రమ మార్గాల్లో ఉపయోగించారు. విపరీతంగా బినామీ వ్యవస్థతో డెయిరీ ఆస్తులను మటుమాయం చేశారు' అని ఆరోపించారు.

"జగన్ మోహన్ రెడ్డి ఇసుక కుంభకోణం కన్నా విశాఖ డెయిరీ కుంభకోణం పెద్దదిగా' ఉందని అన్నారు. 'రైతుల నుంచి దోచుకున్న రూ. 400 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

**మంత్రి అచ్చెన్నాయుడు ప్రతిపాదనలు:**

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, '2004లో కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ కంపెనీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం హైకోర్టులో >>2

## పర్యాటక పాలసీకి కేబినెట్ ఆమోదం

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల కి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024-25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, >>2

## గుంటూరు మేయర్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగర మొదటి పౌరుడు మాట్లాడేది అలాగేనా, బాధ్యత ఉండాలికదా? అని నిలదీసింది. అసభ్య పదజాలంతో కుటుంబసభ్యులు, తల్లులపై దాడి చేస్తారా? అని ప్రశ్నించింది. అసభ్య భాషను ఉపయోగిస్తే ఏ పార్టీ వారినైనా శిక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. సేవ చేసి ప్రజలకు దగ్గరవ్వాలికాని, అసభ్యకర భాషతో కాదని హైకోర్టు హితవుపలికింది. బాధ్యతగా మెలిగేలా ఉండమని చెప్పాలని ఆయన తరఫు న్యాయవాదికి సూచించింది. మనోహర్ నాయుడికి నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. కాగా పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను అవమానించేలా మాట్లాడటంపై అరండల్‌పేట పోలీసు స్టేషన్‌లో మనోహర్ నాయుడిపై కేసు నమోదైంది.



రెండేళ్లు కొవిడ్ ఉన్నా ఆర్థిక వృద్ధి రేటు పెంచాం

మా హయాంలో అప్పుల భారం తగ్గించాం

టిడిపి హయాంలోనే పరిమితికి మించిన అప్పు

అబద్ధాలు చెప్పడం ధర్మమా బాబూ!: మాజీ సిఎం జగన్

## అప్పులపై చంద్రబాబు దుష్ప్రచారం

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులపై సిఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.తన తల్లి,చెల్లి అంశాలను తరచు ప్రస్తావిస్తూ తమ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులకు బతికి ఉండగా ఇంటికి తీసుకుని వెళ్లి,వారి అన్నంపెట్టిన పాపాన పోని చంద్రబాబు,తమ కుటుంబ విషయాలల్లో తలదూరుస్తున్నారన్నారు.బుధవారం ఆయన తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీలోని వివిధ అంశాలపై ఆరోపణలు చేసారు.ముఖ్యంగా ఆర్థిక ప్రణాళికలలో తమపై చేసిన విమర్శలకు ఘాటుగా జవాబును ఇచ్చారు. బడ్జెట్ పేజీ నెం.14. 16 రెండు పేజీలు చూస్తే.. రాష్ట్ర అప్పులు 2018-19 నాటికి రూ.2.57 లక్షల కోట్లు అని చూపారు. దానికి గవర్నమెంట్ గ్యారెంటీ రూ.55 వేల కోట్లు కూడా కలిపితే అప్పటికి రాష్ట్ర అప్పు మొత్తం రూ.3.13 లక్షల కోట్లు. అలాగే 2024లో వైయస్సార్సీ దిగిపోయే నాటికి ఉన్న అప్పులను అదే పేజీలో చూపారు. అప్పులు రూ.4.91 లక్షల కోట్లకు ఎగబాయాయని, గవర్నమెంట్ గ్యారెంటీ అప్పులు మరో రూ.1.54 లక్షల కోట్లు, రెండూ కలిపితే మొత్తం అప్పు 6.46 లక్షల కోట్లు అని తేల్చారు.

అది బడ్జెట్‌లోనే కాకుండా, 2023-24లో కాగ్ రిపోర్ట్ (పేజీ నెం.18. 20)లో చూపారు. అందుకే మరోసారి చంద్రబాబును అడుగుతున్నాను. అయ్యా, అబద్ధాల చెప్పడం ధర్మమేనా? రూ.10 లక్షల కోట్లు, రూ.12 లక్షల కోట్లు.. చివరకు ఎన్నికల నాటికి రూ.14 లక్షల కోట్లు అని చెప్పడం ధర్మమేనా? చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా అదే దుష్ప్రచారం చేస్తూ. ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ (వ్యవస్థీకృత నేరం) చేశారు.అది తప్పైతే అసెంబ్లీలో ఎందుకు పెట్టారు? చంద్రబాబు తన గుండెల మీద చేయి వేసుకుని, ప్రజలకు చెప్పాలి. అధికారంలోకి వచ్చి 6 నెలలైంది. అధికార యంత్రాంగమంతా ఆయన చేతుల్లోనే ఉంది. తన చేతుల్లో ఉన్న అధికారులతోనే బడ్జెట్ తయారు చేయించి, సభలో ప్రవేశపెట్టారు. అందులోని అధికారిక లెక్కలను కాగ్ కూడా ధృవీకరించింది. ఆ తర్వాతకూడా నీ హయాంలో, నీ అధికారుల చేత నీవు ప్రవేశపెట్టిన నీ బడ్జెట్, >>2

## ఉద్యోగ భద్రత కల్పించండి

### ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు



బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్రమంలో ఏపిటిడబ్ల్యూఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను ఈ ధర్నా చౌక్ నుండి పలుమార్లు వ్యక్తం చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్ >>2



మన్యంలో కురుస్తున్న పొగమంచుతో దారి కనిపించని పరిస్థితి

## వణికిస్తున్న చలి

### మన్యంలో మరింత తగ్గిన ఉష్ణోగ్రత

### జి.మాడుగుల: 9.4°, అరకు వ్యాలీ: 8.8°

**పాడేరు,నవంబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువై మన్యంలో ఉన్న ప్రజలను చలి పులి గజగజ లాడిస్తు ఉంది.మన్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి గాలులు వీస్తూ ప్రజలను చలి వణికిస్తోంది.దీంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు బయటకు రావడానికి ఇష్టపడటం లేదు.పనులు ఉంటే స్వెట్టర్లు,జర్కిన్‌లు,మంకీ టోపీలు, శాలువాలు కప్పుకొని బయటకు వచ్చి వారి పనులు ముగించుకుని వెళుతున్నారు.గత వారం రోజులుగా మన్యంలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది.ఐతే మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలికి అలాగే కురుస్తున్న మంచు దృశ్యాలకు ఎంజాయ్ చేస్తున్నారు.ప్రతీ రోజూ ఉదయం మంచు ఎనిమిది గంటలు వరకూ కురుస్తూ ఉంది.దీంతో బస్సులు, లారీలు, వ్యాన్లు,ద్విచక్ర వాహనాలు,ప్రైవేటు జీప్‌లు నడుపుతున్న వాహన చోదకులు ఏల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు.

అల్లూరి జిల్లా ఏజెన్సీలో బుధవారం నమోదు అయిన ఈ ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు మండలం మినుములూరులో 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా,అనంతగిరి 11.0 ఉష్ణోగ్రత నమోదు కాగా,అరకు వ్యాలీ 8.8 ఉష్ణోగ్రత నమోదు కాగా,చింతపల్లి 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా డుంబ్రిగూడ 9.2 ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 9.4 ఉష్ణోగ్రత నమోదు కాగా జి కె వీధి 10.6 ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట 11.8 ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు14.5 ఉష్ణోగ్రత నమోదు కాగా ముంచంగిపుట్టు 10.8ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 12.8 ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 11.8ఉష్ణోగ్రత నమోదు అయింది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ జీరో డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



## ప్రశ్నోత్తరాల్లో గందరగోళం.. అధికారులపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో నిర్వహిస్తున్న ప్రశ్నోతరాల్లో గందరగోళం చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని హితవుపలికారు. గోదావరి పుష్కరాల పనులపై జలవన >>2



బుధవారం గయానాలోని జార్జిటౌన్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయే హవా

>> కొన్ని ఎంవిఎకు విజయం వరిస్తుందని చెపుతూ వచ్చాయి. ఇక మహారాష్ట్రలోని 288 స్థానాల్లో మహాయుతిలోని బిజెపి 113, శివసేన 52, ఎన్సీపీ 17 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. అదే ఎంవిఎ కూటమిలో కాంగ్రెస్‌కు 35, శరద్‌పవార్ ఎన్సీపీకి 30, ఉద్ధవ్‌థాక్రేకు 28 సీట్లు వస్తాయని వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్ మహాయుతిలోని బిజెపికి 90 ప్లస్,షిండే సేనకు 48 ప్లస్, ఎన్సీపీ అజిత్‌కు 22 ప్లస్ వస్తాయి. ఎంవిఎకు కాంగ్రెస్ 63 ప్లస్, థాకరే శివసేన 35ప్లస్, శరద్‌పవార్ ఎన్సీపీకి 40 ప్లస్ ఉంటాయని అంచనా. జార్ఖండ్‌లో అయితే ఎన్డీయే కూటమిలోని బిజెపికి 40 ప్లస్, అజ్‌సూకు ఐదు ప్లస్, జెడియుకు ఒకటి,ఎల్జేపీ పోతేలేదని చాణక్య స్ట్రాటజీస్ ప్రకటించింది. అదే జెఎంఎం కూటమికి సొరెన్ కూటమికి 26ప్లస్, కాంగ్రెస్‌కు 10 ప్లస్, ఆర్జేడికి 3 ప్లస్ వస్తాయని అంచనా.

| మహారాష్ట్ర | | | |
|---|---|---|---|
| సర్వేసంస్థపేరు | ఎన్‌డిఎ | ఎంవిఎ | ఇతరులు |
| చాణక్య స్ట్రాటజీస్ | 152-160 | 130-138 | 6-8 |
| లోక్‌షాహి మరాఠి రుద్ర | 128-142 | 125-140 | 18-23 |
| మ్యాట్రిజ్ | 150-170 | 110-130 | 8-10 |
| పిమార్క్ | 137-157 | 126-146 | 2-8 |
| జార్ఖండ్ | | | |
| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | అలయన్స్ | ఇతరులు |
| యాక్సిస్ మై ఇండియా | 25 | 53 | 3 |
| మ్యాట్రిజ్ | 42-47 | 25-30 | 1-4 |
| పీపుల్స్ పల్స్ | 44-53 | 25-37 | 5-9 |
| టైమ్స్ నౌ జెవిసి | 40-44 | 30-40 | 1-1 |

# కేబినెట్ ఆమోదం

>> ఆస్తులు , అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో 85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం.
నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనేదానిపై చర్చ.
పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం.
దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం.
ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం.
స్వయంగా ఈగల్ పేరును సూచించిన సీఎం చంద్రబాబు.

# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

>> చారు. శాసనసభ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజకీయ నాయకులను నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా భూకబ్జాలు చేస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు చెప్పారు. అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు..

**సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం..**

కూటమి పాలన ప్రారంభమై 162 రోజులు అయింది. గాడి తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాం. అప్పులు లేవని బయట ఇష్టానుసారంగా ప్రచారం చేశారు...సాక్ష్యాలతో రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయని చూపించాం. సంతృప్తి, సంతోషం, భద్రత కల్పించే విధానాలు తీసుకొచ్చాం. 2014లో రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ, ఎస్టీలకు 27 సంక్షేమ పథకాలు, ముస్లింలకు 10 పథకాలతో పాటు బీసీలకు ఆదరణ వంటి పథకాలతో ముందుకెళ్లాం. 127 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. ఎన్టీఆర్ బేబీ కిట్, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, మహాప్రస్థానం అంబులెన్సులను ప్రవేశపెట్టాం. గెలిచిన వెంటనే పింఛను రూ.4 వేలకు పెంచాం. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నాం. సంపన్న రాష్ట్రాలు కూడా ఇంతలా పెన్షన్లు ఇవ్వడం లేదు. పేదల కోసం ఇప్పటికే 198 చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. పేదలకు, ఆకలేసేవారికి కనీసం తిండిపెట్టడం మన బాధ్యత. ఇప్పటికి 1.18 కోట్ల మంది అన్నక్యాంటీన్లలో భోజనం చేశారని సిఎం అన్నారు.

**ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీళ్లు..**

కేంద్రం ఇచ్చిన నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించింది. రూ.4,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సెంట్రల్లీ స్పాన్సర్ పథకాలకు నిధులు తెచ్చాం. జల్ జీవన్ మిషన్ పథకం కింద కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తాం. పంచాయతీలకు రూ.990 కోట్లు విడుదల చేశాం. నరేగాలో ఎక్కడ పని చేశారో గత ఐదేళ్లు మళ్లేదు. ఆడిట్ చేయలేదు..మంచి పథకాన్ని భ్రష్టు పట్టించారు. నరేగా నిధులు ఉపయోగించుకుని గతంలో 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజున గ్రామ సభలు పెట్టి రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు ఆమోదం తెలిపాం. రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా భయంగా ఉంది. రోడ్డు మన నాగరికతకు చిహ్నం. గ్రామాల్లో రైతులు పండించే పంటలు మార్కెట్ కు తీసుకెళ్లాలన్నా రోడ్లు కావాలి. ఉన్న రోడ్లను చూసి గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు భయపడే పరిస్థితి కల్పించారు. అందుకే గుంతలు పూడ్చేందుకు రూ.860 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. రూ.75 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి...మరో రూ.30 వేల కోట్ల పనులు కూడా రానున్నాయి. రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి దశదిశ..**

విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయింది...గత పాలకుల నిర్వాకంతో బ్రాండ్ పోయింది....సమస్యలు కూడా వచ్చి పడ్డాయి. ఆర్థిక వ్యవస్థ, అధికార యంత్రాంగం నిర్వీర్యం అయ్యాయి. కానీ దృఢ సంకల్పంతో రాజీపడకుండా ముందుకెళ్తూ రాష్ట్రానికి దశదిశ చూపించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం రోజున రాష్ట్రంలో పెద్దఎత్తున నివాళులర్పిస్తాం. ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాం. సోషల్ మీడియా సైకోలను, గంజాయి ముఠాను అరికట్టడంలో రాజీపడం. ఏ ఆడబిడ్డను అవమానపరిచినా వారికి అదే చివరి రోజు అని సిఎం చంద్రబాబు హెచ్చరించారు.

## 23న బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో గురువారం నాటికి ఏర్పడనున్న ఉపరితల ఆవర్తనం 23 నాటికి అల్పపీడనంగా బలపడనుంది. అది క్రమంగా వాయుగుండంగా బలపడొచ్చని భారత వాతా వరణ విభాగం అంచనావేస్తోంద. ఇది తమిళనాడు, శ్రీలకం తీరాలవైపుకదిలే అవకాశ ముంది. దీని ప్రభావంతో ఈ నెల 26 తర్వాత దక్షిణ కోస్తా రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. 27,28 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు కురుస్తాయని అంచనావేస్తున్నారు.

## లేని వాలంటీర్లకు వేతనాలు ఎలా?: మంత్రి డోలా

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లకు వ్యవస్థ మనుగడలో లేదని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. వాలంటీర్లను వైకాపా ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. గత ప్రభుత్వ చర్యల వల్లే ఆ వ్యవస్థ మనుగడలో లేకుండా పోయింది. వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడా నికి మేం ప్రయత్నించాం కానీ లేని ఉద్యోగులకు వేతనాలు ఎలా చెల్లించాలి? వాళ్లు విధుల్లో ఉంటే కొనసాగించే వాళ్లం. 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యస్థ ఉనికిలో లేదు. వారికి సంబంధించి గత ప్రభుత్వం జీవోలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు వారితో రాజీనామా చేయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఉంది.



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు భూమి పూజ నిర్వహించిన దృశ్యం

# తిరుపతి భూదేవికాంప్లెక్స్‌లో 'సిబిఐ సిట్' కార్యాలయం

**తిరుమల,నవంబరు 20(ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారని ఆరోపణలపై దర్యాప్తుకు నియామకమైన సిబిఐ సిట్‌బృందం రేపు తిరుమలకు వస్తున్నట్లు సమాచారం. ఈ బృందం తాత్కాలిక కార్యాలయాన్ని, అవసరమైన సిబ్బందిని, పరికరాలను పూర్తిస్థాయిలో టిటిడి సమకూరుస్తోంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో నియామకమైన ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖ పట్నంలోని సిబిఐనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖనుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాధజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ ఉన్న విషయం తెలిసిందే. ఇంకా 30మంది వరకు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది వీరికిసహాయకులుగా నియామకమౌతా న్నారు. ఈబృందం తిరుమలకు చేరు కోనున్నా రనేది సమాచారం. వారం, పది రోజుల పాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల, తిరుపతిలలో ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూతయారీ, విక్రయాల వరకు చేపట్టను న్నారు. పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ. శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తని ఖీలుచేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధారణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా చర్యలకు రంగంసిద్ధంచేశారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు స్దిదమైంది.

## అసెంబ్లీలో రభస

>> కేసు నడుస్తోంది' అని వివరించారు. 'పాల ధర తగ్గించడం, దాణా ధర పెంపు వంటి చర్యలు రైతులకు అన్యాయం చేస్తాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలి' అని అన్నారు. సభా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అచ్చెన్నా యుడు, అందరి సమ్మతితో స్పీకర్ ఆమోదం తెలిపారు. "విశాఖ డెయిరీ అవకతవకలపై హౌస్ కమిటీ విచారణ చేపట్టాలి' అని చెప్పారు. ఈ వివాదంపై సిఐడి జ్యూడీషియల్ విచారణలు జరుగుతాయా? లేదా హౌస్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది. ఈ అంశంపై స్పీకరు అయ్యన్నపాత్రుడు తీవ్రంగానే స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు.

## భద్రత కల్పించండి

>> సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షి యల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్‌నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్ కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆగ్రహం

>> రుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు శాసనసభలో ప్రశ్న ఎదురైంది.
ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న వచ్చింది. ఒకే మంత్రికి ఉభయ సభల్లో ప్రశ్న ఎలా వేస్తారని అధికారులను స్పీకర్ ప్రశ్నించారు. దీనిపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

# కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తాం

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షిత మంచి నీరు ప్రతిఒక్కరి హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జల జీవన్ మిషన్‌పై శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. ప్రతి ఇంటికి తాగు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దు తామని వెల్లడించారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని కిడ్నీ సమస్యలు తగ్గిస్తామని చెప్పారు. చాలా ఆర్వో ప్లాంట్లు పాడైపోయాయని సభ్యులు సభ దృష్టికి తీసుకు రాగా వాటిని పునరుద్ధరిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.
ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్దు. గత పాలకులు నిర్లక్ష్య పూరిత వ్యవహారాల మూలంగానే డయేరియా లాంటివి ప్రబలాయి. గ్రామీణ నీటి సరఫరా విభాగంవారు ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల వ్యవధిలో నిర్వహణ పనులు చేపట్టాలి. ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు సరఫరా అనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు నిర్మాణా త్మకంగా పనులు చేపడుతున్నాము. గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారని పవన్ విమర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయమని తెలిపారు. సామాజిక మాధ్యమాల విషయంలో అసభ్యకరమైన పోస్టుల విషయంలోనూ కఠినంగా వ్యవహరించా రని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్
సీపీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలపైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులమని చెప్పుకునే గూండాలకు గట్టి హెచ్చరిక చేసిన సీఎం, హోం మంత్రికి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇసుక, బెల్టు దుకాణాలు ఇతర అంశాలపై సీఎం ఆశయాలను నెరవేర్చేలా మంత్రులంతా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. నిర్దేశిత సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా రక్షితమంచి నీటిని అందించేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రక్షిత తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదని అన్నారు.

# చంద్రబాబు దుష్ప్రచారం

>> నీ లెక్కలను కాగ్ ధృవీకరించిన తర్వాత, సభలో పెట్టిన తర్వాత కూడా.. ఈ అప్పుల గురించి, మీరు ఖరారు చేసిన వివరాల మీద మీరే ఒప్పుకోకపోతే.. ఇక అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టారు?. చెప్పే అబద్ధాలకు ఒకటే బొంకు. అందుకే బొంకుల బాబు అని చంద్రబాబును ఎందుకు అనకూడదు?మీరు రూ.42 వేల కోట్లు ఎగ్గొట్టి పోయారు స్పిల్ ఓవర్ అక్కౌంట్స్ మీద కూడా అదే దుష్ప్రచారం. అవి ఏటా ఉంటాయి. ప్రతి బడ్జెట్ నుంచి, మరో బడ్జెట్‌కు స్పిల్ ఓవర్ బిల్స్ ఉంటాయి. అలా 2019లో చంద్రబాబు దిగిపోతూ మాకు పెట్టిపోయిన బిల్లులు ఏకంగా రూ.42,183 కోట్లు. బహుశా ఏ ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో గిఫ్ట్‌లు ఇవ్వదు. అయినా మేము చిరునవ్వుతో చెల్లించాం.బాబు హయాంలో పరిమితికి మించి అప్పు 2014-19 మధ్య ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి మించి రూ.28,457 కోట్లు ఎక్కువ అప్పు చేశారు. అది కాగ్ నివేదికలోనే ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలో కూడా ఉంది. ఆ మేరకు మా ప్రభుత్వ హయాంలో అప్పులపై కోత పడింది. ఆ విధంగా చూస్తే.. మా హయాంలో చేసిన ఎక్కువ అప్పు కేవలం రూ.1647 కోట్లు మాత్రమే. మరి ఎవరు ఆర్థిక విధ్వంసకారుడు. ఎవరు క్రమశిక్షణతో నడిచారు అన్నది ఈ డేటా చూస్తే అర్థమవుతుంది.

**సూపర్‌సిక్స్ అమలు లేదు:**

సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం లేదు. దాంట్లో చాలా చిన్న అంశం గ్యాస్ సిలిండర్ పంపిణీ. అందులో పెద్దవి ఏమిటంటే.. చిన్నపిల్లలకు నీకు రూ.15 వేలు అని, వాళ్ల అమ్మ కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, ఆ ఇంట్లో అత్త కనిపిస్తే నీకు రూ.48 వేలు.. సంతోషమా? ఇంట్లో పిల్లాడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, రైతు కనబడితే నీకు రూ.20 వేలు అనేవారు. - అవన్నీ పెద్దవి. అందులో మోసం చేశారనుకుంటే.. చిన్నవైనా గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు. సిలిండర్లపై ఒక్కొ క్కరు ఒక్కోమాట. - రాష్ట్రంలో యాక్టివ్ సిలిండర్లు 1.55 కోట్లు. ఆయిల్ కంపెనీల డేటా ఇది. ఆ లెక్కన ఒక్కోటి రూ.895. ఏటా మూడు సిలిండర్లు. మొత్తం కలిపితే రూ.4200 కోట్లు. బడ్జెట్‌లో పెట్టింది రూ.895 కోట్లు. అంటే ఒక సిలిండర్ కూడా ఇవ్వరు. - ఒక సిలిండర్ ఇవ్వాలన్నా రూ.1400 కోట్లు కావాలి. కానీ ఆ కేటాయింపు లేదు. అది దారుణ మోసం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.5.04
పుష్యమి మ.3.34
వర్జ్యం : తె.5.13-6.55
దు.ఉ.10.08-10.53, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.30
సా.3.45-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాలలోని వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** మీ ప్రతిభకు గుర్తింపు లభి స్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. స్వల్ప ధన లాభం.

**కన్య :** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. రుణబాధలు తొలగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** ప్రత్యర్థుల పై పట్టు సాధిస్తారు. బంధువుల తాకిడి పెరుగును. ప్రయాణా లలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా సాగుతాయి.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. జీవిత భాగస్వామి నుండి ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 020675
2nd Prize Rs.7000/- 00539
3rd Prize Rs.3500/-
04929 26533 34111 64642 68881
71978 84117 84520 87357 93727
4th Prize Rs.200/-
1208 1742 1954 3095 4472
4720 5787 7124 8520 9507
5th Prize Rs.100/-
0088 1153 1923 2607 4488
4721 4992 5687 5783 6869
6th Prize Rs.50/-
0003 1447 3156 4665 6837 8285
0190 1539 3212 4935 7236 8349
0328 1664 3465 5170 7242 8396
0400 1752 3626 5405 7404 8693
0434 1919 3721 5562 7461 8809
0542 1990 3941 5643 7549 8916
0590 2051 3957 5712 7561 8992
0644 2133 3971 5761 7562 9029
0717 2182 4189 5868 7572 9076
0980 2283 4253 5880 7577 9151
1180 2486 4259 5960 7616 9232
1192 2617 4298 6012 7687 9387
1253 2746 4330 6373 7863 9665
1269 2820 4354 6374 7865 9742
1329 2852 4441 6408 8104 9973
1339 2876 4521 6787 8107
1382 3134 4636 6814 8201

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 483249
2nd Prize Rs.7000/- 32875
3rd Prize Rs.3500/-
02945 15865 26708 38746 41727
50989 52617 77601 81372 96590
4th Prize Rs.200/-
1249 2187 2548 2852 3782
4264 6315 9438 9820 9967
5th Prize Rs.100/-
0007 2630 4292 4394 4442
4553 4960 5593 7013 7639
6th Prize Rs.50/-
0152 1543 3232 4948 6601 8451
0183 1587 3277 5115 6638 8459
0251 1719 3428 5341 7000 8473
0301 1784 3506 5414 7134 8559
0340 1797 3575 5563 7156 8591
0344 1844 3648 5602 7171 8663
0614 1859 3652 5631 7367 8675
0691 1882 3655 5695 7411 8971
0869 1970 3832 5842 7414 9045
0893 1991 4149 5909 7837 9329
1037 2082 4164 5936 7848 9526
1219 2194 4348 6120 8145 9544
1263 2202 4362 6166 8216 9612
1344 2778 4397 6313 8242 9721
1396 2822 4479 6449 8262 9896
1401 3131 4568 6548 8332
1497 3189 4854 6562 8416

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 651066
2nd Prize Rs.7000/- 43250
3rd Prize Rs.3500/-
07678 08603 09694 35625 40349
41522 49409 67225 77896 82950
4th Prize Rs.200/-
0022 1590 2763 4458 5477
6236 6304 6308 7521 9633
5th Prize Rs.100/-
1462 1747 2310 3082 3196
4724 5179 5196 5832 8532
6th Prize Rs.50/-
0215 2035 3944 5409 6496 9019
0222 2347 3988 5482 6509 9047
0310 2398 4126 5540 6609 9178
0452 2427 4166 5705 6736 9331
0534 2459 4277 5711 6794 9403
0606 2477 4365 5776 7470 9461
0705 2488 4402 5795 7488 9617
0710 2575 4411 5870 7500 9632
0856 2711 4453 5916 7823 9689
0906 2958 4592 5918 7859 9703
0907 3050 4666 6009 8088 9739
0963 3061 4761 6075 8123 9741
0997 3085 4803 6114 8379 9789
1121 3164 4822 6148 8489 9854
1176 3325 4967 6359 8821 9970
1557 3380 5313 6368 8840
1931 3923 5396 6406 8878

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574557
2nd Prize Rs.7000/- 95702
3rd Prize Rs.3500/-
20086 25298 31894 43260 46902
53707 55125 57188 64763 75200
4th Prize Rs.200/-
0501 1213 2892 3808 3986
7370 7389 9149 9348 9960
5th Prize Rs.100/-
0002 1117 1513 2545 3036
3371 4169 5945 8896 9654
6th Prize Rs.50/-
0065 2975 4460 5775 7265 8532
0428 3103 4497 5855 7280 8536
0900 3134 4510 5975 7330 8595
1125 3245 4611 6082 7376 8604
1191 3345 4620 6230 7491 8902
1379 3457 4774 6287 7508 8936
1621 3527 4822 6373 7672 8949
1624 3575 4842 6569 7711 9058
1634 3703 4867 6603 7979 9091
2028 3709 4949 6613 8075 9178
2208 3855 5158 6632 8105 9196
2392 3896 5229 6676 8130 9353
2394 3922 5287 6710 8199 9626
2414 4004 5301 6935 8291 9738
2432 4020 5330 7143 8317 9820
2492 4131 5403 7152 8346
2932 4441 5410 7178 8503

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 364849
2nd Prize Rs.7000/- 75370
3rd Prize Rs.3500/-
02448 03985 18272 21801 32563
52243 69564 81136 83463 99605
4th Prize Rs.200/-
2218 2798 3203 3953 5046
5146 5971 7512 7654 9069
5th Prize Rs.100/-
0801 0991 4210 4587 5680
6040 6304 7840 8172 8613
6th Prize Rs.50/-
0048 1601 3148 4675 6269 7978
0113 1611 3167 4696 6306 8048
0226 1641 3208 4776 6459 8084
0524 1669 3308 4788 6474 8294
0596 1784 3367 4789 6763 8436
0633 1823 3388 4986 6948 8515
0681 1968 3393 5172 7093 8955
0886 2140 3511 5316 7271 8993
0917 2156 3612 5328 7387 9026
0952 2173 3830 5343 7425 9066
1006 2226 4063 5454 7499 9101
1043 2349 4115 5474 7615 9251
1119 2392 4161 5496 7621 9285
1245 2640 4307 5497 7673 9380
1265 2704 4430 5614 7701 9957
1361 2763 4526 5781 7724
1480 3031 4531 5874 7922

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 626704
2nd Prize Rs.7000/- 74646
3rd Prize Rs.3500/-
27452 27475 42342 51742 63248
76843 76903 89981 98149 98184
4th Prize Rs.200/-
0274 1494 2600 2955 3353
4577 4752 5457 5474 9307
5th Prize Rs.100/-
3244 4126 4663 6224 7515
7797 8107 8561 9109 9612
6th Prize Rs.50/-
0096 0968 3028 5137 7025 8583
0208 0980 3043 5157 7286 8724
0263 1027 3158 5223 7343 8874
0308 1072 3250 5347 7384 8993
0345 1096 3313 5387 7479 9471
0353 1244 3522 5577 7550 9492
0474 1268 3701 5693 7564 9499
0486 1423 3821 5716 7630 9506
0502 1512 3870 5767 7707 9541
0576 1618 4087 5883 7822 9557
0650 1703 4090 5900 7830 9598
0667 1765 4252 6151 7877 9611
0725 2147 4339 6298 8012 9663
0775 2264 4681 6422 8022 9699
0800 2467 4749 6674 8025 9803
0808 2542 5103 6690 8072
0838 2834 5104 6710 8324

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 973447
2nd Prize Rs.7000/- 30286
3rd Prize Rs.3500/-
01355 20901 30226 34516 38937
42458 64885 91440 91453 94699
4th Prize Rs.200/-
0965 2072 3494 4261 5427
6923 7365 7507 7945 7984
5th Prize Rs.100/-
0339 0869 3050 3162 5300
5453 5949 6392 7045 7675
6th Prize Rs.50/-
0002 1835 2943 5039 6284 8300
0224 1866 2948 5206 6448 8658
0344 1879 2956 5457 6604 8722
0569 1938 3135 5478 6635 8883
0733 2023 3399 5480 6684 8996
0814 2092 3450 5566 6712 9121
0935 2111 3527 5595 6717 9177
0963 2155 3574 5622 6737 9196
1077 2399 3754 5670 6756 9372
1153 2503 3797 5728 7233 9405
1274 2529 3812 5779 7431 9433
1369 2540 4038 5816 7598 9565
1621 2553 4172 5870 7684 9682
1632 2628 4590 5876 7807 9793
1685 2629 4643 6074 7942 9838
1744 2811 4662 6081 7950
1818 2881 5004 6194 8008

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 185683
2nd Prize Rs.7000/- 64170
3rd Prize Rs.3500/-
12268 12738 13347 23553 24207
25805 71301 79668 87180 98320
4th Prize Rs.200/-
0371 3434 5460 5907 6127
6471 6964 8375 9397 9625
5th Prize Rs.100/-
0240 0565 0825 1146 1576
2238 4074 4956 6440 6538
6th Prize Rs.50/-
0183 2107 3216 5228 7003 8667
0297 2135 3335 5432 7107 8714
0742 2311 3500 5667 7234 8716
0836 2336 3546 5888 7332 8719
0915 2341 3586 5901 7501 8963
0919 2383 3701 5995 7641 8964
0970 2417 3931 6027 7717 9003
1157 2514 3959 6121 7734 9009
1182 2543 3968 6262 7764 9069
1353 2659 4408 6717 7947 9072
1360 2709 4577 6752 8142 9233
1418 2788 4584 6762 8227 9287
1474 2826 4627 6805 8364 9341
1509 2910 4696 6839 8405 9374
1522 2959 4907 6909 8528 9726
1647 2993 5052 6935 8586
1735 3065 5113 6971 8613

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 335309
2nd Prize Rs.7000/- 13337
3rd Prize Rs.3500/-
07167 15953 26207 35899 37415
45990 76837 78878 99049 99701
4th Prize Rs.200/-
0269 0994 1718 1850 2707
3709 4244 6250 8095 9309
5th Prize Rs.100/-
0638 1231 1652 1985 2386
3030 3579 5461 5900 9915
6th Prize Rs.50/-
0100 1566 2817 4625 6327 7745
0122 1620 3001 4687 6394 7748
0128 1693 3056 4744 6506 7957
0190 1705 3103 4830 6586 8075
0654 1747 3139 4954 6652 8167
0676 1882 3181 5155 6754 8186
0786 1903 3335 5242 6768 8249
0800 1921 3409 5399 6784 8402
0832 1986 3491 5573 6878 8598
0875 2040 3508 5955 7169 8747
0992 2443 3583 5977 7218 8756
1205 2456 3622 6125 7225 9044
1249 2486 3702 6163 7413 9460
1353 2509 3862 6187 7440 9688
1430 2588 4063 6205 7452 9894
1467 2656 4157 6246 7472
1477 2797 4274 6290 7643

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256913
2nd Prize Rs.7000/- 42841
3rd Prize Rs.3500/-
10196 14419 18405 19420 47103
50733 50843 69487 75192 75581
4th Prize Rs.200/-
0485 2288 4056 5057 6152
7260 7319 8321 8514 9189
5th Prize Rs.100/-
0245 1241 3059 3683 4196
5900 6019 6762 7213 9567
6th Prize Rs.50/-
0052 1709 3040 5097 6485 8348
0162 1875 3067 5147 6617 8357
0340 1909 3088 5159 6660 8558
0369 1964 3329 5256 6737 8694
0522 2068 3391 5306 6740 8700
0682 2113 3401 5493 6746 8705
0763 2131 3472 5686 6836 8825
0871 2222 3743 5765 6860 8923
0884 2232 3798 5777 7015 9068
1247 2459 3954 5908 7226 9098
1339 2533 4129 5909 7347 9204
1348 2552 4250 6016 7890 9218
1373 2577 4581 6048 7917 9555
1560 2641 4755 6167 8021 9755
1643 2668 4827 6385 8050 9859
1662 2875 4926 6422 8091
1670 3016 5013 6470 8097

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 761178
2nd Prize Rs.7000/- 83849
3rd Prize Rs.3500/-
15363 26871 37827 48268 48826
59527 61736 72142 83231 94607
4th Prize Rs.200/-
0985 2089 2649 4611 6316
7798 8813 9000 9039 9946
5th Prize Rs.100/-
2296 2913 3449 3662 4389
4939 5362 7020 7491 9192
6th Prize Rs.50/-
0040 1896 2832 4387 6804 8550
0268 2062 2837 4604 6873 8887
0309 2109 3205 4665 6966 9115
0317 2151 3303 4738 7265 9132
0614 2157 3312 4751 7274 9173
0657 2166 3354 4781 7421 9181
0826 2198 3444 4984 7429 9189
0910 2237 3507 5406 7436 9317
0950 2243 3577 5422 7678 9359
1015 2382 3669 5470 7933 9533
1067 2383 3880 5768 7975 9569
1153 2479 4007 5829 8016 9647
1162 2496 4048 6141 8061 9790
1164 2497 4110 6262 8111 9897
1327 2748 4209 6591 8237 9921
1520 2769 4327 6682 8326
1544 2820 4363 6746 8490

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 469187
2nd Prize Rs.7000/- 82271
3rd Prize Rs.3500/-
14227 14640 25514 36368 47215
47937 58111 69495 71770 93339
4th Prize Rs.200/-
0937 3433 5870 5992 7438
8124 8276 8339 8491 9165
5th Prize Rs.100/-
0789 1271 2896 4180 4492
5734 5806 7141 8955 9817
6th Prize Rs.50/-
0054 1280 2981 4986 7051 8714
0102 1297 3078 5175 7158 8885
0393 1380 3096 5205 7232 9028
0437 1408 3148 5249 7281 9115
0463 1616 3255 5299 7348 9272
0482 1630 3296 5375 7369 9408
0633 1766 3346 5417 7388 9500
0644 1843 3402 5710 7479 9512
0746 1871 3867 5794 7535 9574
0768 1896 3907 5881 7658 9636
0786 2094 4216 6026 7783 9656
0953 2204 4395 6124 7896 9688
1088 2241 4641 6418 8018 9881
1104 2313 4688 6484 8074 9897
1145 2526 4810 6519 8165 9922
1174 2661 4911 6682 8319
1177 2913 4921 6831 8578

# తొట్టంబేడు మండలంలో ఆగని ఇసుక దందా

## - విరూపాక్షపురం నదిలో వరుస ట్రాక్టర్లు - అడ్డుకున్న మహిళలు

**తొట్టంబేడు, నవంబర్ 20 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి కొండల్లో పుట్టి సుమారు 150 కిలో మీటర్లు పయనించి బంగాళాఖాతంలో కలుస్తుంది స్వర్ణముఖి నది. ఈ నదిలో ఇసుక బంగారు చాయ కల్గి ఉంటుంది. ఈ ఇసుకకు తమిళనాడులో మంచి డిమాండ్ ఉంది. ఈ నది పరివాహక ప్రాంతంలో తిరుపతి, శ్రీకాళహస్తి,సూళూరుపేట నియోజకవర్గాలు వస్తాయి.ఈ పది 'ఇసుకాసురులకు వరంగా' సిరులు కురిపించే కామధేనువుగా మారింది.గత ఆరేళ్ళ నుంచి ఈ నదిని కొందరు అక్రమార్కులు దోచేస్తున్నారు. పగలు రేయి తేడా లేకుండా దోచేస్తున్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా ఇసుకాసురులు కొందరు అధికారుల మద్దతుతో విచ్చల విడిగా తమ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వం కట్టడి చేసినా నిబంధనలు విధించినా వారికి చట్టాలు చుట్టాలుగా మారాయి.గతంలో అక్రమార్కులు ట్రాక్టర్ ఇసుకను రూ.నాలుగు నుంచి ఐదువేలకు అమ్ముకోగా నేడు ప్రభుత్వం ఇసుకను ఉచితం చేసినప్పటికి పేదల నుంచి వ్యాపారులు దోచుకుంటున్నారు. ప్రభుత్వాధికారులకు ఏమో చట్టం చూపి నది నుంచి ఇసుకను సేకరించుకుంటూ పేదలకు అమ్ముకుంటున్నారు. అయితే ఈ ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా,అనుభవం లేని డ్రైవర్లతో మనుషుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇందుకు ఉదాహరణ తొట్టంబేడు మండలంలో రాత్రి వేళ ఇసుక అక్రమ రవాణాతో ఒతండ్రి కొడుకుల ప్రాణాలు గాలిలో కలిసాయి.మండలంలోని స్వర్ణముఖి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల నుంచి ఇసుకను తరలించుటను మహిళలు అడ్డుకుంటున్నారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది.

పరిశీలనలు,అదుపులున్నా సాగుతున్న స్మగ్లింగ్: మండలంలో ఇసుక మాఫియా విచ్చిల విడిగా తమ అక్రమ వ్యాపారాలను యథేచ్ఛగా సాగించుకుంటున్నారు. ఇసుకాసురులకు అండగా



ఇసుక ట్రాక్టర్లను అడ్డుకునేందుకు వచ్చిన మహిళలు

విరూపాక్షపురం గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు పదులసంఖ్యలో ట్రాక్టర్లుతో నిండిపోయాయి. ఇటీవల పెన్నలపాడు గ్రామం నుంచి ఇసుకను తరలించే ప్రయత్నంలో ఓవ్యక్తి పంటపొలాల్లో పడి తీవ్రగాయాలకు గురైన విషయం విదితమే. ఈనేపథ్యంలో డిఎస్పి కూడా మండలంలోని పెన్నలపాడు ఇసుక రీచ్‌ను సంబందిత పోలీసులతో కలసి పరిశీలించారు. ఇసుకాసురులు అక్రమంగా ఇసుకను తరలించే పలు మార్గాలను పోలీసులు కనిపెట్టారు కూడా. అయినా పట్టపగలు ఇసుకను తరలిం చేస్తున్నారు.పదుల సంఖ్యలో విరూపాక్షపురంలో ఇసుకరీచ్ లేకున్నా ట్రాక్టర్ల యజమానులే దర్జాగా రోడ్డును ఏర్పాటు చేసుకుని ఇసుక మాఫియాను దోచేస్తున్నారు. పగలు ఇసుక, రాత్రి మట్టిమాఫియాను దోచుకుంటూ జేబులు దర్జాగా నింపుకుంటున్నారు. వీరికి అండగా పోలీసులు కూడా ఉన్నారన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఇసుకాసురులు ఆ గ్రామస్తులను కొంతమంది దగ్గర చేర్చుకుని వారిలో వారికే గొడవలు, సృష్టించి యదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక పోస్తే తమ బండ్లకే పోయాలని వివాదాలు సృష్టించుకుంటూ ఎవరు రౌడీయుజం చేస్తే వారికి ఇక్కడ ఇసుక దొరుకుతుంది. ఇసుకాసురులకు అండగా విరూపాక్షపురం ఆ గ్రామంలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. స్మశానంలో కూడా ఇసుకను ఎంచక్కా తరలించేస్తున్నారు.తమ గ్రామంలో ఎవరైనా మృతిచెందితే మృతదేహాన్ని పూడ్చడానికి కూడా లేకుండా చేస్తున్నారు. దింపుడు కల్లాం నుంచి కూడా ఇసుకను తరలించేస్తున్నారని గొంతు చించుకుని అరుస్తున్నా గ్రామస్తుల గోడు ఎవ్వరు పట్టించుకోవడం లేదు.

ఇసుక తరలింపు కొత్తేంకాదు కానీ... సహజవనరులను దోచు కుంటున్నారు. రానున్న కాలంలో సహజ వనరులను దోచుకుంటే విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇకనైనా ఇసుక మాఫియాకు పోలీసులు, మైనింగ్ అధికారులు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



విలేకరుల సమావేశంలో శాసనమండలి విషయాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణి

# శాసనమండలిలో వలంటీర్ల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించా

## - ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** సభ సాక్షిగా మంత్రి మాట్లాడుతూ 2023లో జీవో ఎందుకు పాస్‌చేయలేదని అన్నారు.అసలు వాలంటీర్ల వ్యవస్థ ఉందా అన్నట్లు మాట్లాడారు.అలాంటప్పుడు ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు జీతం రూ.10వేలు పెంచుతామని ఎందుకు చంద్రబాబు చెప్పారు.జూన్1 వరకు వాలంటీర్లకు వేతనాలు చెల్లించడం జరిగింది.ఎలక్షన్ కమిషన్ కూడా వాలంటీర్లకు జీతం ఇచ్చింది.ప్రభుత్వ నిర్ణయంతో 2060లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయి.విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల సేవలను ప్రభుత్వం ఏవిధంగా ఉపయోగించుకుందో తెలియదా? వరద నష్టం అంచనా విధుల్లో వార్డు వాలంటీర్లను ఉపయోగించుకోలేదా? మద్యం షాపుల్లోకూడా 15వేల మందిని ఈ ప్రభుత్వం తీసేసింది.గత ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వం నిలిపివేసింది. డిఎస్సీ కి ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.ఆడబిడ్డ నిధికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

# డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మ్యాప్,సిలబస్ ప్రకటించాలి

## - పిడిఎఫ్ ఎమ్మెల్సీ వేంకటేశ్వరరావు

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మాప్ ప్రకటించి,సిలబస్ ప్రకటించాలని వయోపరిమితిని పెంచాలని,ఎస్‌జిటి పోస్టుల సంఖ్యను పెంచాలని వాయిదా తీర్మానం ఇచ్చి చదవడం జరిగింది.నాడు నేడు రెండో దశ పనులకు సంబంధించి నిధులు వెంటనే కేటాయించి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.2018డిఎస్సీకి సంబంధించి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆపో ్కస్ ద్వారా భర్తీ అయిన వైద్య సిబ్బందికి 15నెలలుగా బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.గౌరవ మంత్రుల దృష్టికి ఈ విషయాలను తీస్కెళ్ళగా త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.ఎంతమంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీకి అరు ్హలేనని ఒక బిల్లు తెచ్చారు.ఆ బిల్లుకు,అభ్యర్థుల వయోపరిమితి పెంచడానికి గల సంబంధం ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

# కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై చర్యలు

## - శాసనమండలిలో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 20,ప్రభాతవార్త :** కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తగిన చర్యలు తీసుకుంటామని విద్య,ఐటి శాఖలమంత్ర నారా లోకేష్ పేర్కొన్నారు. రాఘవరెడ్డిపై వచ్చిన ఆరోపణలపై మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,దువ్వారపు రామారావు,బి.తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి అక్రమాలపై ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తిచేయడం జరిగింది.పలు అక్రమాలు నిరా ్ధరణ అయ్యాయి. 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తప్పని సరిగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ...కడప ప్రాంతీ య విద్యాశాఖ డైరెక్టర్ గా అనేక సంవత్సరాలు రాఘవరెడ్డి పనిచేశారు.విద్యాశాఖలో పనిచేసే వారు సమాజానికి మంచి విద్యా బుద్ధులు, సంస్కారం నేర్పించాల్సి ఉండిపోయి రాఘవరెడ్డి సంస్కారహీనంగా వ్యవహరిం చారన్నారు. ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా దూషించే వారు, విద్యార్థుల ముందే టీచర్లను అవమానకరంగా మాట్లాడేవారన్నారు.వైసీపీ హాయాంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే పనులు చేయడం,ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు పాల్పడ్డారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ అధికారిగా ప్రసన్నకుమార్‌ను నియమించగా...రాఘవరెడ్డి చేసిన నేరాలు-ఘోరాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్ళినవారిపై గూండాలతో దాడి చేయించారు. కడప చిన్న చౌక్ పోలీస్టేషన్ లో కేసు కూడా



# ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసుపై ఏసిబి దాడి

## - 50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్

**ఒంగోలు, ప్రభాతవార్త** ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎస్ శ్రీనివాస ప్రసాద్ లక్ష 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఒంగోలు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎసన శ్రీనివాస ప్రసాద్ పని చేస్తున్నారు. ఫిర్యాది సీహెచ్ శ్రీధర్ ట్రేడ్ కంపెనీకి నోటీసు ఇచ్చి దానిపై పిర్యాదికి పెనాల్టీ వేసినందున ఆ పెనాల్టీ లేకుండా చేయుటకు డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ లక్షా యాభై వేలు రూపాయలు లంచం డిమాండ్ చేసి సదరు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ డీఎస్పీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అతని వద్ద నుంచి రూ.1.50లక్షలు లంచం డబ్బులు రికవరి చేశారు. ఏసీబీ డీఎస్పీ పి.రామచంద్రరావు, ఇన్‌స్పెక్టర్ శేషు, ఎస్సైలు జేబీఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 370రైళ్లకు 1000జనరల్ బోగీలు!

## - మూడుమాసాల్లో 600జనరల్ బోగీలను జతచేసిన రైల్వే..

## - రాబోయే రెండేళ్లలో మరో 10వేల జనరల్ బోగీలు..

**గుంతకల్లు రైల్వే,నవంబరు 20,ప్రభాతవార్త** సామాన్యులకు రైలు ప్రయాణం పట్ల పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ అందుకనుగుణంగా సౌకర్యాలను కూడా విస్తరిస్తోంది. గత మూడు నెలల్లో రైల్వే శాఖ పలు రైళ్లకు అదనంగా మరో 600కొత్త బోగీలను సాధారణ రైలు సర్వీసులకు జత చేయనుంది. ఈ నెలాఖరు నాటికి దాదాపు వేయి జనరల్ బోగీలను 370సాధారణ రైళ్లకు జనరల్ బోగీలను జతపరచనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ అధునాతన జనరల్ కేటగిరీ బోగీలను అమర్చడం ద్వారా రోజుకు సుమారు లక్ష మంది ప్రయాణికులు ప్రయోజనం పొందుతున్నట్లు రైల్వే బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. రైల్వేలు అత్యంత ప్రాధాన్యాంశాల్లో సాదారణ తరగతి ప్రయాణికుల అంశం ఒకటని ఈ వర్గానికి చెందిన ప్రయాణికులకు ఉన్నత సౌకర్యాలు కల్పించేందుకు రైల్వేలు వివిధ మార్గాల్లో పనిచేస్తున్నాయన్నారు. ఈ దిశగా ఇప్పటికే 370సాధారణ రైళ్లను మొత్తం 1000కొత్త జనరల్ బోగీలు జత చేసామని దీంతో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు లబ్ది పొందనున్నారు. ఈ బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు సుమారు లక్ష మంది అదనపు ప్రయాణికులు రైలు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన చెప్పారు. సాధారణ తరగతి ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త జనరల్ సర్వీసు బోగీల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో ఈ తరహా జనరల్ బోగీలు మరో 10వేలకు పైగా రైల్వేలో అందుబాటులో రానున్నాయన్నారు. వీటిలో ఆరువేలకు పైగా జీ.ఎస్.బోగీలు కాగా,మిగిలినవి స్లీపర్ బోగీలు,ఇంత భారీ సంఖ్యలో నాన్ ఏసి బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు దాదాపు 8లక్షల మంది సామాన్యులు జనరల్ క్లాస్ ప్రయాణిస్తారు. కొత్తగా నిర్మితమౌతున్న జిఎస్ క్లాస్ బోగీలన్నీ అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్.ఎచ్.బి సాంకేతిక కలిగి ఉంటాయి. ప్రయాణాన్ని సౌకర్యవంతంగా,సురక్షితంగా ఉండటమే కాకుండ వేగవంతంగా చేయడంలో కూడా ఇది సహాయ పడుతాయి. సాంప్రదాయ ఐ.సిఎఫ్,రైలు బోగీలతో పోలిస్తే ఈ ఎల్.ఎచ్.బి బోగీలు తేలికగా ధృడంగా ఉంటాయి.



అత్యాదునిక యాంత్రిక పరిజ్ఞానంతో రూపొందించిన రైల్వే జనరల్ బోగీ దృశ్యాలు

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## - రూ.2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు నగలు, రూ.5 లక్షల విలువైన కారు, 2 స్కూటర్లు స్వాధీనం

## - నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు - ఎస్పీ మణికంత చందోలు



**చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** ఐరాల, పూతలపట్టు మండలాల్లో ఈ ఏడాది అక్టోబర్ 26న జరిగిన వరుస చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పోలీసులు తీగ లాగితే డొంక కదలినట్లు వీటి వెనుక అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టయ్యింది. చిత్తూరు క్రైమ్ పోలీసులు, పూతలపట్టు పోలీసులు బుధవారం నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి నుండి 2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు అభరణాలు, 5 లక్షల రూపాయల విలువైన ఒక కారు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఎస్పీ మణికంత చందోలు ఈ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా పాల్పడిన దొంగతనాలు, దోపిడిల వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ కేసులో కర్నాటక రాష్ట్రం రామనగర్ జిల్లా, కనకపుర తాలుకా, ముల్లహళ్ళికి చెందిన ముల్లహళ్ళి శివకుమార్(35), అబ్బు అలియాస్ వరశురావ్(16), బెంగళూరు కనకపుర మెయిన్‌రోడ్డు, బన శంకరికి చెందిన బి.కుమార్(19)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు ఎస్పీ వెల్లడించారు. బెంగళూరు జెపి నగర్ కు చెందిన సయ్యద్ రెహాన్(19), పూతలపట్టు, ఐరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్‌లు జరుగుడంతో ఈ కేసులను చేధించడానికి చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ఆరు ప్రత్యేక బృందాలు కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్లకు వెళ్ళి పాత నేరస్తుల సమాచారం సేకరించి అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు మంగళవారం బెంగళూరు-తిరుపతి రహదారిలో జగమర్ల క్రాస్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక షిఫ్ట్ మారుతి కారు, ఒక పల్సర్ మోటర్ సైకిల్, ఒక కెటిఎం డ్యూక్ మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పూతలపట్టు మండలంలోని కిచ్చన్నగారిపల్లి గ్రామం వద్ద అక్టోబర్ 26వ తేదీ సాయంత్రం 3 గంటలకు బెంగళూరు-తిరుపతి హైవే సర్వీసురోడ్డులోని ఆనందభవన్ హోటల్ సమీపంలో నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యూక్ మోటర్ సైకిల్‌పై వచ్చి పొలాలపై వెళ్తున్న ఓ మహిళ మెడలోని 64 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని తిరుపతి వైపు వాహనాల్లో పారిపోయారన్నారు. అదే రోజు పూతలపట్టు మండలం చిత్తూరు-కడప హైవే రోడ్డులో తేనేపల్లి ట్యాంక్ సమీపంలో ఓ తల్లి కుమారుడు స్కూటర్‌లో వెళ్తుండగా నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యూక్ మోటర్ సైకిల్‌పై వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని వెళ్ళడానికి ప్రతయ్నించారు. ఈ ఘటనలో మహిళ ద్విచక్రవాహనం నుండి కిందపడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు.

అలాగే అదే రోజు ఐరాల మండలం గుండ్లపల్లి గ్రామంలో జి.గొల్లపల్లి బస్టాప్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ఒక మహిళ మెడలో 33 గ్రాముల బంగారు గొలుసును నిందితులు లాక్కొని పారిపోయా రన్నారు. ఈ మూడు ఘటనల్లోను నిందితులు మారుతి కారు, కెటిఎం బైక్‌ను ఉపయో గించడం, జాతీయ రహదారుల్లోనే మహిళలపై ఘటనలు జరుగడంతో పోలీసులు ఈ కేసులను సీరియస్‌గా తీసుకుని విచారణ చేయడం ప్రారంభించారన్నారు.

# తిరుమల సమాచారం

## రాజకీయ ప్రసంగాలు నిషేధించడం శుభపరిణామం

## - దేవాలయాలలో అన్యమతస్తులు ఉండటం మంచిది కాదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి మంచి నిర్ణయాలు తీసుకుందని, తిరుమలలో రాజకీయాల ప్రసంగంచేయడం నిషేధించడం శుభ పరిణామమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అన్యమతస్తులు హిందూ ఆలయాలలో పనిచేయడం, ఉద్యోగులుగా ఉండటం మంచిది కాదన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, పర్యాటక కేంద్రం కాదని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, సేవలందించేందుకు టిటిడి నూతన బోర్డు మంచి నిర్ణయాలు తీసుకునే దిశగా ఆలోచన చేయడం మంచిదన్నారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



# శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తికి అంగుళీ సంధాన సంప్రోక్షణం

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల పేరుచెబితేనే ఏడు కొండల వేంకటేశ్వర స్వామి మూల విరాట్టుతో బాటు ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మల యప్ప స్వామి భక్తులకు గుర్తుకు వస్తారు. తిరుమల ఆలయంలో ఉత్సవ మూర్తులుగా పంచ బేరాలు విగ్రహాలు ఉన్నాయి.



ఇందులో శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తి విగ్రహం ఒకటి. ఈ శ్రీరామచంద్రమూర్తి ఉత్సవ విగ్రహానికి సంబంధించి ఎడమచేయి మధ్యవేలిభాగంలో చిన్నపాటి భిన్నం 2021వ సంవత్సరంలోఏర్పడినట్లు అర్చకులు గుర్తించారు. అప్పట్లోనే ఈ వ్రేలుకు బంగారు కవచాన్ని తొడిగి సవరించారు. ఇప్పుడు ఆగమసలహాదారులు, అర్చకులతో కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవాల సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. విగ్రహానికి సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అదికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు శ్రీరామచంద్రమూర్తి ఉత్సవవిగ్రహానికి చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళవారం, బుధవారం రెండురోజులు స్వామివారి ఎడమచేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపంగిప్రాకారంలో జరిగిన క్రతువుల్లో వైఖానస ఆగమోక్తంగా శాస్త్ర ప్రకారం కళాపకర్షణ, బింబవాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాదివాసం పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తిలో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించారు. తిరుమల జీయర్ స్వాముల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సహస్రదీపాలంకార సేవలో సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి ఊరేగి భక్తులను కటాక్షించారు. సాదారణంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం సమయంలో ఇలాంటి చిన్నచిన్న లోపాలు సరిదిద్దుతారు. 2018లో ఆలయంలో మహాసంప్రోక్షణ జరిగింది. మళ్ళీ 203వ సంవత్సరంలో జరగనుంది. ఈ కారణంగా ఐదు సంవత్సరాలకుపైగా సమయం ఉన్న కారణంగా అధికారులు, జీయర్ స్వాములు, ఆగమసలహాదారులు కమిటీ ఈ నిర్ణయంతో కార్యక్రమం చేపట్టారు.

# పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్

## - అన్నప్రసాద విరాళాలకు 'కియోస్క్'

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకలాపాల్లో భక్తులకు సౌలభ్యంగా నగదు లావాదేవీలకు బదులు డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా అన్నప్రసాద విరాళాలకు "కియోస్క్"యంత్రం అందుబాటులో తెచ్చారు. ఈ యంత్రం ద్వారా కూడా దాతలైన భక్తులు తమ విరాళాలను ఒకరూపాయి నుండి 99,999 రూపాయల వరకు తమకు తోచిన



మొత్తాన్ని కియోస్క్‌మిషన్‌లోని "క్యూఆర్ కోడ్‌ను "స్కాన్ చేసి యూపిఐ ద్వారా విరాళం ఇచ్చే అవకాశం కలిగింది. ఈ కియోస్క్ యంత్రాన్ని బుధవారం మధ్యాహ్నం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఈ మిషన్ కెనరాబ్యాంకు టిటిడికి విరాళంగా అందించింది. టిటిడిని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అదనపు ఇఒ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ యంత్రాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. ఎస్వీఆన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరివిగా విరాళాలిస్తున్న విషయం తెలిసిందే. కాగా సామాన్యభక్తులకు సౌలభ్యంగా తమకు వీలైనంత నగదు డిజిటలైజేషన్ ద్వారా విరాళం ఇచ్చే సదుపాయం కల్పించామని అదనపు ఇఒ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, కెనరా బ్యాంకు డిజిఎం రవీంద్ర అగర్వాల్, ఏజిఎం నాగరాజు, తిరుమల శాఖ మేనేజర్ రాఘవన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# లోకాయుక్త, వక్ఫ్‌బోర్డు, హెచ్‌ఆర్సీ కార్యాలయాలను కర్నూలు నుంచి తరలించడం సరికాదు

## - ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి



**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** శాసన మండలి సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి, టి.కల్పలతా రెడ్డి లు మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో కొత్త సంస్థలను తీసుకురావాలని గానీ ఉన్న సంస్థలు తీసుకుపోవడం కరెక్టు కాదన్నారు.హెల్త్ పై వాయిదా తీర్మానం ఇస్తే తర్వాత చర్ చిస్తామని చెప్పారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచిది,17మెడికల్ కళాశాల నిర్మాణంతో ఎన్నో ఉద్యోగాలు ఉన్నాయి.కరోనా టైమ్‌లో వాలంటీర్లు అద్భుతంగా పని చేశారు. మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం

వార్త

మానవాళిని నాశనం చేసే మహా ప్రళయం యుద్ధం, అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే!

-మార్టిన్ లూథర్

# ఈ మోసాలు ఇంకెన్నాళ్లు?

కుల,మత, వర్గాలు, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణల ప్రలోభాల్లోపడి చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా కొందరుకరుడు కట్టిన నేరస్తులు చట్టంనుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులుఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా జరగకపోతే, మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారుచేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందుకు రుజువులకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశనిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసిని, ఐపిసిని మార్చాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద అని తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలుపోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. కిందిస్థాయిలో పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని గత రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంత మేరకు ఫలితం కన్పిస్తున్నా ఆశించిన స్థాయిలో జరగలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయిలో అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న అధికారుల్లోకొందరు రాజకీయ నాయకుల ఒత్తిడులకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. అందుకే అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోవడానికి ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఫలితంగా నేరస్తుల్లో భయభక్తులు రానురాను తగ్గిపోతున్నాయి. దేశంలో తెలుగురాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు పెట్టి లక్షలాది కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి ఎందరో ఆత్మహత్యలుకూడా చేసుకున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం ఆందోళన కలిగించేఅంశం. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దకాలంలో ఇరవైఐదు వేలకోట్ల రూపాయలకు పైగా ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇందులో రికవరీ ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారుబాధితుల సంఘాలంటూ ఏర్పడిధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో కొందరు డబ్బు తిరిగిరాదనే నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు పొరుగునున్న తమిళనాడు, కర్ణాటకరాష్ట్రాల్లో గాడిద పాలతో సరికొత్త మోసానికి తెగించారు. వందలాది రైతులవద్ద నుంచి గాడిదల పేరుతో భారీఎత్తున డబ్బులు వసూలు చేశారు. గాడిదపాలు లీటరుకు పదహారువందల రూపాయల చొప్పున చెల్లిస్తామని ఒప్పందం చేసుకొని కొన్ని నెలలపాటు ఆ మేరకు చెల్లించారు. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి గాడిదలను వారివద్దనే కొనుగోలు చేసి పాల విక్రయాలకు సిద్ధమయ్యారు. గత నెల రోజులుగా డబ్బులు ఇవ్వకపోవడం, చెక్కులిచ్చినా బౌన్స్‌కావడంతో అనుమానం వచ్చి కొందరు రైతులు నిర్వాహకులను నిలదీశారు. దీంతో తమ దగా బయటపడుతుందని నలుగురు నిర్వాహకులు అదృశ్యమయ్యారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదని బాధితులు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం పెట్టి వాపోయారు. దాదాపు వంద కోట్ల రూపాయలకుపైగా తమను ఈ గాడిదపాలు పేరుతో దగా చేశారని బోరుమంటున్నారు. ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులను దగాచేసే కంపెనీలు ఎప్పటికప్పుడు పుట్టుకువస్తున్నాయి. వారివద్దనుండి డిపాజిట్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకోవడం, మూడు,నాలుగు నెలల పాటు జీతాలు ఇచ్చి ఆ తర్వాత బోర్డు తిప్పేస్తున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరుగుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేస్తున్నారు. ఇక రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో మోసంచేస్తున్న వారెందరో ఉన్నారు. ఒకే ప్లాట్‌ను ఇద్దరు, లేదా ముగ్గురికి అమ్ముతున్నారు. ఈ మోసాలు నిరాటంకంగా జరుగుతున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరంఉంది. ఏమైనా చట్టం అందరికి సమానమే నన్న మాటలు చెప్పడంకాదు. ఆచరణలోచూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం పరమార్థం ఉంటుంది.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

నోరు తెరిచి శుంఠగా నిర్ధారించబడే కన్నా, నోరు మూసుకొని ఇతను శుంఠనేమో అన్న భావన ఇతరులకు కలిగించడం కొన్ని సమయాలలో మిన్న.



జేమ్స్ సిన్‌క్లేర్

## ప్రజావాక్కు



### బిజెపి వైఖరి మారాలి

మనదేశంలో హిందువుల సంఖ్య ఎక్కువ. వారు వేసే ఓట్లతోనే ఏపార్టీ అయినా అధికారంలోకి రాగలుగుతుంది. ఇవి తెలిసే బిజెపి నాయకులు హిందువులను మచ్చిక చేసుకుంటూ తాము మాత్రమే హిందువులమని చెప్పుకుంటూ తమకు గిట్టని వారిని హిందు వ్యతిరేకులుగా ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా మతాన్ని ప్రజల సెంటిమెంటునిఉపయోగించుకునిఎన్నికలలో లబ్ధిపొందుతున్నారు. విభజించు, పాలించు సూత్రాన్ని పాటిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ ప్రసంగాలు చేస్తున్నారు. వీరి మూలంగానే కొన్ని రాష్ట్రాలలో అల్లర్లు, అలజడులు జరుగుతూ శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఇలాంటి ప్రచారంతో ప్రజలను ఎంతకాలం మభ్యపెట్టగలరు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెచ్చుమీరుతున్న ఉగ్రవాదం

ఉగ్రవాదం పెచ్చు మీరు తున్నప్పుడు మనుషులు రాక్షసులుగా మారతారు. అప్పుడు మానవ సంబంధాలు కూడా అడ్డురావు. గత నాలుగేళ్ళుగా మణిపూర్‌లో మారణహోమానికి అడ్డుఆపు లేకుండా పోతోంది. కుకీ మిలిటెంట్లు ఓ రెండేళ్ల పసిబాలునితో సహా ఆరుగురిని అపహరించి అతి దారుణంగా చంపివేశారు. బాలుడి తలను చేతులను అతి కిరాతకంగా నరికి వేశారు. ఇన్నేళ్ల నుండి ఇంత ఘోరాలు జరుగుతున్నా ప్రధాని మోడి మణిపూర్‌వైపు కన్నెత్తిచూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తున్నది. పోనీ అక్కడ సంభవిస్తున్న అరాచక పరిణామాలను నివారించగలిగారా అంటే అదీలేదు. ఇప్పుడయినా ప్రధాని ఆ రాష్ట్రానికోసారి వెళ్లిపూర్తి పరిస్థితిని స్వయంగా ఆకళింపు చేసుకుని తిరిగి ఇలాంటి దుశ్చర్యలు జరగకుండాతగినచర్యలు తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### చర్యలు తీసుకోవాలి

నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు వెనుకబడుతున్నాయి. ఎన్నో పేద, బడుగు, బలహీన కుటుంబాల ఉసురుపోసుకుంటున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పుడే ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. ఇక నైనా ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుమెరుగుపర్చాలి. సరైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

బిజీ సెంటర్లలోనే కాక చిన్నచిన్న గల్లీల్లో కూడా మోటారు బైకులు చప్పుడు చేస్తూ చక్కర్లు కొడుతుంటాయి. ఫోర్‌వీలర్స్ వల్ల పొగధ్వని ఎక్కువ. సెల్‌ఫోన్లు అవసరం లేకపోయినా ఉపయోగిస్తున్న వారుఎందరో. తమసమయాన్ని ఇతరుల సమయాన్ని కూడా వృధా చేస్తూ ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఎవరేం అనుకుంటె మాకేంటి అనుకుంటూ గంటలతరబడి ఛాటింగ్ ఇంట్లో పిల్లలు చదువుకునే సమయం, వృద్ధులు విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు ఇలా సంభాషణ చేస్తుంటారు. ఇక పెళ్లిళ్ల, పండుగసీజన్లలో బాండ్ మేళం పాటలతోపాటు టపాసులు బాగా చప్పుడు వచ్చే హైడ్రోజన్ బాంబులు కాల్చడం, ఇక క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలిచినా ఎన్నికల్లో ఏదైనా పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచినా పెద్ద సౌండ్‌తో జనాల చెవులు పేలిపోతుంటాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఉపాధి అవకాశాలు కల్పించాలి

యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలి. చాలా మంది యువకుల దగ్గరటాలెంట్ ఉండి కూడా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేని కారణంగా ఏమి చేయలేక వృధాగా కాలాన్ని గడిపివేస్తున్నారు. కార్పొరేట్ సంస్థలు సైతం యువకులను ఆదుకోవాలి. సాంకేతికంగా విజ్ఞానం ఉన్న వారిని కూడా సముచిత రీతిలో ఆదుకోవాలి. అలాగే ప్రైవేట్ సంస్థలు కూడా యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు చొరవ చూపాలి. యువకులు స్వయంగా అభివృద్ధిచెందడానికి వివిధ బ్యాంకులు కూడా సముచిత రీతిలో రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రభుత్వ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది.

-ఎమ్.నాగరాజు, విశాఖపట్నం

మనవి **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆదరణ కొరవడి అంతరించిపోతున్న భాషలు

**యునెస్కో ప్రకారం, భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా, 111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి. ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో. భారతదేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం. భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్, సంస్కృతం, తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు, సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి.**



యేచన్ చంద్రశేఖర్

భావ వ్యక్తీకరణకు మూలం భాష. భాషలేవీ మనుగడలో లేని ఆదిమానవుల కాలంలో, వారు సౌంజ్ఞలు చేయడం, అగ్ని, పొగ రాజేయడం, తప్పెట్లపై దరువు వేయడం, నోటితో ధ్వనులు చేసి తమ ఆలోచనలు, భావాలను వ్యక్తపరిచేవారని అధ్యయనకారుల అభిప్రాయం. ప్రపంచంలో ఏర్పడిన మొట్టమొదటి భాషకు సంబంధించి ఖచ్చితమైన ఋజువులేవీ అందుబాటులో లేనప్పటికీ 50,000 నుండి 200,000 సం॥క్రితం భాష అభివృద్ధి చెంది ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం. చరిత్రలో, వివిధ నాగరికతలు తమసొంత భాషలను అభివృద్ధి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. కొన్ని దేశాలలో ఏకైక ఆధిపత్య భాష ఉండగా, మరికొన్ని అనేక భాషలకు నిలయంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉనికిలో ఉన్న,ఉనికి కోల్పోయిన భాషలపై విస్తృత పరిశోధనలు చేస్తున్న అమెరికాకు చెందిన ఎథ్నోలాగ్ సంస్థ పరిశోధకుల ప్రకారం, ఫిబ్రవరి 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సుమారు 7,139 భాషలు మాట్లాడుతున్నప్పటికీ నానాటికీ వాటి సంఖ్య తగ్గుముఖం పడుతుండటంతో పాటు కొన్నిభాషలుపూర్తిగా అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడడంపై భాషాప్రేమికులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైతే ప్రజలు తమ మాతృభాష పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తరువాతి తరాలకు బోధించడంలో అలసత్వం వహిస్తారో, అది తప్పనిసరిగా ఆ భాష అంతరించిపోవడానికి కారణమవుతుంది. 26 ఏప్రిల్ 2023 నాటికి సవరించబడిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యయనం ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలోని ఒకచిన్న ద్వీపంలోగల పపువా న్యూగినియా 850కి పైగా భాషలకు నిలయంగా ఉంటూ ప్రపంచంలోని అత్యధిక భాషలు గల దేశాల జాబితాలో మొదటి స్థానం ఆక్రమించుకుంది. ఈ దేశానికే పరిమితమైన అత్యధిక భాషలను ప్రస్తుతం కేవలం కొన్ని వందలు లేదా వేలమంది మాత్రమే మాట్లాడతారు. 17వేల ద్వీపాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపసమూహం ఇండోనేషియా. అధికారిక భాష బహాసా ఇండోనేషియా, జావానీస్,సుండనీస్‌తో పాటు 700కంటే ఎక్కువ భాషలతో 270 మిలియన్లకు పైగా జనాభా గల ఈ చిన్న దేశం రెండవ స్థానంలో ఉంది. 200 మిలియన్లకు పైగా జనాభాతో ఆఫ్రికా ఖండంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న నైజీరియా 500కంటే ఎక్కువ భాషలతో మూడవ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యధికులు మాట్లాడే భాషలు హౌసా,యోరుబా, ఇగ్బో. దాదాపు 1.42 మిలియన్ల జనాభాతో ఇటీవల చైనాను వెనక్కు నెట్టి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం స్థానాన్ని కైవసం చేసుకున్న భారతదేశం 450 పైగాభాషలతో నాల్గవ స్థానంలో ఉంది. విభిన్న జాతులు, సంస్కృతులు, ఆచారవ్యవహారాలకు ఆలవాలమైన భారతదేశంలో జాతీయ అధికారిక భాషలుగా హిందీ, ఇంగ్లీష్ కొనసాగుతుండగా అత్యధికులు మాట్లాడే భాషలు హిందీ, బెంగాలీ, తెలుగు. హిందీ, బెంగాలీ భాషీయులు మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూ మమకారం చాటుకుంటున్నప్పటికీ, తెలుగు వారు అత్యధికులు మాతృభాష పట్ల నిర్లిప్త వైఖరి ప్రదర్శిస్తూ తెలుగు భాషా ప్రాభవం క్షీణతకు కారణమవడం దురదృష్టకరం. ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా పిలవబడే అమెరికా, 364భాషలతో ఐదవ స్థానంలో ఉంది. యుఎస్ సెన్సస్ బ్యూరో ప్రకారం, అమెరికాలో అధిక సంఖ్యాకులు (239 మిలియన్లు) మాట్లాడే ఇంగ్లీష్ కాకుండా విస్తృతంగా మాట్లాడే ఇతర భాషలలో స్పానిష్, చైనీస్, తగలోగ్, వియత్నామీస్, అరబిక్ ఉన్నాయి. వీటితోపాటు నవాజో,యుపిక్, డకోటా, అపాచీ, కెరెస్,చెరోకీ వంటి స్థానిక ఉత్తరఅమెరికా భాషలను కూడా కొందరు మాట్లాడతారు. ఆ తరువాతఆరవ




స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా, జాతీయ భాష ఇంగ్లీష్ అయినప్పటికీ అక్కడిప్రజలు అనేక దేశీయభాషలతో సహాదాదాపు 320 భాషలను మాట్లాడతారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 72శాతం ప్రజలు ఇంట్లో ఇంగ్లీష్ మాత్రమే మాట్లాడతారు. ఆసియా ఖండంలోని శక్తివంతమైన దేశాలలో ఒకటైన చైనా 308 భాషలతో ఏడవ స్థానంలో ఉంది. స్థానికులతో పాటు అనేక జాతుల సమూహాలతో కూడిన మెక్సికో దాదాపు 304 భాషలతో ఎనిమిదవ స్థానంలోఉంది. దేశంలోని అత్యధికులు జాతీయ పాఠశాలల్లో బోధనా భాష అయిన స్పానిష్ మాట్లాడతారు. మధ్య ఆఫ్రికాలోగల కామెరూన్ 281కిపైగా భాషలతో వైవిధ్యమైన భాషల పరంగా తొమ్మిదవ స్థానంలో ఉంది. 240 భాషలతో వైవిధ్యమైన భాషలు గల దేశాల జాబితాలో బ్రెజిల్ పదవ స్థానంలో ఉంది. ఇక్కడ పోర్చుగీస్ అధికారిక భాష అయినప్పటికీ, అనేక స్థానిక భాషలు అభివృద్ధి చెందుతూ సాంస్కృతిక ప్రాభవానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఎథ్నోలాగ్ ప్రకారం, స్థానిక,మాతృభాషేతరులతో సహా ప్రపంచంలో అత్యధికంగా 1456 మిలియన్ల మంది ఇంగ్లీష్ మాట్లాడతారు. మధ్యయుగంలో ఇంగ్లాండ్‌లో ఉద్భవించి వ్యాపారం,పర్యాటక, సాంకేతిక, వైద్య,రంగం ఏదైనాకానీ అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్న ఈ భాష ఇప్పుడు 67 దేశాలలో అధికారిక భాషగా కొనసాగుతోంది. 610 మిలియన్ల మంది మాట్లాడే హిందీ భారతదేశంలోని 22 అధికారిక భాషలలో ఒకటి. ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాలతో పాటు నేపాల్ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది హిందీ మాట్లాడతారు. మొత్తం 559మిలియన్ల మందిని కాకుండా స్థానికంగా మాట్లాడేవారి సంఖ్యాపరంగాచూస్తే ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవది, ఇంటర్నెట్‌లో ఎక్కువగా ఉపయోగించే మూడవ భాష స్పానిష్. స్పెయిన్ వలసరాజ్యాల విస్తరణ కారణంగా అమెరికా, ఆఫ్రికా, ఆసియాలకు విస్తరించడంతో ఈ భాషను ప్రపంచంలోని 21దేశాలలో మాట్లాడుతున్నారు. అంతేకాదు, ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో స్పానిష్ మాట్లాడే రెండవ దేశం అమెరికా! వలసరాజ్యాల విస్తరణతో ఫ్రెంచ్ కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా 29 దేశాలలో 310 మిలియన్ల మంది ద్వారా మాట్లాడబడుతోంది. ఇది యునైటెడ్ నేషన్స్, యూరోపియన్ యూనియన్, యునెస్కో, హూ, న్యాటో మరిన్ని సంస్థల అధికారిక భాష లలో ఒకటి. బంగ్లాదేశ్ అధికారిక భాష బెంగాలీ. 273 మిలియన్ల మంది మాట్లాడే బెంగాలీ భాష, భారతదేశం, బర్మాలోని కొన్ని ప్రాంతాలలోకూడా మాట్లాడబడుతుంది. భూ భాగం ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన రష్యారష్యన్‌భాష ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటి. రష్యన్ కేవలం నాలుగు దేశాల అధికారిక భాష అయినప్పటికీ, ఇది 19దేశాలలో 255మిలియన్ల మంది ద్వారా విస్తృతంగా మాట్లాడబడుతుంది. పాకిస్థాన్‌లోని రెండు అధికారిక భాషలలో ఒకటైన ఉర్దూను భారతదేశంలోని కొన్ని ప్రాంతాలతో సహాప్రపంచవ్యాప్తంగా 232మిలియన్ల మంది మాట్లాడుతున్నారు. యునెస్కో ప్రకారం, భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలోఉన్నాయి. వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా, 111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలోఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి. ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో. భారతదేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం. భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్, సంస్కృతం, తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు, సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి. 2015లో సాహిత్య అకాడమీ వార్షిక సాహిత్య ఉత్సవంలో జరిగిన సమావేశంలో భారతదేశంలో లిపి ఉన్న భాషల కంటే లిపి లేని భాషలు ఎక్కువగా ఉన్నాయని, ఈ భాషలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని కనుగొన్నారు. ●

# 'మరో నిశ్శబ్ద విపత్తు' ప్రమాదంలో జీవకోటి

బి. మధుపాళి

ప్రపంచ ఆంటీమైక్రోబియల్ నిరోధకత అవగాహన వారం" సందర్భంగా) అతి ప్రధానమైన 10 ప్రజారోగ్య సమస్యల్లో ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)" లేదా ఆంటీమైక్రోబియల్ నిరోధకత"ను ఒకటిగా గుర్తించడంతో 2005 నుంచి ఏటా ప్రతి ఏటా 1824 నవంబర్ రోజుల్లో వరల్డ్ ఆంటీమైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్ లేదా ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం" పాటించుట ఆనవాయితీగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక వ్యాధులను త్వరగా, సమర్థవంతంగా నయం చేయడానికి ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వాడుట అలవాటు అయ్యింది. కాలానుగుణంగా సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్‌పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకొని, ఆ ఔషధాలకు రోగకారక సూక్ష్మజీవులు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల చికిత్సలకు అవాంతరాలు ఏర్పడి ప్రాణాంతక స్థితులకు చేరడంతోపాటు మరో నిశ్శబ్ద విపత్తు" ఏర్పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర విపత్తువల్ల ఏడాదికి 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, ఈ సంఖ్య 2050 వరకు 10 మిలియన్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఏఎంఆర్ సమస్య ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 90 శాతం వరకు విస్తరించిందని నిర్ధారణ అవుతున్నది. ఏఎంఆర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా విచక్షణారహితంగా అధిక మోతాదులో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, సురక్షిత కొరత, పారిశుద్ధ్యం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళే కాకుండా జంతువులు, వ్యవసాయ పంటలు ప్రమాదంలో పడుతున్నాయి. 2015 మధ్య కాలంలో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్‌వాడకం 65 శాతంవరకు పెరుగగా, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చనిఅంచనా వేస్తున్నారు. అలాగే 201730న మధ్య జంతు చికిత్సలకు వాడే ఆంటీబయోటిక్స్ 12శాతం పెరగవచ్చనే అశుభవార్తలు వింటున్నాం. ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం 2024 థీమ్‌గా ఎడ్యుకేట్, అడ్వకేట్, ఆక్ట్‌నౌ" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంఆర్ పట్ల అవగాహన కల్పించడానికి పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, వెటర్నరీ విభాగం, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజెన్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కృషి చేయాల్సి ఉంది. కరోనా విపత్తు సమయంలో అధికశాతం రోగులకు ఆంటీబయాటిక్ ఔషధాలను విచక్షణారహితంగా, అధిక మోతాదులో వాడడంతో నేడు దాని దుష్ప్రభావాలు నేడుతీవ్రరూపం దాల్చడం, తీవ్ర అనారోగ్యాలు కలగడంతో పాటు ప్రాణాలు సహితం పోవడం చూస్తున్నాం. గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంటీమైక్రోబియల్ ఔషధాలను విరివిగా వాడి రోగాలను నయం చేసే ప్రయత్నాలు చేయడంతో ఆ డ్రగ్స్‌పట్ల నిరోధకత పెరిగి వాటి ప్రభావం పూర్తిగా తగ్గడం గమనిస్తున్నాం. ఏఎంఆర్ ఫలితంగా సూక్ష్మజీవుల కారణంగా సాంక్రమిక వ్యాధులకు చికిత్సకష్టం అవుతున్నది. రానున్న రోజుల్లో ఆంటీబాక్టీరియల్, ఆంటీబయాటిక్, ఆంటీవైరల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాలు పని చేయకపోవడంతో, వ్యాధుల కట్టడి వైద్యులకు కష్టం కావడంతో మరో ప్రమాదకర సంక్షోభానికి లేదా విపత్తుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలు కూడా ప్రభావితం కావడం, పలు సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోకుండా ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడరాదు. ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అదుపు చేయడానికి చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, సురక్షిత నీరు తాగడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండడం, సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఏఎంఆర్ ప్రతికూల ప్రభావంతో ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టీకల్చర్, పండ్ల తోటలు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వైద్యులు సూచించినట్లుగా విచక్షణతో వాడడం, మోతాదు మించకపోవడం, ఇతర జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఏఎంఆర్ అదుపు చేయబడి మానవాళి, జంతువులు, పంటల ఆరోగ్యాలు వర్ధిల్లుతాయి. ●

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాలన సాధ్యమేనా?

తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచ దేశాలలో కావచ్చు, మన దేశంలో కావచ్చు, లేదా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆయా రాజ్యాంగాలకు అనుగుణంగా పాలనను మనం చూస్తున్నాం, సాధారణంగా పాలకులు పాలన పట్ల మంచి ప్రభుత్వం అని వారంతుకు వారే మంచి సర్టిఫికెట్ ఇస్తూ ఉంటారు, కానీ ఆ సర్టిఫికెట్ ప్రజలు వివిధ వర్గాల వారు మేధోసంపత్తి ఉన్న వారు ఇవ్వాలి. మరి ఆయా రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న పాలనను ఈ వర్గాల వారు మంచి సర్టిఫికెట్ ఇవ్వాలి అంటే అనేక రంగాలను వాస్తవాలను అన్వేషించి విశ్లేషిస్తారు అందులో భాగంగా మనదేశంలో కావచ్చు లేదా మన రాష్ట్రంలో ఉన్న ఆయా రంగాలను ఒకసారి మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అందులో ప్రధానంగా జీవన వ్యయం ముఖ్యంగా అన్నిరకాల ఆదాయం గల వారు జీవించగలిగే వాతావరణం ఉండాలి. తక్కువ ఆదాయం ఉన్నవారు సైతం సంపూర్ణ ఆరోగ్య శక్తి కొరకు ధరలు అందుబాటులో ఉండాలి. ఆదాయ, వ్యయాలు కనీసం సమ స్థితిలోనైనా ఉండాలి. బ్రతుకు తెరువు చాలా సంక్లిష్టంగా ఉండకుండా సరళంగా ఉండాలి. అప్పుడే అల్పాదాయ వర్గాలు సైతం సుఖసంతోషాలతో జీవిస్తారు. మరో ప్రధాన అంశం రైతులు వీరు వీరివృత్తిని ఇష్టపూర్వకంగా కొనసాగించే పరిస్థితిని పాలకులు ఇవ్వాలి. వీరి వృత్తిలో నష్టం వస్తే ప్రభుత్వం భరించేటట్లు విధానాలు ఉండాలి. కారణం నేటి ఆధునిక యుగంలో ఆకలి చావులు లేకుండా ఉండాలి. అంటే ఆహార ధాన్యాల కొరత ఉండకూడదు. రైతులు పండించే పంటలకు మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధరలు ఉండాలి. అదే సమయంలో రైతులు పండించే ధాన్యంలో 70 శాతం పైబడి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. అప్పుడే రైతుకు గిట్టుబాటు అవుతుంది. వినియోగదారునికి ధరా భారం కాకుండా ఉంటుంది. వ్యవసాయాన్ని పాలకులు వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రభుత్వ రంగంలోనే ఉదార స్వభావంతో వ్యవహరించాలి. మరొక ప్రధాన అంశం నిరుద్యోగం. ఎక్కడైతే నిరుద్యోగ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ ప్రశాంత వాతావరణముంటుంది. నిరుద్యోగం లేకుండా ఉండాలి. అంటే ప్రతి ఒక్కరిలోనూ ఉపాధి నైపుణ్యాలు నేర్పించాలి. ఈ ఉపాధి రంగం ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలో కూడా విరివిగా ఉండాలి. అలాగే స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహించాలి. ఎవరికి కూడా ఉచితంగా ఆదాయం కల్పించకుండా శ్రమతో కూడిన ఉపాధి కల్పించాలి. మరొక రంగం ఉద్యోగుల పనితీరు వీరి జీతభత్యాలు ద్రవోల్బణం అనుగుణంగా ఉండాలి. పనిచేయు ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలి. సమయానుకూలంగా ఉద్యోగులు పనితీరు కనిపిస్తేనే పాలనా రంగంలో వృద్ధి



కనిపిస్తుంది. జీతభత్యాలు సకాలంలో ఇవ్వాలి. తీవ్రమైన నిర్బంధాలతో పని చేయించకూడదు. బాసిజం ఉండకూడదు ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలను ప్రభుత్వాలు అనవసర వ్యయమని భావించకూడదు. ప్రభుత్వంఅంటే ఉద్యోగులు కూడా భాగమే ప్రజలకు సేవ చేయడానికి ఉద్యోగులు తప్పనిసరి. మరొక ముఖ్యరంగం స్త్రీలు వీరు స్వేచ్ఛగా ఉన్నారు అంటే అక్కడ మంచి ప్రభుత్వం ఉన్నది అని లెక్క. వీరు నిర్భయంగా ఉంటూ ఆర్థిక రంగం వృద్ధిలో వీరి పాత్ర చాలా ముఖ్యం. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలలో వీరికి అనేక అవకాశాలు కల్పించి ఆర్థిక రంగం వృద్ధిలో వీరిని భాగస్వామ్యం కల్పించవలెను. మరొక రంగం పరిశ్రమలు ఏ ప్రభుత్వమైతే పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చేసి ప్రవేటు రంగంలో సైతం పరిశ్రమలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తారో అక్కడ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. అలాగే మరొక రంగమైనటువంటి రవాణా సౌకర్యాలు అత్యవసరం. మంచి రవాణాసౌకర్యాలు సామూహిక రవాణా సౌకర్యాలు సులభంగా భద్రంగా ప్రయాణించే ఏర్పాటు ఉంటాయో అక్కడ ప్రజలు సురక్షితంగా సులభంగా జీవించగలుగుతారు. మరొక ముఖ్య అంశం స్వచ్ఛత ఆహ్లాదకర వాతావరణం శుభ్రతఉండేటట్లు ప్రోత్సహించాలి. నగరాలు, పట్టణాలు, గ్రామాల మధ్య పెద్దగా అంతరాలు లేకుండా చూడగలగాలి. ఈ మూడింటి మధ్య అనుసంధానం పెరగాలి. అక్కడ పరిపాలన బాగున్నట్టు లెక్క. అంతే కాకుండా ప్రజల ఆదాయంలో పొదుపుమంత్రం మర్చిపోకూడదు తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో సైతం కనీసం ఒక 20శాతం పొదుపు ఉండేటట్లు ప్రభుత్వాలు ప్రజలనుప్రోత్సహించాలి. వ్యాపారం కొందరు ఎక్కువ ఆదాయం గడిచేటట్లు మరి కొందరు నష్టపోయేటట్లు ఉండకూడదు. అలాంటి చోట మంచి పాలన ఉన్నట్లులెక్క. అలాగే విద్యాకేంద్రాలు మంచి విద్యను ఉపాధి కల్పించే విద్యా విధానం ఎక్కడ ఉంటుందో అక్కడ మంచి పాలన ఉన్నట్లు లెక్క. అలాగే పర్యాటకరంగం కూడా స్థానిక పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలి. స్థానికులకు ఉపాధి కల్పించాలి. పర్యాటకులను పెంచాలి మరీ ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు కావచ్చు లేదా ప్రైవేట్ కార్యాలయాలు కావచ్చు. నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రజల సమస్యలను ఎలాంటి వ్యయప్రాయాసాలు లేకుండా పని జరిగేటట్లు ఉండాలి. వీటిలో లంచంఅనే ఆలోచన ఉండకూడదు. మరొక అతి ప్రధానమైన అంశం వివక్ష. ఈవివక్ష కార్యాలయంలో కావచ్చు దేవాలయాలలో సాంస్కృతిక ప్రదేశాలలో మరి ఇతర ప్రదేశాల్లో సైతం ఉండకూడదు. వివక్ష లేని పాలనే అంతిమంగా మంచి పాలన ఉన్నట్లు. వివక్షలేకుండా, అభివృద్ధిఫలాలు అందరికీ సమంగా అందుతాయో అక్కడ మంచి పాలన, మంచి ప్రభుత్వం ఉన్నదని ప్రజలు వివిధ వర్గాల వారు, మేధో సంపత్తి వారు మంచి ప్రభుత్వమని కితాబు ఇస్తారు. పాలకులే మంచి ప్రభుత్వమని చెప్పుకున్నంత మాత్రాన అది మంచి ప్రభుత్వం కాదు. ●

# అక్రమ వలసదారులు వెనక్కి..




## కేంద్రాల ఏర్పాటుకు సాగుతున్న భూసేకరణ

**వాషింగ్టన్, నవంబర్ 20:** డొనాల్డ్ ట్రంప్ విజయంతో అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు అమెరికాలో ఏర్పాటు మొదలయ్యాయి. ఇప్పటికే టెక్సాస్‌లో ఇందుకోసం భారీగా భూసేకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్‌కు ఆ రాష్ట్ర జనరల్ ల్యాండ్ కమిషనర్ డాన్ బకింగ్ హామ్ ఓ లేఖ రాశాడు. టెక్సాస్‌లో 1,402 ఎకరాల భూమిని అక్రమ వలసదారుల బహిష్కరణ కేంద్రాల ఏర్పాటుకు వాడుకోవచ్చని పేర్కొన్నారు. స్టార్ కౌంటీకి 35 మైళ్ల దూరంలో ఈ భూమి ఉందని వెల్లడించారు. దీని చుట్టూ 7,781 అడుగుల దుర్భేద్యమైన కంచెను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు టెక్సాస్‌లో ఆపరేషన్ ఫ్లాట్ ల్యాండ్ పేరిట రియోగ్రాండ్ అనే ద్వీపంలో 170 ఎకరాలను సిద్ధం చేశామని కరుడుగట్టిన నేరగాళ్లను దేశ బహిష్కరణ చేసేందుకు ఈ భూమిని వాడుకోవచ్చని వెల్లడించారు. దీని సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం, నది ఉన్నాయని తెలిపారు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సహా ఇతర విభాగాలతో ఒప్పందం చేసుకొనేందుకు తమ కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. సరిహద్దులు దాటి వచ్చిన నేరగాళ్ల కారణంగా ఎంతో మంది పిల్లలను కోల్పోయారన్నారు. టెక్సాస్ ల్యాండ్ కమిషనర్ అధీనంలో 1.30 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్రమ వలసలను అడ్డుకొనేలా ఇప్పటికే రియో గ్రాండ్ ద్వీపం సమీపంలోని సముద్రంలో బోయూలతో అడ్డుకట్ట వేయాలని టెక్సాస్ గవర్నర్ జార్జ్ అబాట్ ప్రతిపాదించారు.

అక్రమ వలసదారుల దేశ బహిష్కరణ అంశం ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడుకొన్నారు. విజయం తర్వాత కూడా తాను ఇచ్చిన హామీని అమలుచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 1.1 కోట్లమంది అక్రమ వలసదారులు నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వీరిలో వేల మంది భారతీయులున్నారు. వీరిలో చాలా మందిని బైడెన్ ప్రభుత్వం ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి చేర్చినా, ట్రంప్ మాత్రం తన వైఖరిని వెల్లడించలేదు.



## ప్రభుత్వ ఉద్యోగులకు
# వర్క్ ఫ్రమ్ హోమ్
### వాయుకాలుష్యంతో ఢిల్లీ సర్కారు తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశరాజధాని నగరం ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యతా సూచీ 400కిపైగా నమోదు కొనసాగుతోంది. ఈ క్రమంలోప్రభుత్వం 50శాతం ఉద్యోగులు ఇంటినుంచే పనిచేయాలని ఆదేశించింది. కాలుష్య తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఈనిర్ణయం అనివార్యం అయిందని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్‌ప్రకటించారు. దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులోభాగంగా 50శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఇంటినుంచేపనిచేయాలని ఆదేశించింది. బుధవారం సచివాలయం అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఢిల్లీలోని మున్సిపల్ కార్యాలయాలు ఉదయం 8.30 నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ, మిగిలిన ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పదినుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ పనిచేస్తాయని అన్నారు. ఇప్పటికే తొమ్మిదో తరగతివరకూ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. వాయుకాలుష్యం పెరుగుతున్న క్రమంలో అక్కడిప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ ఉదయం గాలినాణ్యత సూచీ 422గా నమోదయింది.

చాలాప్రాంతాల్లో 500 మార్కుకూడా దాటింది. ఇప్పటికే పలు విమానాలు, రైళ్లరాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దట్టమైన మంచు ప్రభావంతో ఉదయం పూట ఉత్తరాది రాష్ట్రాల్లో రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయి. కాలుష్యం నేపథ్యంలోనే సుప్రీంకోర్టులోని ఏకేసులైనాసరే లాయర్లు వర్చువల్‌మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించవచ్చని సిజెఐ జస్టిస్ సంజీవ ఖన్నా అన్నారు. వాయుకాలుష్యం అధిగమించేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గోపాల్‌రాయ్ కేంద్రాన్ని కోరిన సంగతి తెలిసిందే.

## ఉక్రెయిన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం
# మూసివేత

**వాషింగ్టన్, నవంబర్ 20:** ఉక్రెయిన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని అమెరికా వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబరు 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్ట్‌లు ప్రకటించగానే కీవ్‌లోని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యాపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరంచేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.

# భారత్‌నుంచే హసీనా రాజకీయాలు



## ఎన్నికల్లో పోటీచేస్తే మాకేంటి అభ్యంతరం?
### బంగ్లా తాత్కాలిక చీఫ్ మహ్మద్ యూనస్

**ఢాకా, నవంబరు 20:** దేశం వీడివెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతూ అక్కడినుంచే రాజకీయాలు చేస్తున్నారని బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక ముఖ్యసలహాదారు ముహ్మద్ యూనస్ ఆరోపించారు. ఎన్నికల్లో ఆమెపార్టీ అవామీ లీగ్ పోటీచేయాలనుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఢాకాలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ హసీనా మాత్రం ఆమెపై నమోదయిన కేసుల్లో విచారణకు హాజరుకావాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం పాలన చేపట్టి 100 రోజులు పూర్తి అయిందని, హిందువులకు దేశంలో భద్రత, రక్షణ లేదన్న వాదన కేవలం ప్రచారం మాత్రమేనని ఆయన అన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శలను కూడా ప్రస్తావించిన మీడియాకు ఆయన సమాధానం దాటవేసారు. భారత్‌తో సంబంధాలు, దేశంలోసంస్కరణలు తీసుకురావడంపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. అవామిలీగ్ ఎన్నికల్లో పోటీపై ఆయన వ్యాఖ్యానిస్తూ తాను రాజకీయ నాయకుడినికాదని, ఏదో ఒక పార్టీని ఎంపిక చేసుకోడానికి రాజకీయ వేత్తలకే ఉంటుందని అన్నారు.

హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు కేవలం ప్రచారం మాత్రమేనని భారత్‌తో ద్వైపాక్షికసంబంధాలు మరింత పటిష్టం చేసుకుంటామన్నారు. హసీనా భారత్‌లో ఉంటే తమకేమి నష్టం లేదని బంగ్లాదేశ్‌తో మాట్లాడటమే సమస్యలు వస్తాయని అన్నారు. ఆమె నిరంతరం బంగ్లాదేశీ ప్రజలతో మాట్లాడుతున్నారని, రాజకీయాలు అక్కడినుంచే చేస్తున్నారని అదే సమస్య అని అన్నారు. బంగ్లాదేశ్ వీధుల్లో నిరసనలుచేపట్టాలని, అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ ఫోటోలున్న బ్యానర్లు ప్రదర్శించాలని చెపుతున్నారని పోలీసులు అడ్డగిస్తే బంగ్లాదేశ్ అమెరికాకు, ట్రంప్‌కు వ్యతిరేకం అన్న నినాదం ప్రచారంచేయాలని ఆమె కుట్రలో భాగమని యూనస్ అన్నారు. ఈ ధోరణులు దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమేనన్నారు. ఇపుడు హసీనాను తక్షణమే అప్పగించాలని తాము డిమాండ్ చేయడంలేదని, రెండుదేశాల మధ్యఉన్న ఒప్పందాలకు అనుగుణంగానే వెళతామన్నారు. న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అయితే ఒప్పందాలను భారత్ ఉల్లంఘిస్తుందని తానుభావించడంలేదన్నారు. హసీనాను తమదేశంలోనే కొనసాగించాలని భారత్ భావిస్తే రెండుదేశాల సంబంధాలపై ప్రభావం పడుతుందన్నారు. తాము తాత్కాలిక ప్రభుత్వమే అయినప్పటికీ వచ్చేప్రభుత్వం కూడా భారత్ వైఖరి ఇలాగేఉంటే సమర్థించబోదని అన్నారు. భారత్‌తో మాసంబంధాలు యూరోపియన్ యూనియన్ తరహాలో ఉండాలని కోరుకుంటున్నామని స్వేచ్ఛావాణిజ్యం, రాకపోకలుండాలనే తమ అభిలాష అని అన్నారు.

# కోడ్ ఉల్లంఘనలపై ఇసి వేటు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఉత్తరప్రదేశ్ పోలీసులపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని వారిపై క్రమశిక్షణ వేటువేసింది. ఎక్కువమంది అధికారులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. కాన్పూర్ పరిధిలోని సిసాము అసెంబ్లీ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు నిబంధనలు అతిక్రమించడంపై ఎన్నికల అధికారుల నివేదిక మేరకు సిఇసి రాజీవ్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలకు ఆదేశాలిచ్చారు. పోలింగ్ సజావుగా కొనసాగించడంలో వీరు విఫలం అయినట్లు సిఇసికి ఫిర్యాదులు అందాయి. అన్నిరకాల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియాలో వచ్చిన ఫిర్యాదులను కూడా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఓటర్లను పోలీసులు వేధిస్తున్న దృశ్యాలున్న విడియోలను పోస్టు చేయడంతో సిఇసి స్పందించారు.

చట్టవ్యతిరేకంగా పోలీసులు ఆధార్ ఐడిలు, వోటర్ కార్డులను తనిఖీచేయడంపై ఆయన ఫిర్యాదులుచేసారు. కాన్పూర్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తంగా ఈ చర్యల్లో ఉన్నందున వారిని సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. బుర్ఖాలు ధరించిన పురుషులు కొందరు ఓట్లకు వస్తే వారిని అడ్డగించారని బుర్ఖాలో వచ్చినవారిని తనిఖీచేయకపోతే బోగస్ ఓట్లు ఎక్కువ పడతాయని, అందువల్లనే నిష్పాక్షిక ఎన్నికకోసం తనిఖీలు చేసినట్లు బిజెపికి చెందిన అఖిలేష్‌కుమార్ అవస్థి సిఇకు లేఖరాసారు. మొత్తం తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం ఏడు గంటలకే పోలింగ్‌ప్రారంభం అయింది.

కతేహారి, కర్హాల్, మీరాపూర్, ఘజియాబాద్‌లలో కూడా సజావుగానే ఓటింగ్ జరుగుతోంది. కుందర్కిలో కూడా ఎలాంటి ఘర్షణలు లేవని అధికారులు ప్రకటించారు.



## కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు
### నిందితుడి లొంగుబాటు

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులోని హోసూరు ఉమ్మడి న్యాయస్థానాల ఆవరణల్లో 39 ఏళ్ల వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాదిపై కత్తితో దాడిచేసాడు. హోసూర్‌కు చెందిన లాయర్ కన్నన్ జూనియర్ న్యాయవాదిగా సీనియర్ సత్యనారాయణన్ వద్ద పనిచేస్తు న్నాడు. 39 ఏళ్ల ఆనంద్‌కుమార్‌తో హోసూర్‌లో ఆతనికి వివాదాలున్నాయి. ఈకేసులోనే బుధవారం మధ్యాహ్నం ఆనంద్‌కుమార్ కన్నన్‌ను కోర్టు ఆవరణలోనే కత్తితో పొడిచాడు. హోసూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికితరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. హోసూరు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆనంద్‌కుమార్ లొంగిపోయాడని పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. నిందితుడితో న్యాయవాదికి పాత వివాదాలున్నాయని, అందువల్లనే నిందితుడు ఈఘాతుకానికి పాల్పడినట్లు హోసూరు పోలీసులు తెలిపారు.

# జాయింట్ చెక్‌పోస్టుపై ఆత్మాహుతి దాడి
### 12 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఆరుగురు ఉగ్రవాదులు మృతి

**పెషావర్, నవంబరు 20:** పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆత్మాహుతి బాంబు దాడుల్లో ఆరుగురు ఉగ్రవాదులు 12 మంది భద్రతా సిబ్బంది చనిపోయారు. పేలుడు సామగ్రి అమర్చిన వాహనాన్ని ఆత్మాహుతి బాంబర్ ఒకజాయింట్ చెక్‌పోస్టులోనికి దూసుకు పోనీయడంతో ఈ ఘోరం జరిగింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా ప్రావిన్స్‌లో ఈ ఘాతుకానికి ఉగ్రవాదులు పాల్పడినట్లుఆర్మీ ప్రకటించింది. బన్ను జిల్లాలోని మలిఖేల్ ప్రాంతంలోని జాయింట్ చెక్‌పోస్టుపై దాడికి ఉగ్రవాదులు కుట్రలుపన్నారని, అనుకున్నట్లుగానే మందుపాతరలున్న వాహనాన్ని నడుపుతూ ఆర్మీ చెక్‌పోస్టులోకి దూసుకువచ్చారని ఈభారీ పేలుడులో అక్కడ ఉన్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది చనిపోయారన్నారు. ఈ పేలుడుధాటికి అక్కడే ఉన్న ఒక గోడ కూలిపోవడంతోపాటు పరిసరాల్లో ఉన్న మౌలికవసతులను కూడా దెబ్బతీసింది. ఇద్దరు సైనికులు అక్కడే చనిపోగా మరో పదిమంది చికిత్సకు తరలిస్తుండగా చనిపోయారు. వెనువెంటనే ప్రతిఘటి స్తూజరిపిన కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. బెలూచిస్తాన్, ఖూబర్ ఫఖ్తూన్‌క్వా ప్రాదేశికాల్లో ఇటీవలికాలంలో ఉగ్రవాదం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే ఉగ్రవాదం 90శాతం పెరిగిందని మేధావుల సంస్థ ఒకటి ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో మొదలయిన జాయింట్ ఆపరేషన్లే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీలో ఈనిర్ణయం తీసుకున్నామని, అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ఆర్మీ చీఫ్‌జనరల్ సయ్యద్‌ఆసిమ్‌మునీర్, సీనియర్ అధికారులు సమక్షంలో ఈ నిర్ణయం జరిగిందని, జాయింట్ ఆపరేషన్‌ను నిర్వీర్యంచేయాలనే ఉగ్రమూకలు ఈ దాడిచేసారన్నారు.

## పెళ్లికి నిరాకరించిందని
# టీచర్ హత్య

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులో ఘోరం జరిగింది. తంజావూర్‌జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురయింది. 30 ఏళ్ల మదన్ అనేవ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకివెళితే మల్లీపట్టణం ప్రభుత్వ స్కూలులో రమణి టీచర్‌గాపనిచేస్తోంది. ఇటీవలే రమణి మదన్ కుటుంబసభ్యులు పెళ్లికోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లిప్రతిపాదనలను రమణి నిరాకరించింది. దీనితో ఆవేశానికి గురయిన మదన్ ఆమెపై అటాక్‌చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగత కక్షతోనే మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు ఆతడిని ప్రశ్నిస్తున్నారు. మెడపై తీవ్ర గాయాలయిన రమణిని ఆసుపత్రికి తరలించారు. కానీ ఆమెమార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో ఆమె స్కూలుకు వెళ్లిన మదన్‌తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై దాడిచేసాడు.

# సంచిలో చుట్టిపడేసిన దళితయువతి మృతదేహం



## బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్య చిచ్చు

**లక్నో, నవంబరు 20:** రాష్ట్రంలోని కర్హాల్ నియోజకవర్గంలో సంచిలో చుట్టిపడేసిన ఒకదళిత యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఉప ఎన్నిక సమయంలో ఈయువతి మృతి ఇపుడు బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యచిచ్చు రేపింది. యువతి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసి ప్రశాంత్‌యాదవ్, మోహన్ కథేరియా అనే ఇద్దరునాయకులను అరెస్టుచేసారు. వీరిద్దరే తన కుమార్తెను హత్యచేసారని ఆమె బిజెపికి ఓటు వేయాలనుకుంటే వీరంతా వచ్చి సైకిల్‌కు వేయాలని ఒత్తిడిచేసారని, ఆమె వేయనని చెప్పిందని బిజెపి వల్లనే తనకు పిఎం ఆవాస్‌యోజనలో ఇల్లు వచ్చిందని అందుకు తాను బిజెపికే ఓటువేస్తానని చెప్పడం ఈ నేతలకు నచ్చలేదని అందుకే తన కుమార్తెను హత్యచేసారన్నారు. ఈ యువతి మృతి ఉప ఎన్నికల పుణ్యమా అని బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యఅగ్గిరాజుకుంది. సమాజ్‌వాది పార్టీ నాయకుడు ప్రశాంత్‌యాదవ్ ఆతడి అనుయాయులు దారుణంగా ఒక దళిత బిడ్డను హత్యచేసారని, సైకిల్‌కు ఓటువేయలేదనే హత్యయు పాల్పడినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి వెల్లడించారు.

సీనియర్ సమాజ్‌వాది పార్టీ నాయకులు,పార్టీ కర్హాల్ అభ్యర్థి తేజ్‌ప్రతాప్ యాదవ్‌లు మాట్లాడుతూ ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఎక్స్‌లో పోస్టుపెట్టారు. నిందితులు ఎవరైనా సరే కఠిన శిక్ష పడాల్సిందేనని అన్నారు. యుపిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ హత్య వివాదం రెండుపార్టీల్లో తీవ్రస్థాయి విమర్శలకు తావిచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నిక కావడం,మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ కర్హాల్ నియోజకవర్గంనుంచి గతంలో ఎన్నికయి తర్వాత లోక్‌సభకు కన్నౌజ్‌నుంచి ఎన్నికవడం జరిగింది. తాజాగా జరిగిన ఈ హత్యోదంతం ఇపుడు కర్హాలోనేకావడంతో బిజెపికి అస్త్రం లభించినట్లయింది. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా ఓటర్లు అడ్డుకుంటున్నారని సమాజ్‌వాదినేత అఖిలేష్ యాదవ్ విమర్శిస్తూవచ్చారు. అయితే బిజెపి కూడా ఇందుకుప్రతిగా నియోజకవర్గంలో ఓటమి భయంతోనే ఈవిమర్శలుచేస్తోందని ఆరోపించింది.

## ఆధార్ ధ్రువీకరణ, వెరిఫికేషన్‌ల ద్వారా తొలగిపోయిన
# 5.8 కోట్ల నకిలీ రేషన్‌కార్డులు : వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, నవంబరు 20:** డిజిటలైజేషన్‌వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పి నట్లయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా ఆధార్ దృవీకరణ, ఈకెవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈ కెవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంలో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.



## ఏడుజిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

**ఇంఫాల్, నవంబరు 20:** రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం దృష్ట్యా మొత్తం ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రోజురోజుకూ హింస పెరుగుతున్నందున కఠిన చర్యలు తప్పవని 16నుంచి బంద్ అయిన ఇంటర్నెట్‌సేవలను మరో మూడురోజులపాటు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంఘవ్యతిరేక శక్తులు ఇంటర్నెట్ సాయంతో విద్వేషాలు ప్రచారంచేసి శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, కాక్చింగ్, బిష్ణుపూర్, తౌబమాల్, చురచాంద్‌పూర్, కాంగ్‌పోక్పి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతాయని వెల్లడించారు. బ్రాడ్‌బాండ్‌తోపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలనుకూడా రాష్ట్ర యంత్రాంగం సస్పెండ్ చేసింది. అయితే హెల్త్‌కేర్‌సేవలు, విద్యాసంస్థలు ఇతర కార్యాలయాల్లో నెట్‌సేవలు స్తంభించడంతో వీటికి బ్రాడ్‌బాండ్ సేవలను పునరుద్ధరించింది. తాత్కాలిక ఉపశమనం కింద ఉదయం ఐదునుంచి పదిగంటలవరకూ కర్ఫ్యూను సడలించింది.

మణిపూర్‌లో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లు దగ్ధంచేసి ధ్వంసంచేయడం, లూటీలకు పాల్పడటంతో ప్రభుత్వం అనివార్యమైన చర్యలు చేపట్టింది. కర్ఫ్యూ సడలింపుల వేళల్లో బారులు తీరిన క్యూలు పెట్రోలు పంపులవద్ద కనిపించాయి. నిత్యావసర వస్తువుల కొనుగోలు కేంద్రాలవద్ద కూడా క్యూలలో నిలుచుని ఉన్న ప్రజలు కనిపించారు. విద్యాసంస్థలు మూసివేసారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులు కీలకప్రాంతాల్లో మొహరించారు.

## ఎగ్జిట్‌పోల్స్ చర్చల్లో పాల్గొనని కాంగ్రెస్



**ముంబయి, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో 45 శాతానికి పైగా ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. నేటి సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో తాము పాల్గొడంలేదంటూ పార్టీ సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 288 నియోజకవర్గాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నేడు పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 45.53 శాతం పోలింగ్ నమోదైంది.

మరోవైపు, జార్ఖండ్‌లో 61.47 శాతం ఓటింగ్ జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకుసినీ, క్రీడా సెలబ్రిటీలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ ప్రముఖులు అక్షయ్‌కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా, సైఫ్‌అలీఖాన్, కరీనా కపూర్, రకుల్‌ప్రీత్‌సింగ్ దంపతులు, సంగీత దర్శకుడు శంకర్ మహ దేవన్, నటి ట్వింకిల్ ఖన్నా, శ్రద్ధాకపూర్ సహా పలువురు ప్రముఖులు ఓటు వేశారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవడం అందరి బాధ్యత అంటూ స్ఫూర్తి నింపారు. కాగా కాసేపట్లో పోలింగ్ పూర్తయి ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ చర్చల్లో పాల్గొనడం లేదని తెలుస్తోంది.

# ఘనంగా నిత్య సహాయక మాత మందిర 14 వ వార్షికోత్సవం.

ఉండి ప్రభాతవార్త : ప్రతి కుటుంబం ఎల్లప్పుడు దేవుని ఆరాధించడం ద్వారా ఆశీర్వాదాలు పొందవచ్చునని పూజ్య గురువులు రెవ. ఫాదర్. కారుమంచి జాన్ ఆకాంక్షించారు. బుధవారం ఉండి మండలం మహాదేవపట్నంలో క్రీస్తు రాజు కతోలిక దేవాలయం నందు నిత్య సహాయ మాత 14వ వారోత్సవాములు ఘనంగా జరిగాయి. రెండు రోజుల నుంచి మందిర ప్రాంగణంలో వారోత్సవాలు పురస్కరించుకొని వైభవముగా రెవ. ఫాదర్స్. థామస్, ఏసురత్నం, .ఫ్రాన్సిస్, రాజశేఖర్, ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం పండుగ దివ్య పూజ బలి జరిగింది. పూజ్య గురువులు కారుమంచి జాన్ ప్రసంగించి మాట్లాడారు. ప్రార్థించి దేవునితో మాట్లాడడం ద్వారా కుటుంబాలు ఆశీర్వదింపబడతాయన్నారు. రెవరెండ్ పాదర్ ధనకుమార్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు



జరిగిన నిత్య సహాయ మాత వార్షిక కార్యక్రమాలలో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. చర్చి నిర్మాణానికి స్థల దాత గాదిరాజు ఉమామహేశ్వరరాజు ను ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాలు పాటు ఇదే ప్రాంతంలో ఉపదేశలుగా పనిచేసిన విల్సన్ మాస్టారునీ సన్మానించారు. సంఘ పెద్దలు కొమ్మరి చార్లెస్, కంకిపాటి బాలకృష్ణ, వీరవల్లి రాజేష్, దిగమర్తి కిషోర్, కంకిపాటి ప్రభుదాస్ తో పాటు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన పాదర్ లకు, మటకన్యలకు, మత విశ్వాసులకు అందరికి ధన్యవాదములు తెలిపారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## మహిళల రక్షణ కోసం "మహిళా రక్షక్ టీమ్" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త :నేడు సమాజంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఇతర నేరాలు నుంచి రక్షణ కల్పించి వారికి సత్వర న్యాయం అందించడమే ధ్యేయంగా జిల్లాలో మహిళ పోలీసు సిబ్బందితో మహిళా రక్షక్ టీమ్ లను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , జండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యత మహిళల భద్రత అనీ, మహిళలలో ఆత్మస్థైర్యం నింపాలన్న లక్ష్యంతో పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో మహిళా రక్షక్ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు, ప్రతి మహిళా రక్షక్ వాహనం ద్వారా మహిళా పోలీస్ సిబ్బంది కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషను పబ్లిక్ ప్లేసెస్ లో గస్తీ తిరుగుతూ ఉంటారని, 112 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఏదైనా ఫిర్యాదు అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అవసరమైన చర్యలు చేపడతారని, కేవలం రక్షణ చర్యలకే పరిమితం కాకుండా కళాశాలలు,



పాఠశాలలలో బాలికలకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మహిళా రక్షక్ టీమ్ ఏర్పాటు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మహిళలు మరియు బాలికలపై జరిగే అఘాయిత్యాలను నిరోధించడానికి, వేధింపులకు గురిచేసే వారిని కట్టడి చేయడానికి, మిస్సింగ్ మహిళల కేసులను చేధించేందుకు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడే వారికి భరోసా కల్పించేందుకు ఈ ప్రత్యేకమైన మహిళా రక్షక్ టీమ్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# దళారుల వద్దకే ధాన్యం

## - రైతులకు ఉపయోగపడని ధాన్యం కొనుగోలు కేంద్రాలు





తణుకు (ప్రభాత వార్త ) : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు నానా అగచాట్లు పడుతున్నారు. పశ్చిమ గోదారి జిల్లాలో హడావుడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచిన అధికారులు ఆశించినంత మేర వడ్లను కొనుగోలు చేయట్లేదు. తేమ శాతం ఎక్కువగా ఉందంటూ కొర్రీలు పెడుతూ రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. నిల్వ చేసుకునే స్థలం లేక రోడ్లకు ఇరువైపులా వడ్లు ఆరబెడుతూ ఎప్పుడు కొంటారా అంటూ కర్షకులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం మారినా ధాన్యం రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటను అమ్ముకుని కష్టాల నుంచి గట్టెక్కుదామనుకున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, తణుకులో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నా కొనుగోళ్లు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. పంటను విక్రయించేందుకు కేంద్రాలకు వెళ్లినా కొనుగోళ్లు సాగక తిరిగి వస్తున్నారు. కొద్దిపాటు లోపాలు కనిపించినా ధాన్యం కొనడం లేదు. తేమ శాతం ఎక్కువ, ధాన్యం పచ్చిగా ఉందని అధికారులు కొర్రీలు పెడుతున్నారు. మళ్లీ తిరిగి ఆరబెట్టాల్సి వస్తోంది. దీనికి తోడూ అధికారులు స్పందించడం లేదు. వాతావరణం బాగా లేదు. టార్పాలిన్లు లేకపోవడంతో బయటినుంచి తెచ్చి అద్దెకు తెచ్చుకొని ఆరబెడుతున్నాం. ఇప్పటికైనా త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా పంటను నిల్వ చేసుకునేందుకు స్థలం లేక రోడ్ల పక్కన పోరంబోకు స్థలాల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ ధాన్యపు రాశులను ఆరబెడుతున్నారు. వాస్తవానికి ఆరబెట్టిన ధాన్యానికే ప్రభుత్వ మద్దతు ధర ఎక్కువగా ఉన్నా ఎండబెట్టేందుకు చోటు లేకపోవడం మరోవైపు వాతావరణం దోబూచులాడటంతో ఎప్పుడు వర్షం వస్తుందో తెలియక రైతులకు కంటిమీద కునుకులేదు. కొందరు అన్నదాతలు ప్రైవేట్ స్థలాల్లో అద్దెలు చెల్లించి వడ్లు కాపాడుకుంటున్నారు. కొందరి అధికారుల నిర్వాకం రైతులకు మరో సమస్యగా మారింది. అనేక సాకులతో కొనుగోలు చేయడం లేదు. చేసేదేమీ లేక రైతులు దళారులకే అయినకాడికి అమ్ముకుంటున్నారు. రాయితీపై అందిస్తామన్న పరదాలు, గోనె సంచెలు సైతం అందుబాటులో లేవని అధిక మొత్తం చెల్లించి బయటే కొనుక్కోవాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెసులుబాటు కల్పించి ధాన్యం నీటిపాలు కాకముందే వేగంగా కొనుగోలు చేసి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## పేదరికాన్ని జయించాలంటే - గ్రంథాలయం కొలువవ్వాలి

# ఆర్డీఓ దాసిరాజు





ప్రభాతవార్త నరసాపురం : దేశంలోనూ అంతర్జాతీయంగానూ గ్రంథాలయాలు ఎందరినో మేధావులుగా యోగులుగా నేతలుగా మార్చాయని పుస్తకాల పురుగులుగా పేరు పడ్డవారు సమాజానికి ఒక ఎన్ సైక్లోపీడియాగా మారారని గ్రంథాలయ దేవాలయం అంత గొప్పదని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. జాతి పిత గా మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ భారతీయ ఆత్మగా స్వామి వివేకానంద పేరు పడటానికి కారణం గ్రంథాలయాలేనన్నారు. మహా జ్ఞానులుగా మారడానికి గ్రంథాలయాలే కారణమన్నారు. శాఖ గ్రంథాలయంలో బుధవారం జరిగిన బహుమతి ప్రధాన సభలో ఆయన మాట్లాడారు. నర్సాపురం ప్రధమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు నవంబర్ 14వ తేదీ నుండి ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ రోజు 20వ తేదీతో అత్యంత ఘనంగా ముగిసినవి ఈముగింపు సభకు పండా నాగేంద్ర త్రినాథ్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆర్డీవో దాసిరాజు పాల్గొని శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను చిన్నతనం నుండి గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నాను. గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవండి గ్రంథాలయా నికివచ్చుట ద్వారా పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని పుస్తక పఠనం యొక్క విలువలు వివరించారు. గ్రంథాలయ శాస్త్రం గూర్చి మాట్లాడుతూ గ్రంథాలయ పంచ సూత్రాలు గురించి వివరించారు అందరికీ పుస్తకాలు ,ప్రతిపాఠకునికి ఒక పుస్తకం, ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు , పాఠకుని సమయాన్ని వృధా చేయకు గ్రంథాలయం ఎదిగే సజీవ సంస్థ అని వివరించారు. కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ తాను గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఈ స్థితిలో ఉన్నా అని తెలిపారు. నిరుపేదలందరికీ గ్రంథాలయం ఒక వరం లాంటిదని అన్నారు మీరు ఇప్పటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోండి మంచి ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుంది పుస్తక పఠనం విలువల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పుష్పరాజ్యం, అజిత్ కుమార్ జైన్ , వ్యాఖ్యాత రెడ్డప్ప దవ్వేజి కమిటీ కార్యదర్శి సుధీర్ మోహన్ సీనియర్ ప్రొఫెసర్ చిలిమిల్లి శ్రీనివాస్ శాస్త్రవేత్త రంగనెడి సుబ్బారావు, డాక్టర్ సిరినిడి రాజ్యలక్ష్మి డాక్టర్ రాజేంద్రప్రసాద్ లైన్స్ క్లబ్, డాక్టర్ సాంబమూర్తి విజయలక్ష్మి కంటి ఆసుపత్రి, డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ హెచ్ ఆర్ డి డైరెక్టర్ వై ఎన్ కాలేజ్, పొన్నాడ సుబ్రహ్మణ్యం ఫర్ ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ రిటైర్డ్, ఆర్ సి విరాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్, బాబు శ్రీ అల్లూరి కేంద్రం, రెడ్డప్పధ వీజీ ప్రముఖ వ్యాఖ్యాత, సుధీర్ మోహన్ సభ్యులు, సూర్యం బాబు, సలాది రామారావు, ఆత్మురి రమ రోటరీ క్లబ్, డాక్టర్ సిరిగినీడి రమేష్, భరణి,ఉషా, స్వర్ణలత , రాజకుమారి వనిత క్లబ్, సంధ్య, కళ్యాణి మొగల్ రాణి, శ్రీనివాస్ స్థానిక విద్యాసంస్థల నుండి విద్యార్థులు తల్లిదండ్రులుఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధమ బహుమతి విజేతల పేర్లు చిత్రలేఖనం పోటీ ఫస్ట్ ప్రైజ్ లక్షన్య జూనియర్స్, సింధు ఫస్ట్ ప్రైస్ సీనియర్స్ నరసాపురంపత్రికా పఠనం పోటీ వాగ్దేవి ఫస్ట్ ప్రైజ్ భారతీయ విద్యా భవన్ జిన్నూరు, గౌరీ శంకర్, మనస్విని, పద్యాలు పోటీహెూత్రి చందన, ఎండి నజియా, పీటర్, ఆశ్రచన పోటీ జోత్స్న , పుస్తక అన్వేషణ పోటీతేజ, వివేక్, పాటల పోటీలోదేవి మానస, చదరంగం పోటీలోషేక్ ఫర్హాన్, భావన, శ్రీజ, పరుగుల పోటీలో కోదండ నరసింహస్వామి, యశ్వంత్ కుమార్ జూనియర్స్ వారోత్సవాలు పాల్గొనిసహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కుమారివందన సమర్పణ చేసినారు. : ముగింపు సభలో విద్యార్థుల విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు, అతిథులకు మెమెంటోలు అందజేయడం జరిగింది

## కాపుల వన సమారాధనకు సమాయత్తం - డిసెంబర్ 1న సీతారాంపురంలో...

### 25వేల మంది రాగలరని అంచనా...

ప్రభాతవార్త నరసాపురం: నర్సాపురం నియోజకవర్గం తెలగా కాపు వన సమారాధన ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలోహొకొండవీటి వారి తోట సీతారాంపురం లేస్ పార్క్ పక్కన రుస్తుం బాద వద్ద కార్తీక మాసం సందర్భంగా డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం వన సమరాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బుధవారం స్థానిక తెల్లగా కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వన సమారాధన ఆహ్వాన కమిటీ మీడియా సమావేశంలో తెలిపారు. డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూహొకార్తీక మాసం పుణ్యమాస మనీఈ సందర్భంగా ఉసిరి చెట్టు వద్ద కార్తీక సమారాధన భోజనాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ కార్యక్రమాన్ని కాపు యువతీ యువకులు కుటుంబ సభ్యులు పాల్గొనాలని అన్నారు . ఈ సందర్భంగా కార్తీకమాసంలో వన సమారాధన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తెలగ కాపు కుటుంబ సోదరులు కుటుంబ సమేతంగా సుమారు 25వేల మందికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహ కమిటీ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో విచ్చేసి ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరూ కార్తీక మాసం ఉసిరి చెట్టు వద్దహొ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. కాపు వన సమారాధన ఆహ్వాన కమిటీ నాయకులు తెలిపారు వన సమారాధన సందర్భంగా యువతి యువకులచే కోలాటం మహిళలచే మ్యూజికల్ చైర్స్ మెహందీ హౌసీ డాన్స్ బేబీ డాన్స్ పిల్లలకు రంగులరాట్నం జంపింగ్ బెడ్ బెలూన్ బౌన్సర్ గన్ షూటింగ్ రింగ్ గేమ్ లక్కీ డిప్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన చేయటం జరుగుతుందని అలాగే కాపు ప్రతిభావంతులైన విద్యార్థులకు చిరు సత్కారం మరియు వివాహ పరిచయ వేదిక జరుగునని ఆహ్వాన కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలగ కాపు సంఘ నాయకులు



డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు జీవీకే రామారావు తమ్మిశెట్టి బాబ్జి చెన్నా రమేష్ కోటిపల్లి సురేష్ కోటిపల్లి వెంకటేశ్వరరావు చిట్టూరి కృష్ణ వన్ నేమ్ రెడ్డి శ్రీనివాస్ గుగ్గిలపు మురళి మేడిద రాము కావలి నాని వీర రాఘవులు సంకు భాస్కర్ నాయుడు దాసరి శ్రీనివాస్ భూపతి నరేష్ రాము పులపర్తి ప్రతాప్ అడబాల అయ్యప్ప నాయుడు మహిళలు శిరిగినీడి రాజ్యలక్ష్మి పిప్పళ్ళ సుప్రజ చల్ల పద్మావతి మరియు కాపు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రభాతవార్త ఏలూరు, నవంబరు, 20: బాలకార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో బుధవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో ఏలూరు జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా నిలపాలని జిల్లా టాస్క్ ఫోర్సు అధికారులకు సూచించారు. బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలంటే విద్యతోనే సాధ్యమని ఆ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. బాలల హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యతన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వచ్ఛంధ సేవా సంస్థలు, యువత తమ వంతు సహకారం అందించాలన్నారు. ఉప కార్మిక కమిషనరు పి. శ్రీనివాస్ మాట్లాడుతూ బాల కౌమార కార్మికులను గుర్తించుట , పునరావాసం కల్పించేందుకు పాన్ఇండియా ప్రచారోధ్యమంలో బాగంగా కార్మిక శాఖ కమీషనరు మరియు జిల్లా కలెక్టరు, జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ చైర్మన్ వారి ఆదేశాల మేరకు గత నెల 21వ తేదీ నుంచి ఈనెల 20వ తేదీ వరకు బాల, కౌమార కార్మికులను గుర్తించుట, పునరావాసం కల్పించేందుకు ప్రత్యేక తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 3 కేసులను కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా



విద్యాశాఖఅధికారి వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, కర్మాగారములశాఖ ఇనస్పెక్టర్ శ్రీనివాస్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి ప్రియ , , చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు , స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పెనుమంట్ర, నవంబర్-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. స్థానిక రోటరీ హాల్ నందు జరిగిన ఈ స మావేశానికి గ్రంథాలయ అధికారి పి టీ శివకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా మానవతా అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి అతిదులుగా కొత్త సత్యనారాయణ మూర్తి, చిర్ల రామకృష్ణ రెడ్డి, పి సువర్ణ గౌరీ, సి హెచ్ వి నరేంద్ర, కె నర్సిరెడ్డి, కె దుర్గా శివ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జి రామారెడ్డి వందన సమర్పణ చేసారు. సభ అనంతరం



వివిద పోటీలలో విజేతలయిన విద్యార్థిని, విద్యార్థిలకు మానవతా సంస్థ సహకారంతో బహుమతులు అందచేశారు.

## యువహెూ కమ్యూనిటీ పోలీసింగులో విద్యార్థులకు పోటీలు

అగిరిపల్లి నవంబర్ 20ప్రభాతవార్త. : ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ యొక్క ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్సై శుభశేకర్ వారి యొక్క సిబ్బందితో కలిసి యువహెూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగముగా మండలం పరిధిలోనితోటపల్లిలోని హిల్ ప్యారడైజ్ స్కూల్లో గేమ్స్ మీట్ విద్యార్థిని విద్యార్థులకు పాటలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నూజివీడు డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటుగా ఆటల పోటీలలో కూడా వారి యొక్క ప్రావీణ్యతను బాహ్య ప్రపంచానికి తెలియచేయడం కొరకు జిల్లా ఎస్పీ గారి యొక్క ఆదేశాలపై నూజివీడు సబ్ డివిజన్లో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో ఉన్న హై స్కూల్ లలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మారుమూల పల్లెల్లో మట్టిలో మాణిక్యాలను వెలిగి తీసేటటువంటి బృహత్తర కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారి యొక్క ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పోలీస్ అంటే భయపడే స్థాయి నుంచి పోలీసులు నుంచి చట్ట ప్రకారం ఎటువంటి సహాయాన్ని పొందాలనే విషయాలపై ఇప్పటికే పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహనను కల్పించినట్లు ఆయన వివరించారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నటువంటి అనర్థాలను గురించి ప్రతి స్కూల్లో కూడా పోలీస్ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినిల పట్ల జరిగేటటువంటి అకృత్యాలు నివారణ కొరకు జిల్లా ఎస్పీ గారి ప్రత్యేకమైనటువంటి వాట్సాప్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు 9550351100 వాట్సప్ ద్వారా సమాచారాన్ని అందించిన ఎడల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలు కూడా అందించవచ్చును లేదా అందించక పోయిన సదరు విషయాలపై విచారణ చేస్తామని, ఆపద సమయాలలో తక్షణమే సహాయం పొందుట



కొరకు డయల్ 112 కు సమాచారం తెలియచేసిన 10 నిమిషాల వ్యవధిలో పోలీసు వారు సహాయ సహకారాలను అందిస్తారని, విద్యార్థి దశ నుంచే విద్యార్థిని విద్యార్థులకు పోలీసు వారి యొక్క విధి నిర్వహణలో తీసుకుంటున్నటు వంటి ప్రజల సంక్షేమ కొరకు పోలీసు వారు ఏ విధముగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని అనే విషయాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు గా డిఎస్పీ కే వి వి ఎస్ వి ప్రసాద్ తెలియ చేసినారు.


## గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

అత్తిలి - నవంబర్ 20 ( ప్రభాత వార్త ): గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ గ్రంథ పాలకుడు గంధం శేష వేంద్రరావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్లేలా విద్యార్థులు అలవాటు చేసుకోవాలని ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయిని పి శ్రీతల్లి కోరారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కె. గాబ్రియేల్ జాన్ , అమర్ ఆర్ట్ అకాడమీ అధినేత అమర్, ఆర్. దానకృష్ణ, గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు , మహాలక్ష్మి , శ్రీదేవి తదితరులు




## స్వాములకు భోజనం వడ్డిస్తున్న కమిషనర్ అంజయ్య

ప్రభాతవార్త నరసాపురం: 1.వార్డు లో శ్రీ శ్రీ శ్రీ.విరభవాని అమ్మావారి ఆలయం నందు అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ కమీషనర్ ఎం . అంజయ్య పాల్గొన్నారు . శ్రీ.విరభవాని అమ్మావారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అమ్మ వారిని దర్శించుకున్నారు అనంతరం అయ్యప్పస్వామి లకు కమీషనర్ అంజయ్య స్వయంగా అయ్యప్పస్వామి లకు భవాని లకు భోజనాలు వడించారు ఈకార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ రివెన్యూ ఇన్స్పెక్టర్ నానాజీ . ప్రభాకర్ గారు గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు




## స్కూలు బస్సు బోల్తా, క్లీనర్ దుర్మరణం

తణుకు ( ప్రభాత వార్త ): తణుకు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్లీనర్ దుర్మరణం పాలయ్యాడు. తణుకు పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు డాక్టర్ కేకేఆర్ స్కూలుకు చెందిన స్కూలు బస్సు విద్యార్థులకు తీసుకువచ్చేందుకు పెరవలి మండలం ముక్కామల, ఖండవల్లి బుధవారం ఉదయం బయల్దేరింది. ఈ క్రమంలో తేతలి స్టెప్పింగ్ స్టోన్స్ స్కూలుకు చెందిన బస్సు క్లీనర్ మేళం ప్రవీణ్ (25) ఉండ్రాజవరం జంక్షన్ వద్ద లిఫ్ట్ అడిగి ఎక్కాడు. అయితే డీమార్ట్ వద్దకు వచ్చే సరికి బస్సు అదుపు తప్పి డివైడర్ ఎక్కి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. స్కూలు బస్సు డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయపడ్డారు. మరోవైపు బస్సులో విద్యార్థులు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. తణుకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అంతర్జాతీయ వేదికపై వెంపటాపు చిత్రాలు



తణుకు ( ప్రభాత వార్త ):జర్మనీ దేశంలో బెర్లిన్ లో జరిగే చిత్రకళ ప్రదర్శనలో అన బెర్లిన్ ఫైన్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ అరౌండ్ ది వరల్డ్ 2024 పేరిట జర్మనీ దేశం బెర్లిన్ లో ఈ నెల 20 నుంచి మూడు వారాల పాటు జరిగే చిత్రకళ ప్రదర్శన లో తనకు స్థానం దక్కిందని చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు విలేఖర్ల కు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంపికకాబడిన యాభై మంది చిత్రకారుల కళాఖండాలతో ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఆయన తెలిపారు. "ఆర్ట్ ఆఫ్ లైఫ్ మ్యాగజైన్ " బెర్లిన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాంటెంపరరీ ఈజిప్షియన్ చిత్రకారుడు డాక్టర్ ఖలీదు మునీర్ మరియు జర్మన్ చిత్రకారుల జ్యూరి సంయుక్తంగా తన చిత్రాలు ఎంపిక చేయడం పట్ల వెంపటాపు వారికి ధన్యవాదాలు చెప్తూ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి మూడు వందలకు పైగా అవార్డులు రివార్డులు అందుకున్న వెంపటాపు బెర్లిన్ చిత్రకళ ప్రదర్శన లో చోటు దక్కడం పట్ల తణుకు పట్టణానికి చెందిన సామాజికవేత్త డి వి ఎస్ వర్మ డాక్టర్ రమేష్ చంద్రబాబు, వాడ్రేవు సుందర్రావ్, అక్కిపెద్ది రామసూర్యనారాయణ, తాడినాడ భాస్కర రావు, బొడ్డేటి శ్రీను, సకినాల సూర్యనారాయణ, మరియు స్వగ్రామం ఇరగవరం ప్రముఖులు పొన్నా రామ కృష్ణ, యలమర్తి రాంబాబు, మంగెన రామచంద్రం, కోటిపల్లి రాంబాబు తదితరులు ఆయనను అభినందించారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు..






ఏలూరు, ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు ఉత్సవం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు అధ్యక్షత జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా కలిగే ప్రయోజనాలను, గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపే సంబంధిత కార్యక్రమాలను ఈ వారం రోజులు వివిధ రూపాల్లో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వినియోగదారులఫోరం ప్రెసిడెంట్ ద్రోణంరాజు కోదండ రామమూర్తి పాల్గొన్నారు. ఈ వారోత్సవాలలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు గరికిపాటి ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షులు జి. కాళిదాసు, మైలవరపు గురుశర్మ, ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఏలూరు శాఖ నిర్వాహకులు రాజయోగిని సిస్టర్ బి. కె. లావణ్య, హేలాపురి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, పివి రమణ పాల్గొని బహుమతులు అందజేశారు. పలు సాంస్కృతిక సంస్థలు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాల్లో బహుమతుల ప్రధానోత్సవం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం ఏలూరు తరపున గెలుపొందిన ప్రతి విజేతకు సర్టిఫికెట్లును అందజేశారు. కార్యక్రమంలో వయోజనవిద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్ విజయ్ కుమార్, శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు శ్రీహరి కోటి, సీనియర్ రిసోర్స్ పర్సన్ డి శ్రీవల్లి, డిప్యూటీ లైబ్రరియన్ ఎ. నారాయణ రావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటి సందీప్ కుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది, వివిధ కళాశాలల మరియు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



చాట్రాయి, నవంబర్ 21,ప్రభాతవార్త గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని,గ్రామంలో ఉండవలిసిన ప్రధానమైన వాటిలో గ్రంథాలయం ఒకటని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు పేర్కొన్నారు. బుధవారం చాట్రాయి మండలం, చనుబండ శాఖా గ్రంథాలయం లో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మోరంపూడి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయాలు ఉపయోగించుకొని కావలసిన సబ్జెక్ట్ పై జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గత వారం రోజులుగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీకాంత్, చింతగుంట్ల వెంకటేశ్వర రావు, మహిళా సంరక్షణా కార్యదర్శి కిరణ్మయి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై రైతులకు సూచనలు



అత్తిలి – నవంబర్ 20 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం దంతుపల్లి ,ఉనికిలి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ధాన్యం కొనుగోలు పై వ్యవసాయాధికారి టి. కే. రాజేష్ రైతులకు వివరించారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకి ధాన్యం పంపుటకు వేసులు బాటు కలదని అన్నారు.రైతులు రైతు భరోసా కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి తమ ధాన్యానికి మద్దతు ధర పొందాలనేది ప్రభుత్వ ధ్యేయమన్నారు. అత్తిలి మండలంలో 20 రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు అన్నీ ఏర్పాట్లు చేసి సిద్దంగా ఉన్నాయని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతులు నగదు జమచేయబడుతుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయుటకు ప్రతి కొనుగోలు కేంద్రంలోటెక్నికల్ అసిస్టెంట్ , డీఈఓ , హెల్పేర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నందు గోనె సంచులు ముందస్తుగానే ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామస్తాయిలో రైతులకు యే విధమైన సందేహాలు ఉన్న రైతు భరోసా కేంద్ర ఇంచార్జ్ లేదా వి ఆర్ ఓ ను సంప్రదించాలని లేదా మండలస్తాయిలో మండల వ్యవసాయ అధికారి తహశీల్దార్ వారిని సంప్రదించాలని కోరారు .

# కరాటేలో బెల్ట్ లు సాధించిన విద్యార్థులు




అత్తిలి – నవంబర్ 19 ( ప్రభాత వార్త ): అత్తిలి ఇండియన్ డిజిటల్ స్కూల్ విద్యార్థులు వీరవల్లి జయసూర్య, వీరవల్లి హిరణ్య బెల్ట్ లు సాధించినట్లు పాఠశాల చైర్మన్ ఎం. అచ్చుతరావు తెలిపారు. నిడదవోలు లో కరాటే అడ్వాన్స్ ట్రైనింగ్ బెల్ట్ పరీక్షలో జయసూర్య బ్లాక్ బెల్ట్ , హిరణ్య బ్లు బెల్ట్ సాధించారనితెలిపారు. విద్యార్థులను అచ్యుతరావు , కోఆర్డినేటర్ మోహంబిక ఇంచార్జి రేఖ అభినందించారు.

# శోభనాచల స్వామి హుండీ లెక్కింపు.

ఆగిరిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని హుండీ లెక్కింపుచెయ్యగా ఏడు నెలలకు గాను 2,60,830.రూపాయలు రాగా, శివాలయం హుండీ సంవత్సరమునకు గాను 99800 రూపాయలు మొత్తం కలిపి 3,60,630. రూపాయలు వచ్చినవి అని కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమందేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు , ఆలయ అర్చక స్వాములు పాల్గొన్నారు.

## కామ్రేడ్ శివయ్య మృతికి కార్మిక సంఘాలు సంతాపం



పెనుమంట్ర, నవంబర్–21, ప్రభాతవార్త: కామ్రేడ్ కడల శివయ్య మృతి కార్మిక సంఘాలకు తీరని లోటని సి ఐ టి యు పెనుమంట్ర మండల కార్యదర్శి కొడి. శ్రీనివాస ప్రసాద్ అన్నారు. బుధవారం .శివయ్య సంతాప సభలో పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మండలంలోని మార్టేరు హెచ్ పీ గ్యాస్ కార్మికునిగా, గ్యాస్ కార్మిక సంఘ అధ్యక్షునిగా కార్మికులకు పలు సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ శివయ్య ఆకస్మిక మృతికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేత గోపాలన్, జిల్లా నాయకులు ఎస్. వెంకటేశ్వరరావు సిపిఎం పెనుమంట్ర మండల కార్యదర్శి కే. సుబ్బరాజు ఎం. హనుమంతు కార్మికులు చిన్నా,రమేష్, రాజు,కిషోర్,ఆశ జిల్లా నాయకురాలు డి జ్యోతి, పార్వతి తదితరు లు కామ్రేడ్ శివయ్యకు జోహార్లు అర్పించి ఆయన కుటుంబానికి సానుభూతి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

## మార్టేరులో ఉచిత మెగా వైద్య శిభిరం



పెనుమంట్ర, నవంబర్–21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు దేవాంగుల కల్యాణ మండపం నందు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. వైవి రావు హాస్పటల్ విజయవాడ వారి డా. శ్రీదేవి బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని గౌరీ శంకర్ దేవాంగ యువజన సేవా సంఘం అధ్యక్షులు అల్లాడ కుమారస్వామి, శ్రీ అమ్మవారు ఉత్సాహ కమిటీ ఉపాధ్యక్షులు వట్టం లక్ష్మణ్, పిచ్చుక మహేష్ వైద్య శిబిరమును ప్రారంభించారు. మార్టేరు పంచ గ్రామంలో నుండి సుమారు 90 మంది కి పరీక్షలు చేయగా గుండెనొప్పి సంబంధించి బీపీ పరీక్షలు, ఈ. సి. జి. మరియు టూ డి ఎకో పరీక్షలు చేయగా 20 మందికి సంబంధిత సనస్యలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని విజయవాడ ఆసుపత్రికి రిఫర్ చేశారు. సుమారు 40 మందికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం డా. శ్రీదేవి, శ్రీ జిల్లా దేవంగ సంఘం ప్రసార కార్యదర్శి రొబ్బి భాస్కరరావు, అల్లాడ రాంబాబు, పూర్ణ వరప్రసాద్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై బాలికల అవగాహన కలిగి ఉండాలి



పోడూరు, నవంబర్–21, ప్రభాతవార్త: బాల్య వివాహాలపై బాలికల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి సూర్య కుమారి అన్నారు. ఆచంట వేమవరం ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య కుమారి మాట్లాడుతూ బాలికలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలని సూచించారు. బాలికల ముఖ్యంగా సంపూర్ణ పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఇటువంటి రుగ్మతలు దరికి చేరవని సూచించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నెక్కంటి కృష్ణ వేణి, అంగన్వాడి కార్యకర్తలు వైలే విజయలక్ష్మినాగలక్ష్మి,వెంకటలక్ష్మి,సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి.



పోడూరు, నవంబర్–21, ప్రభాతవార్త:బాలల హక్కులను పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని మండల విద్యాశాఖాధికారి జి.వి.సూర్యనారాయణ అన్నారు. మండలంలో జరుగుచున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణలో భాగంగా బుధవారం గుమ్మలూరు స్కూల్ కాంప్లెక్స్ ని పోడూరు మండల విద్యాశాఖాధికారి– 2 సందర్శించారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువు ప్రధానోపాధ్యాయుడు మరియు కాంప్లెక్స్ సెక్రటరి కొల్లాబత్తుల సూర్య కుమార్ బాలల హక్కుల పరి రక్షణలో భాగంగా బాలలు ఎదుర్కుంటున్న సమస్యలు, పరిష్కారాలపై పేపరు క్లిప్పింగ్ లతో రూపొందించిన ఆల్బమ్ "బాల్యం పయనమెటు" ను యం. ఇ. ఓ.– 2 జీ.వీ.సూర్యనారాయణ ఆవిష్కరించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



ఉండి నవంబరు 20, ప్రభాతవార్త : గ్రందాలయాలు ప్రజలకు విజ్ఞాన గారాలని పలువురు వక్తలు చెప్పారు. ఉండిలోని శాఖా గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రంధాలాయాలు విజ్ఞాన కేంద్రాలు అన్నారు. ముఖ్య అతిధిగా ఎంపిడిఓ రవీంద్ర,ఎస్ ఐ నసురుల్లా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలంటే పఠాన శక్తి కలిగి ఉండాలన్నారు. లయన్ ద్వారపూడి నారాయణ రెడ్డి రూ పది వేల రూపాయలుఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లైబేరియన్ జెవి కృష్ణమూర్తి,ముదునూరి మహంకాళిరాజు, రుద్ర రాజు నరసరాజు , పెన్మెత్స రంగ ప్రసాద రాజు, కాగితమహంకాళి, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, శ్యామలరావు వివిధ పోటీల విజేత విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం అనేది విజ్ఞానాన్ని ఇచ్చే ఔషధం -ఎంపీడీవో రామకృష్ణ



ముదినేపల్లి. నవంబర్ 20( ప్రభాతవార్త): 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భం గా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కైకలూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ వీర మల్లు నరసింహారావు చే బహుమతి ప్రదానం జరిగినది. ఏ.పీ. టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ శ్రీ కొడాలి వినోద్ సహకారంతో ఈ వారం రోజులు జరిగిన వివిధ రకాలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు లకు వినోద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో. యద్దనపూడి రామకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయం అనేది విజ్ఞానాన్నింపే ఔషధమని ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాన్ని వచ్చి న్యూస్ పేపర్ చదివే అలవాటు చేసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మా అందరూ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర లను తెలుసుకోవాలి అన్నారు. వికాస్ కాలేజీ ప్రిన్సిపాల నక్క కనక మోహన్ గారూగారు మాట్లాడుతూ ప్రస్తుతం కంపీటేటివ్ పోటీ పరీక్ష లకు కావాల్సిన విజ్ఞనం ఈ గ్రంథాలయాల్లో లభిస్తుంది అన్నారు. ముదినేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎస్. వీరభద్రరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో జరిగే మోసాల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయులు కే. వెంకట సుబ్బారావు, ఎంపీడీవో కార్యాలయ,సుబ్బా రావు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ పై దృష్టి పెట్టాలి




ప్రభాతవార్త నరసాపురం :డిసెంబర్ నెల 14వ తారీకు న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని , కక్షిదారులకు సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నర్సాపురం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) జి. గంగ రాజు గారు ఈ రోజు మధ్యాహ్నం తమ కోర్ట్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నారు. రాజీ చేయదానికి వీలుపడే కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునని, లోక్ అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలని, ఇప్పటికే గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్స్ ద్వారా లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. గతంలో కంటే ఎక్కువ కేసులు రాబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయవలసినదిగా పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్ . వరలక్ష్మి, అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్, నర్సాపురం, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, పాలకొల్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ , ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఎస్. రాంబాబు , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి హమీద్, నర్సాపురం టౌన్, రూరల్ , మొగల్తూరు, యలమంచిలి, స్టేషన్లు కు సంభందించిన పోలీస్ అధికారులు నర్సాపురం కోర్ట్ లైజన్ అధికారి ఉదయ భాస్కర్ రావు ఆయా పోలీస్ స్టేషన్ ల కోర్ట్ ప్రతినిధులుపాల్గొన్నారు.

## వై ఎన్ కళాశాల లో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు




ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల గ్రంథాలయ విభాగ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నేడు ఘనంగా ముగించారు. ఈ వారంలో 'సాధారణ జ్ఞానం' అనే అంశం పై పరీక్ష మరియు క్విజ్ వంటి పోటీలను పట్టణం లోని టైలర్,శ్రీ వసిష్ట,కస్తుర్బా గాంధీ ,సన్ షైన్ ,మిషన్ హై స్కూల్ ,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠాశాలల కు చెందిన 30 మంది విద్యార్థిని ,విద్యార్థులు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి నేడు బహుమతులు అందజేశారు. బహుమతి ప్రధాన ఉత్సవం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు చేతులమీదుగా జరిగింది. బహుమతులు అందుకొన్న వారు ప్రథమ బహుమతి ఎస్ కె. అబిద్ ఫరహన్ అహ్మద్ సన్ షైన్ స్కూల్ 10 వతరగతి , రెండవ బహుమతి సి. హెచ్. చక్రధర్ శర్మ ఎం పి ఎల్.స్కూల్ (టైలర్ పేట) 9 వ తరగతి ,మూడవ బహుమతి కె.మోక్షిట్ వర్మ శ్రీ వసిష్టస్కూల్ 10 వ తరగతి, కన్సోలేసన్ బహుమతి ఆర్.సుదర్శిని జోయ్. కె జి హెచ్ .స్కూల్ 9 వ తరగతి. ఈ సందర్భం గా డాక్టర్ కనకారావు మాట్లాడుతూ 'ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటి తత్వం వెలికితీయడం తో పాటు వారి లో ఉన్న నైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించు కోవచ్చని' తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల డీన్ డాక్టర్ జి .శ్రీ రామకృష్ణ .తెలుగు అధ్యాపకులు ఎస్. యకోబ్,భూగోళ శాస్త్ర అధ్యాపకులు బి ఎన్. ఎస్ వి.ప్రసాద్, కెమిస్ట్రీ శ్రీనివాస్ కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు .వై .వి. రామారావు, గ్రంథాలయ అధికారి జి.కోటయ్య, సహాయ గ్రంథాలయ అధికారిణి శ్రీమతి జి.విజయలక్ష్మి , ఆయా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




నరసాపురం శాఖా గ్రంధాలయంలో జరిగిన పలు పోటీల్లో బహుమతులు అందుకున్న సవరం హెూత్రి చందన. ప్రభాతవార్త

## సౌరవిద్యుత్ తో నగదు ఆదా:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం నవంబర్ 20 ప్రభాతవార్త :సౌర విద్యుత్ ఏర్పాటుతో ఎంతో నగదు ఆధా అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. భీమవరం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కె.సూర్యనారాయణ రాజు ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ విద్యుత్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంలో వినియోగదారుడు కె.సూర్యనారాయణ రాజుతో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వాడకం వలన మీకు ఉపయోగం ఉందా, ఏర్పాటు చేయక ముందు ఇప్పుడు విద్యుత్ బిల్లులో వ్యత్యాసం ఉందా అని పలు ప్రశ్నలను అడిగారు. గతంలో విద్యుత్ బిల్లు ఎక్కువగా వచ్చేదని, సౌర విద్యుత్ వాడకం వలన మాకు విద్యుత్ వాడకం తగ్గటమే కాకుండా, బిల్లు ఖర్చు కూడా బాగా తగ్గిందని వినియోగదారుడు చెప్పడంతో జాయింట్ కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సౌర విద్యుత్తు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి సౌర విద్యుత్ వాడకం పెరిగేలా ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

## ఆయుధ కర్మాగారం ఏర్పాటు ద్వారా మెట్ట ప్రాంతానికి ఉపాధి అవకాశాలు



టీ నర్సాపురం నవంబర్ 20 ప్రభాతవార్త :పోలవరం నియోజకవర్గం పరిధిలోని జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు ఎంపీ మహేష్ కుమార్ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు జయవరపుశ్రీరామ మూర్తి శీలం వెంకటేశ్వరరావు మండ లపార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణలు అన్నారు. బుధవారం టీ.నరసాపురంలోని విజయలక్ష్మి థియేటర్ వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జీలుగుమిల్లిలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉన్న యువతకు 3000 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలుందన్నారు..

# గోగులమ్మ ఆలయానికి శంఖుస్థాపన



అత్తిలి – నవంబర్ 20 ( ప్రభాత వార్త ): అత్తిలి శివారు గోగులమ్మ పేట లో నూతనంగా నిర్మించే గోగులమ్మ అమ్మవారి ఆలయానికి దాసరి శ్రీనివాస్ దంపతులు శంఖుస్థాపన చేసారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ ల , బోడపాటి సూర్యచంద్రరావు , దాసరి నాగరాజు, బుదంపాటి వెంకట రమణ , ఇంటి శ్రీనివాస్ , పుప్పాల అర్జునరావు, దాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 28 న ఏపీజేయూ ఆత్మీయ సమ్మేళనం

## - జిల్లా నూతన కార్యవర్గం ప్రకటన - ఏపిజేయూ జిల్లా అధ్యక్షుడు భగవాన్



**నరసాపురం ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపిజేయూ) ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 28 వ తేదీన నిర్వహిస్తున్నామని ఏపిజేయూ జిల్లా అధ్యక్షుడు, వశిష్ట ప్రగతి ఎడిటర్ బొడ్డు కృష్ణ భగవాన్ అన్నారు. బుధవారం నరసాపురం అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భగవాన్ మాట్లాడారు. ఏపిజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కాకుమాను వెంకట వేణు, గాదిశెట్టి శేఖర్ బాబులు నరసాపురం అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో కార్తీకమాసం సందర్భంగా 28 వ తేదీ గురువారం నిర్వహిస్తున్న ఏపిజేయూ ఆత్మీయ సమ్మేళన వన సమారాధన కార్యక్రమంలో ఏపిజేయూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తారన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఏపిజేయూ సంఘాలు పటిష్టంగా ఉన్నాయని, విభజన జరిగిన జిల్లాల్లో ఏపిజేయూ నూతన కార్యవర్గాల నియామకాలు జరుగుతున్నాయన్నారు. జర్నలిస్టులు సమస్యలను ప్రభుత్వం, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ఏపిజేయూ సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రభుత్వ సలహాదారుడు, శాసనమండలి మాజీ చైర్మన్ యం.ఏ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, జనసేన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్నా), బిజెపి ఇంచార్జి మేకల సతీష్ లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడతారన్నారు. ఏపిజేయూ ఆహ్వాన కమిటీ నిర్వాహకులు, విశ్వంటుడే ఎడిటర్ కేవీబీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపిజేయూ రాష్ట్ర కార్యవర్గం ఆమోదం మేరకు ఏపీజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధార్థ, వేణు, శేఖర్ బాబు, ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు కృష్ణ భగవాన్ సూచనలు మేరకు నర్సాపురం ప్రాంతంలో ఏపిజెయూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎడిటర్స్, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ఏపిజేయూ సంస్థ పని చేస్తుందన్నారు. ఆర్.ఎన్. ఐ, ఏపిటెల్, ఈ ఫైలింగ్, న్యూస్ పేపర్ టైటిల్ నమోదు ప్రక్రియ తదితర వాటిపై ఏపిజేయూ రాష్ట్ర నాయకులు అవగాహన కల్పిస్తారని అన్నారు. మిగతా యూనియన్ లను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో జర్నలిస్టులు, ఎడిటర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఏపిజేయూ ఆహ్వాన కమిటీ సభ్యులు, జై ఆంధ్రా సమాచార హక్కు సంఘం అధ్యక్షులు బిహెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ ఈ నెల 28 వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఆత్మీయ సమ్మేళన వన సమారాధన కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టు, ఎడిటర్స్ అందరూ హాజరవ్వాలని కోరారు. మనమందరం ఐక్యం ఉంది మన హక్కులను సాధించాలని కోరారు. సమావేశంలో ఏపిజేయూ సభ్యులు కేశిరెడ్డి మాణిక్య తేజారావు, సమయమంతుల సర్వేశ్వరరావు, కే శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# 'దేవకీ నందన వాసుదేవ' ప్రీ రిలీజ్ ఈవెంట్



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్‌మూవీ దేవకి నందన వాసుదేవతో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. ముందుగా జయదేవ్ గురించి ఒక మాట చెప్పాలి. ఆయనకి సినిమా గురించి తెలియదు అని చెప్పారు. నిజంగా ఆయనకి సినిమా గురించి తెలియదు కానీ వేల కుటుంబాలకి అన్నం పెట్టడం తెలుసు. ఆంధ్రప్రదేశ్ గురించి పార్లమెంట్‌లో గొంతు వినిపించడం తెలుసు. అనుభవిస్తున్న కొన్ని ఫలితాల్లో ప్రధాన పాత్ర జయదేవ్‌దే. సొసైటీకి ఆయనకి తెలిసిందే కావాలి. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అశోక్ తన ఫస్ట్ సినిమా హీరోతో యాక్టర్‌గా మంచి మార్కులు తెచ్చుకున్నాడు. సెకండ్ సినిమాకి ఇలా స్ట్రాంగ్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సబ్జెక్ట్ చేయడం రిస్క్. కాకపోతే తన కటౌట్ కమర్షియల్ హీరోకి కరెక్ట్‌గా సెట్ అవుతుంది. తను కచ్చితంగా కమర్షియల్ హీరోగా సక్సెస్ అవుతాడు. ఇదే హానెస్టీ మేకింగ్‌లో ఉంటే ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు. ట్రైలర్ చూస్తున్నప్పుడు బోయపాటి రిఫరెన్స్ కనిపిస్తుంది. ఇంత మంచి స్క్రిప్ట్ ఇచ్చిన ప్రశాంత్‌కి థాంక్యూ. హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా వచ్చిన అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, ప్రొడ్యూసర్ బాలా చాలా కష్టపడి ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి ఈ స్థాయికి వచ్చారు. సినిమా చేద్దామని అన్నారు. ముందు వద్దని చెప్పాను. అయితే ఆయన చాలా ప్యాషన్‌తో ఉన్నారు. సరే అని అర్జున్‌ని కలిసాం. ఆయన ఈ కథని ఓన్ చేసుకున్నారు. నేను రాసిన కథల్లో ఇది మాస్ ఎంటర్టైనర్ అన్నారు. గల్లా జయదేవ్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఏడాదిన్నరగా అశోక్ ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. అన్ని చాలెంజెస్‌ని ఎదుర్కొని ఫైనల్‌గా ప్రోడక్ట్‌ని ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల, ప్రొడ్యూసర్ బాలా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ అందరూ కలిసికట్టుగా ఈ సినిమాకి పనిచేశారు అన్నారు. హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా కోసం ఎక్సయిటెడ్‌గా ఎదురు చూస్తున్నాను. ఈ కమర్షియల్ డివైన్ థ్రిల్లర్లో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. స్టోరీని ఎలివేట్ చేయడానికి భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్‌ని కంపోజ్ చేశారు. ఇలాంటి ఒక బ్యూటిఫుల్ టీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా ఉందిఅన్నారు. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మహేష్ బాబు, బాలకృష్ణ ఒక దర్శకుడిని నమ్మితే వాళ్లకి ఇచ్చే విలువ అంత ఇంత కాదు. అలాగే మా హీరో అశోక్ కూడా డైరెక్టర్‌కి అంతే విలువ ఇచ్చిన యాక్టర్. కలిసికట్టుగా పని చేశాము. అందుకే ఇంత అద్భుతమైన అవుట్ పుట్ వచ్చింది. ఈ సినిమాసాయి మాధవ్ బుర్ర దేవుడంటే సాయం అనే డైలాగ్ రాశారు.

# 'కేశవ చంద్ర రమావత్' ప్రీ రిలీజ్

రాకింగ్ రాకేష్ కథా నాయకుడిగా నటిస్తున్న మూవీ కేశవ చంద్ర రమావత్ (కెసిఆర్), గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈమూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. కేశవ చంద్ర రమావత్ ఈ నెల 22న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ, నాకు సినిమాలతో పరిచయం తక్కువ. సినిమా వేడుకలకి వెళ్ళడం అరుదు. రాకేశ్ గురించి తెలుసుకున్న తర్వాత వేడుకకు రావాలనిపించింది. రాకేశ్‌కి ఆశీర్వదించడం కోసం ఈ వేడుకకు వచ్చాను. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టి ఒకొక్క మెట్టు ఎదుగుతూ రాకింగ్ రాకేశ్‌గా పేరు తెచ్చుకోవడం చాలా సంతోషం. జబర్దస్త్‌తో తెలుగు ప్రేక్షకులందరి ప్రేమని పొందాడు. రాకేశ్, కేసీఆర్ స్ఫూర్తితో అద్భుతమైన సినిమా తీయడం చాలా సంతోషం. కేసీఆర్ అంటే ఒక చరిత్ర. రాష్ట్రం సాధించడమే కాదు రాష్ట్రాన్ని పదేళ్ల అద్భుతమైన ప్రగతి పథంలో నడిపిన నాయకుడు కేసీఆర్. వారి కృషిని పోరాటాన్ని ప్రజలకు చూపించే ప్రయత్నం రాకేశ్ చేశాడు. జనరల్‌గా పవర్‌లో వుండే పార్టీకి సినిమా తీస్తారు. కానీ అధికారంలో లేకపోయినా సినిమా తీయడం రాకేశ్‌లోని నిజమైన ప్రేమ, ధైర్యం. అందరూ ఈ సినిమా చూసి రాకేశ్‌ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ వేడుక ఒక దూంధాంలా వుంది. రాకేశ్ సుజాత శ్రమించి తీశారు కనుక ఈ సినిమా జబర్దస్త్, జోర్దార్ లా వుంటుంది. తమ్ముడు ఒకొక్కమెట్టు ఎదుగుతూవచ్చాడు. రాకేశ్ జీవితంలో స్కిట్స్ వున్నాయి. ఇకపై హిట్స్ వుండాలని కోరుకుంటున్నాను. చాలా పాషన్‌తో ఈ సినిమా తీశాడు. ఒక తపస్సులా సినిమా తీశాడు. తన నిజాయితీని ప్రేక్షకులు గుర్తిస్తారని నమ్ముతున్నాను. తెలంగాణ మట్టి నుంచి పుట్టిన కథ ఇది. తప్పకుండా అందరినీ అలరిస్తుందని కోరుకుంటున్నాను అన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, ఈ వేడుక చూస్తుంటే చాలా రోజుల తర్వాత మమ్మల్ని మేము చూస్తున్నట్లు వుంది. అందరినీ చూస్తుంటే మళ్ళీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుతున్నట్లుగా వుంది. అంత సంతోషాన్ని కలిగించిన తమ్ముడు రాకేశ్‌కి అభినందనలు. రాకేశ్ చాలా ధైర్యం చేసి ఈ సినిమా చేశాడు. నచ్చిన నాయకుడిని వెదుకుంటు నగరానికి వచ్చిన యువకుడి కథ ఇది. ఈ ప్రయత్నం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ, రాకేష్ నాకు జబర్దస్త్‌లో పరిచయమయ్యాడు. అప్పటి నుంచి అమ్మ అమ్మ అంటూ చిన్న పిల్లల్లాగా నా చుట్టూ తిరుగుతుంటాడు. నా బిడ్డ రాకేష్ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. కెసిఆర్ అంటే మా రాకేష్‌కి చాలా ఇష్టం. ఆయన పేరుతో ఈరోజు సినిమా తీయడంతోపాటు తెలంగాణపై తనకున్న ప్రేమని ఈ సినిమాలో చూపిస్తున్నాడు. తెలుగు ప్రేక్షకులంతా ఈ సినిమాని పెద్ద విజయం చేయాలని కోరుకుంటున్నాను.బలగం సినిమాలనే ఈ సినిమా కూడా.



# 22న 'సినిమా పిచ్చోడు'

ఎన్నేటి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై వస్తోన్న సినిమాసినిమా పిచ్చోడు. కుమార్ స్వామి,సావిత్రీకృష్ణ, కిట్టయ్య ప్రధాన పాత్రల్లో నటించి కుమార్ స్వామి దర్శకుడిగా కూడా పరిచయం అవుతున్నారు.సంధ్య వెంకట్ ఈ సినిమాను నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సినిమా పిచ్చోడు ఈ నెల 22న థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్‌అవుతోంది. ఒక మంచి ఎమో షనల్ కామెడీ సినిమా అని టీం తెలియజేసారు. అంద రు ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా అన్నారు. ఇటీవల విడుదల అయిన ట్రైలర్ నుంచి విశేష స్పందన లభించింది.సినిమా కూడా అదే తరహాలోనే ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఇందులో ఒక విశేషమైన పాట గీతా మాధురి కూడా పాడారని చెప్పారు. అన్ని పాటలు వినసొంపుగా ఉంటాయని తెలియజేశారు.



# డిసెంబరు 20న 'బచ్చల మల్లి'

అల్లరి నరేష్ యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్ టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా, బచ్చల మల్లి డిసెంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. క్రిస్మస్, న్యూఇయర్ సెలవుల బెనిఫిట్ వుంటుంది కాబట్టి సినిమా థియేటర్లలోకి రావడానికి ఇది పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్ నరేష్ రగ్గడ్ న్యూ లుక్‌లో అందరిదృష్టిని ఆకర్షించింది. చెదిరిన జుట్టు, గుబురు గడ్డంతో, సిగరెట్ తాగుతూ నరేష్ ఇంటెన్స్ అవతార్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ గ్లింప్స్, ఫస్ట్ గ్లింప్స్‌కి అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. ఒక నెలలో సినిమా ప్రేక్షకులు ముందు వస్తుండటంతో మేకర్స్ నెక్స్ ప్రమోషనల్ యాక్టివిటీస్‌ని ప్రారంభిస్తారు. అమృత అయ్యర్ కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎమ్ నాథన్ డీవోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, మాటలు సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, అడిషినల్ స్క్రీన్‌ప్లే విశ్వ నేత్ర అందించారు. తారాగణం: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, మాటలు, దర్శకత్వం: సుబ్బు మంగదేవి, నిర్మాతలు రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్ స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు అడిషినల్ స్క్రీన్ ప్లే: విశ్వనేత్ర, సంగీతం విశాల్ చంద్రశేఖర్ డీవోపీ రిచర్డ్ లీ నాథన్ ఎడిటింగ్: ఛోటా కె ప్రసాద్ ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి. పీఆర్వో: వంశీ శేఖర్. మార్కెటింగ్ ఫస్ట్ షో



# 'మిస్టర్ ఇడియట్' లిరికల్ సాంగ్

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా మిస్టర్ ఇడియట్. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్ టైన్‌మెంట్స్ ఎల్ఎల్ పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. వర్సటైల్ యాక్టర్ శివాజీ చేతుల మీదుగా మిస్టర్ ఇడియట్ సినిమా నుంచి వస్సాహి వస్సాహి.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. వస్సాహి వస్సాహి.. సాంగ్ బ్యూటిఫుల్ కంపోజిషన్‌తో, కలర్ ఫుల్ పిక్చరైజేషన్‌తో ఆకట్టుకుందని శివాజీ అప్రిషియేట్ చేశారు. ఇంతవరకు సంస్కృత భాషలో ఏ పాట రాలేదు, ఇది ఫస్ట్ సాంగ్ అని శివాజీ ప్రశంసించారు. హీరో మాధవ్ తో పాటు ఎంట్రైర్ మూవీ టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. వస్సాహి వస్సాహి.. పాటను అనూప్‌రూబెన్స్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా లెజెండరీ లిరిక్ రైటర్ శివశక్తి దత్తా సాహిత్యాన్ని అందించారు. సింగర్ శ్రీరామ చంద్ర ఎనర్జిటిక్‌గా పాడారు. సౌందర్య సార, మకరంద దార, శృంగార పారవరా, సౌవర్ణ ప్రతిమ, లావణ్య గరిమ,చతురస్య చాతుర్య మహిమ కింతుపరంతు విరంచ్య విరచితం కిమిదం, ఇదంకిం తమాషా..వస్సాహి వస్సాహి అంటూ సంస్కృత సాహిత్యంతో ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు.. మాధవ్, సిమ్రాన్ శర్మ, జయప్రకాష్, ఆచంట మహేశ్, అజయ్ ఘోష్, శ్రీకాంత్ అయ్యంగార్, కాశీ విశ్వనాథ్, హిమజ, తదితరులు టెక్నికల్ టీమ్..డైలాగ్స్ శ్యామ్, వంశీ, కూచిపూడి బ్రదర్స్, సంగీతం అనూప్ రూబెన్స్, లిరిక్స్ శివశక్తి దత్తా, భాస్కరభట్ల, కాసర్ల శ్యామ్, కొరియోగ్రఫీ: భాను, జిత్తు, వెంకట్, పృథ్వీ, స్టంట్స్ రాజేశ్ లంక, సినిమాటోగ్రఫీ రామ్ రెడ్డి ఆర్ట్ కిరణ్ కుమార్ మన్నె ఎడిటింగ్: విప్లవ్ నైషధం పీఆర్వో: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).






# అందరికీ నచ్చే మూవీ 'మెకానిక్ రాకీ'

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మెకానిక్ రాకీ. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఫస్ట్ గేర్, ట్రైలర్స్, సాంగ్స్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నవంబర్ 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మెకానిక్ రాకీ కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?** గత నాలుగైదు ఏళ్ళుగా జరుగుతున్న ఒక బర్నింగ్ పాయింట్‌ని ఈ సినిమాలో టచ్ చేశాం. అది అసలు ఇంతకాలం ఈ పాయింట్ ఎవరు ఎందుకు టచ్ చేయలేదనిపిస్తుంది. గ్యాంగ్స్ అఫ్ గోదావరి, ఈ సినిమా రెండు ఒకే సమయంలో చేశాను. ఆ సినిమా చేస్తున్నప్పుడు ఒక చిన్న భయం ఉండేది. ఈ సినిమాలో మేము చెబుతున్న పాయింట్ తో ఇంకేదైనా సినిమా వస్తుందా అని ఒక చిన్న టెన్షన్ ఉండేది. కచ్చితంగా మెకానిక్ రాకీలో ఆ ఎలిమెంట్‌కి ఆడియన్స్ సర్ ప్రైజ్ అవుతారు. ఈ సినిమాలో మేము మెసేజ్ ఇవ్వడం లేదు. అయితే కావాల్సిన వారు అందులో నుంచి మెసేజ్ ని తీసుకోవచ్చు.మెకానిక్ రాకీ సినిమా చాలా ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. సెకండ్ హాఫ్ కి వచ్చేసరికి అడ్రినలిన్ రష్ ఉంటుంది. ఫస్ట్ హాఫ్‌కి సెకండ్ హాఫ్ కి జోనర్ మారుతుంది. సెకండ్ హాఫ్ మొదలైన పది నిమిషాల తర్వాత హై స్టార్ట్ అయిపోతుంది. ఫోన్ వస్తే కట్ చేసి జేబులో పెట్టుకునేంత మేటర్ వుంది. మేము ట్రైలర్‌లో కథని పెద్దగా రివిల్ చేయలేదు. సినిమాలో చాలా కథ వుంది. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.

**కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడితో వర్క్ చేయడం గురించి?** రవితేజ చాలా స్మార్ట్ డైరెక్టర్. తను ఈ కథని తీయగలుగుతాడని బలంగా నమ్మాను. అద్భుతంగా తీశాడు. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఫస్ట్ డైరెక్టర్, రైటింగ్‌ని మెచ్చుకుంటారు.

**జేక్స్ బిజోయ్ మ్యూజిక్ గురించి?** నేను ఇప్పుడే సినిమా చూసి వస్తున్నాను. బీజీఎం చింపేశాడు. మ్యూజిక్ అదిరిపోతుంది. పాటలన్నీ చాలా ఎంజాయ్ చేస్తారు.



హీరో విశ్వక్ సేన్

**ఈ సినిమా గురించి ఒక్క మాటలో చెప్పాలంటే?** ఇది అన్ ప్రిడిక్టబుల్ మూవీ. ఊహించని విధంగా వుంటుంది.

**మీనాక్షి, శ్రద్ధా గురించి చెప్పండి?** సినిమాలో నేను, మీనాక్షి, శ్రద్ధా, నరేష్, రఘు, సునీల్, అన్నీ పాత్రలు ఈక్వెల్ ఇంపార్టెన్స్‌తో ఉంటాయి. ఇది కేవలం హీరో డ్రివెన్ ఫిలిం కాదు. స్క్రీన్ ప్లే రేటింగ్‌కి చాలా మంచి పేరు వస్తుంది. సునీల్ నరేష్‌తో ఒక మెమరబుల్ మూవీ చేయాలని ఎప్పటినుంచో వుండేది. అది ఈ సినిమాతో కుదిరింది. సునీల్, రఘు యాంటీ హీరో రోల్స్ చేస్తున్నారు.

**నిర్మాత గురించి?** రామ్ తాళ్లూరి చాలా ఓపికగా ఈ సినిమా చేశారు. గ్యాంగ్స్ అఫ్ గోదావరితో పాటుగా ఈ సినిమా చేశాను. మధ్యలో చాలా వెయిటింగ్ పిరియడ్ వచ్చింది. ఈ ప్రాసెస్‌లో నాకు చాలా సపోర్ట్ చేశారు. ఆయన ఓపిక కారణంగానే ఇంత మంచి ప్రాడక్ట్ వచ్చింది.

**మంచి క్వశ్చన్ కొట్టు.. గోల్డ్ కాయిన్ పట్టు ఈ ఐడియా ఎలా వచ్చింది?** రెగ్యులర్‌గా కాకుండా కాస్త ప్యాట్రన్ బ్రేక్ చేయాలనిపించింది. పార్టీలోనే ప్రెస్ మీట్ చేసుకుంటున్నాం కదా అందరం ఒక టేబుల్ దగ్గర కూర్చుని జోవియల్‌గా మాట్లాడాలనిపించింది. అలా మాట్లాడినప్పుడు మంచి క్వశ్చన్‌కి గోల్డ్ కాయిన్ ఇవ్వాలనే ఆలోచన వచ్చింది. మంచి క్వశ్చన్ ఏమిటనేది నాకూ తెలీదు. (నవ్వుతూ). ఐడియా నాకు వచ్చింది. మిగిలింది మీరు ముందుకు తీసుకువెళ్ళాలి.(నవ్వుతూ)

**కొత్త సినిమాల గురించి?** లైలా 60పర్సెంట్ కంప్లీట్ అయ్యింది. సుధాకర్, అనుదీప్ సినిమాలు ప్యారల్లల్‌గా జరుగుతాయి. కల్ట్‌మార్చ్‌లోమొదలు పెడతాం. ఏమైయింది నగరానికి 2 రైటింగ్ జరుగుతోంది.

స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది.

# 'రాజు వెడ్స్ రాంబాయి' టైటిల్ గ్లింప్స్

వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మాతలుగా సాయిలు కంపాటి దర్శకత్వంలో డోలాము సబా ల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్స్ టేల్స్ మూవీ టైటిల్ రాజు వెడ్స్ రాంబాయి టైటిల్ గ్లింప్స్ లాంచ్, ఫిబ్రవరి 14, 2025న థియేట్రికల్ రిలీజ్ నీది నాది ఒకే కథ, విరాట పర్వం వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు వేణు ఉడుగుల నిర్మాతగా మారి తన తొలి నిర్మాణ సంస్థను అనౌన్స్ చేశారు, రాహుల్ మోపిదేవితో కలిసి డోలాము సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్స్ టేల్స్ బ్యానర్‌పై సినిమాని నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రానికి మేకర్స్ రాజు వెడ్స్ రాంబాయి అనే ఆసక్తికరమైన టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఖమ్మం, వరంగల్ బోర్డర్ నేపథ్యంలో సాగే ఈ సినిమా యధార్థ కథ ఆధారంగా తెరకెక్కింది. నిజ జీవిత సంఘటనల ఆధారంగారూపొందించబడిన మూవీస్ ఎల్లప్పుడూ ప్రేక్షకులలో ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తిస్తాయి. రాజు వెడ్స్ రాంబాయి శాశ్వతమైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉంది. టైటిల్ పోస్టర్‌లో హీరో డ్రమ్ వాయిస్తూ వుండగా అతని పక్కన తన ప్రేమికురాలిని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ గ్లింప్స్ అమ్మాయి ఈ డ్రమ్మర్‌తో ప్రేమలో పడిన యెనగంటి రాంబాయిగా తనను తాను పరిచయం చేసింది. అతను డ్రమ్స్ వాయించే విధానాన్ని ఆమె ఇష్టపడుతుంది. యెల్లందు లోని బొగ్గు గనుల వంటి గ్రామంలో తన ప్రేమకథ పాపులర్ అని ఆమె చెబుతుంది. ఆమె తమ ప్రేమకథను తీన్‌మార్, దో మార్, నాగిని చెప్పడం ఆసక్తికరంగా వుంది. టైటిల్ గ్లింప్స్ లాంచ్ ప్రెస్ మీట్‌లో నిర్మాత వేణు ఊడుగుల మాట్లాడుతూ, సాయిలు నాతో మూడేళ్లుగా ట్రావెల్ చేస్తున్నాడు. ఒకరోజు వాళ్ళ ప్రాంతంలో జరిగిన ఒక ట్రూ ఇన్సిడెంట్‌ని బేస్ చేసుకుని ఒక కథ రాశానని చెప్పాడు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, ఇది రియల్ ఇన్సిడెంట్ బేస్డ్ కథ. పాత్రలన్నీ చాలా సహజంగా వుంటాయి. ఇద్దరం కలసి ప్రొడ్యూస్ చేసి థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. సినిమా తప్పకుండా అందరినీ గొప్పగా అలరిస్తుంది అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, థియేటర్స్‌కి సత్తా వున్న కథని తీసుకెళ్దామని అనుకున్నాం, అందులో మేము చేస్తున్న మొదటి ప్రయత్నం రాజు వెడ్స్ రాంబాయి. ఈ కథ విన్నప్పుడే థియేటర్స్ సినిమా అనుకున్నాం అన్నారు.



# ఈ నీళ్లతో అందం, ఆరోగ్యం!



విటమిన్లు, ఖనిజలవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఇతర ఆరోగ్యకరమైన పోషకాలెన్నో బెండకాయ నీళ్లలో పుష్కలంగా ఉన్నాయి. చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించే, మెనోపాజ్ తర్వాత వచ్చే ఎముకల బలహీనతను తగ్గించే, హృద్రోగాన్ని దరికిరానివ్వని ఈ నీళ్ల గురించి తెలుసుకుందాం.

ఎ, సి, కె విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం ఇతర ఖనిజలవణాలు బెండకాయ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో పొందొచ్చు. అయితే దీన్ని ఆహారంలో తీసుకోవడానికి ఇష్టపడనివారు ఈ ప్రయోజనాల కోసం దూరమైనట్లే. అలాకాకుండా. ఉండాలంటే ఈ వంటకానికి ప్రత్యామ్నాయంగా కప్పునీటిలో గుప్పెడు బెండకాయ ముక్కలను రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే వడకట్టి ఆ నీటిని తీసుకుంటే చాలు. అందం, ఆరోగ్యం మన సొంతమవుతుందంటున్నారు నిపుణులు.

**ఆరోగ్యపరిరక్షణలో.....** బెండకాయ ముక్కల నీటిలో విటమిన్, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖంలో వృద్ధాప్యఛాయలను త్వరగా దరికిరానివ్వవు. చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతాం. ఈ నీటిలో ఫ్లేవనాయిడ్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఇందులోని పీచు త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. అలాగే ఎక్కువగా ఆహారాన్ని తీసుకోకుండా పొట్ట నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. ఈ నీళ్లు జీర్ణక్రియ మెరుగ్గా జరిగేలా చేసి మలబద్ధకాని నివారిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గించడంలోనూ ఈ నీళ్లు సహాయపడతాయి. దీనివల్ల అధికబరువు సమస్య రాదు. అంతేకాదు, ఇందులోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. దీనితో హృద్రోగ సమస్యలకు గురి అయ్యారు. ఈ నీటిలోని ఖనిజలవణాలు కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. మెనోపాజ్ తర్వాత వచ్చే ఎముకల బలహీనతను తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే ఇందులోని విటమిన్లు రోగనిరోధక వ్యవస్థను పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి తరచుగా జలుబు, జ్వరం సహా ఇతర ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడేందుకు అవసరమైన రక్షణ కల్పిస్తుంది. దీనితోపాటు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో. క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలూ ఇందులో మెండుగా ఉన్నాయి.

# సేవాకార్యక్రమాలకు కోట్లు ఖర్చు చేస్తూ..

మనదేశ సంపన్నుల జాబితాలో మహిళల సంఖ్య ఎక్కువ అయితే, సంపాదనతో పాటు సేవలోనూ మీకు తామే సాటి అనిపించుకునే వారు కొందరే. వారిలో సుస్మితా బాగ్చి ఒకరు. ప్రముఖ ఐటీ సంస్థ మైండ్ ట్రీ కోఫౌండర్ సుబ్రతో బాగ్చీ సతీమణి ఆమె. విద్య, వైద్య కార్యక్రమాలకోసం వందల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ... ఎడెల్గివ్‌హురూన్ ఇండియా ఫిలాంత్రఫీ జాబితా 2024లో చోటు దక్కించుకున్నారు.



సుస్మిత

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనుకునే మనస్తత్వం సుస్మితది. ఆమెకు సుబ్రతో బాగ్చితో 19 ఏళ్లకే పెళ్లయ్యింది. అప్పటికి ఆయన విప్రోలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా ఈ దంపతులు కొన్నాళ్లు యూఎస్‌లో ఉన్నారు. ఆ సమయంలో వీరు కొందరు ధనవంతులు అజ్ఞాతంలో ఉంటే భూరి విరాళాలు ఇవ్వడం చూసి ఆశ్చర్యపోయారు. ముఖ్యంగా స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్, యేల్ నిధుల్లో ఇలాంటివి ఎక్కువ. ఇవి ఎన్నో గొప్ప పరిశోధనలకు దారితీస్తాయని అర్థం చేసుకున్నాం. ఆ స్ఫూర్తితో మేమూ స్థానిక పాఠశాలల్లో బోధించడం, విరాళాల సేకరణ, రోగులకు, వృద్ధులకు చేయూతనివ్వడం ప్రారంభించాం అంటారామె.

**అది మొదలు..** ఇండియాకు తిరిగొచ్చి సుబ్రతో మరికొందరితో కలిసి మైండ్ ట్రీ సంస్థను నెలకొల్పారు. అందులోనే సుస్మిత చేరారు. సంస్థలోకి వెళ్తుందని అర్థమయ్యాక తమ సంపాదనలో ఎక్కువ శాతం విద్య, వైద్యంపై ఖర్చు చేయాలని ముందే నిర్ణయించుకున్నారా దంపతులు. వాటిల్లో పార్థసారథి దంపతులతో కలిసి బెంగళూరులోని ఐఎస్సీకి 832 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం రూ.425 కోట్ల విరాళం అందించడం ఒకటి. అదికాకుండా 2023లో తమ వ్యక్తిగత సంపద నుంచి రూ.110 కోట్ల రూపాయలను వితరణ చేశారు. అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన బాగ్చి స్కూల్ ఆఫ్ హెల్కి రూ.55కోట్ల విరాళం ఇచ్చారు. ఒడిశాలో పేదల వైద్యం కోసం 750 పడకల క్యాన్సర్ ఆసుపత్రి పాలియేటివ్ కేర్ సెంటర్ నిర్మాణం కోసం సుమారు 500 కోట్లు అందించారు. 2500 మంది సిబ్బందికి ఉపాధి కల్పించనున్నారు. తాజాగా ఈ ఏడాది రూ. 178 కోట్ల హురూన్ ఇండియా జాబితాలో 9వ స్థానంలో నిలిచారు సుస్మిత 2016లో సంస్థ బాధ్యతల నుంచి విరమణ తీసుకున్నారు. తరవాత నాలుగు రోజులకే ఒడిశా ప్రభుత్వ పాఠశాలలు, ఏయిడెడ్ స్కూలు పరిస్థితులను మార్చే ప్రాజెక్టు మా స్కూల్ అభియాన్ వైస్ప్రర్సంగా బాధ్యతలు తీసుకున్నారు. పూర్తిస్థాయి విధులు నిర్వర్తిస్తున్నా.. ఒక్కరూపాయి జీతమూ తీసుకోవడం లేదామె.

**రచయిత్రిగా....** సుస్మిత కటక్లో పుట్టిపెరిగారు. తండ్రి హరిహర పాండా న్యాయవాది. తల్లి శకుంతల రచయిత్రి, సుస్మిత చదువంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగింది. తాతయ్య స్ఫూర్తితో లెక్కలపై ఇష్టం పెంచుకున్నాక పొలిటికల్ సైన్స్‌లో పిజి చేశారు. కొన్నాళ్లు ఢిల్లీ యూనివర్సిటీలో లెక్చరర్ పనిచేశారు. అమ్మానాన్నలిద్దరూ సాహిత్య ప్రియులు కావడంతో పుస్తకాలతో వారిల్లు లైబ్రరీని తలపించేదట. దానికితోడు చిన్నప్పటి నుంచే సుస్మిత... వాళ్లమ్మకు ఎడిటింగ్‌లో సాయం చేసేవారట. అవన్నీ తాను రచయిత్రిగా మారేందుకు సాయం చేశాయంటారామె. చిన్నప్పుడు ఐస్క్రీమ్ తింటూ పుస్తకాలు చదవడం అంటే ఎంతో ఇష్టం. పెద్దయ్యాక ఐస్క్రీమ్పు ఇష్టం కొంత పోయింది కానీ, పుస్తకాలపై ప్రేమ తగ్గలేదు అని చమత్కరిస్తారు. సుస్మిత 1982లో మొదటిసారి. తన తల్లి నడుపుతున్న సుచరిత మ్యాగజీన్ కోసం కథ రాశారట. తర్వాత 1990లో ఆమె రాసిన 'ఆకాశ జయంతి' కథకు సాహిత్య అకాడెమీ అవార్డు వచ్చింది. ఆపై ఆటిజం పిల్లలకోసం రాసిన దేబాశిషుని 2010లో పెంగ్విన్ చిల్డ్రన్ ఆఫ్ ఎ బెటర్ గాడ్గా ఆంగ్లంలోకి అనువదించింది. దీన్ని భారతీయ జ్ఞాన్పీఠ్ సంస్థ హిందీలో ప్రచురించింది. గత మూడు దశాబ్దాలుగా ఎనిమిది కథా సంకలనాలు, పది నవలలు ఒక ట్రావెలాగ్ని రాశారామె. వాటిల్లో చాలా కథలు ఒడియాతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భారతీయ భాషల్లో ప్రచురితమయ్యాయి:

**పిల్లలూ అదే మాట...** దంపతులుగా సుబ్రతో, సుస్మితలు ఒకేరకమైన ఆదర్శభావాలు, లక్ష్యలతో నడవడమే కాదు... పిల్లలు నీతి, నేహాలకూ ఆ విలువలు నేర్పించారు. తమ సంపదలో ఎక్కువ భాగం సేవాకార్యక్రమాలకు మళ్లించాలంటే పిల్లలతో పంచుకోగా... మీ భవిష్యత్తు అవసరాలకూ కొంత ఉంచుకుని మిగిలింది నచ్చినట్లు చెప్పమన్నారు.. ఇంతకంటే సంతోషం ఏ తల్లిదండ్రులకైనా ఏముంటుంది అంటారు సుస్మిత.

# ముత్యాల పిన్నుల సొగసు

ఫ్యాషన్ ఫ్యాషన్




ముత్యాల ముచ్చట చెప్పాలే కానీ... వీటి గురించి చారిత్రక కథలెన్నో. కృష్ణుడు వేసుకునే హారాల నుంచి క్లియోపాత్ర వినెగర్లో కరిగిన ముత్యం వరకూ వర్ణనలూ మరెన్నో. అందుకే... తరాలు మారిన ముత్యాల నగలంటే మగువలకు మక్కువపోలేదు. అలాగని వాటికే పరిమితం చేస్తే ఎలా అనుకున్నారో ఏమో డిజైనర్లు ముత్యాల యాక్సెసరీలనూ మార్కెట్లోకి తెచ్చారు. వాటికే కొత్త హంగులద్ది యువతరాన్ని ఆకట్టుకుంటున్నారు. అలాంటివే ఈ హెయిర్ పిన్నులు కూడా. సంప్రదాయ ఆధునిక కేశాలంకరణకూ ప్రత్యేక ఆకర్షణ తెచ్చేలా సింగిల్ పెరల్ సిద్ధం చేస్తున్నారు. వీటిని ఎంచుకుని సింగిల్‌గా ఒక్కటే పెద్ద ముత్యపు పిన్ని పెట్టుకోవచ్చు. లేదా ఆరోహణ, అవరోహణ శిక్షణలో అంతకు మించీ వాడుకోవచ్చు. పండగైనా, పెళ్లైనా...ఇవి మీకు కొత్తదనాన్ని తెచ్చిపెడతాయి. మరి ఆ డిజైన్లను మీరూ చూస్తారా?
















# వినూత్నంగా చెప్పేస్తున్నారు



ఒక్కొక్కరిది ఒక్కో పంథా. తాజాగా లఖ్నవూలోని మహిళా బైకర్లు వినత్న రీతిలో సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. స్థానిక సంస్థ నిర్వహించిన 'ఆల్ విమెన్ బైక్ ర్యాలీ'లో సంప్రదాయ వస్త్రధారణలో అనేకమంది మహిళలు ఉన్నారు. చీరలు, సల్వార్లు ధరించి షాహీద్ పాత్ నుంచి రాణా ప్రతాప్ మార్గ్ వరకూ ప్లకార్డులతో, బైక్‌లు నడుపుతూ వెళ్లారు. అంతేకాదు, సశస్త్ర సీమ బల్ అనే కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లోని మహిళల యూనిఫామ్‌లు ధరించి ఇందులో పాల్గొనడం అందరి దృష్టినీ ఆకర్షించింది. వీరంతా కలిసి వ్యాక్సిన్, సర్వైకల్ క్యాన్సర్ గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బెస్ట్ యూనిఫామ్, బెస్ట్ డ్రెస్డ్ బైకర్, బెస్ట్ మెసేజ్ వంటి అనేక కేటగిరీల్లో అవార్డులు అందుకున్నారు కొందరు మగువలు. విషయానికి వినూత్నత తోడైతే అది అందరికీ చేరుతుంది. అలానే ఇప్పుడు ఈ ఆల్ విమెన్ ర్యాలీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## చెలి చిట్కా

గుమ్మడి గింజలను ఆముదపు దీపమున కాల్చి ముసిచేసి తమలపాకులతో మడిచి తినవలయును ఎక్కిళ్ళు తగ్గును.

# ఆ పెళ్లిళ్లు చెల్లవు!


వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** నా పరిస్థితి చెప్పుకోవడానికే సిగ్గుగా ఉంది. 19 ఏళ్ళనే ఇద్దరు భర్తలకు దూరం కావాల్సిన గుస్థితి ఏర్పడింది. నా తప్పు లేక పోయినా లోకం దృష్టిలో హీనంగా చూడబడుతున్నాను. అయిన వారు వారు కూడా హేలన చేస్తున్నారు. అయితేనేనేమీ కృంగి పోయి ఆత్మహత్య చేసుకోను ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని సమాజంలో నిలబడాలని కోరుకుంటున్నాను. అందుకు తగిన మార్గాల కోసం అన్వేషిస్తున్నాను. మాది మధ్య తరగతి కుటుంబం పల్లెటూరిలో ఉంటు పొలం పనులు చేసుకుంటు జీవిస్తున్నాము. మా తల్లి తండ్రులకు రెండు ఎకరాల పొలం ఉంది. రెండు ఆవులు, మూడు గోదెలు, 10 గొర్రెలు ఉన్నాయి. మా అమ్మ నాన్నకు ఇద్దరం ఆడపిల్లలం. మా అక్క నా కంటే ఐదేళ్ళు పెద్దది. ఆమెకు పదవతరగతి చదివేటప్పుడే పెళ్ళి చేశారు. ఆమె భర్త కూడ ఇంటర్ వరకు చదివి వ్యవసాయం చేసుకుంటున్నారు. నేను పదవ తరగతి పాసయ్యాను. ప్రక్క ఊరిలో జూనియర్ కాలేజీ ఉన్నప్పటికి మా అమ్మ, నాన్నలు చదివించలేదు. 16 ఏళ్ళ వయసులో మా అమ్మ తమ్ముడికి ఇచ్చి పెళ్ళి చేశారు. ఒక విధంగా చెప్పాలంటే బలవంతంగా గుడిలో తాలికట్టించి పెళ్ళి అనిపించారు. ఆయన నాకంటే 15 ఏళ్ళు పెద్దవాడుకావడం తో కలిసి కాపురం చేయడం ఇష్టం లేదు. దీనితో మరొక అబ్బాయికి దగ్గర అయ్యాను. అతను కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాడు. అయితే చూడటానికి బాగుంటాడు. దీనితో అతని పట్ల ఆకర్షణ కలిగింది. ఇంట్లో చెప్పకుండా అతనితో వెళ్ళి పోయాను. వారి తల్లిదండ్రులు బంధువుల సమక్షంలో నిరాడంబరంగా పెళ్ళి చేసుకున్నాను. అప్పటికి నా వయస్సు 17 సంవత్సరాల ఎనిమిది నెలలు. ఆయనతో దాదాపు రెండేళ్ళు కలిసి ఉన్నాను. అతను నాపట్ల ప్రేమతో ఉన్నప్పటికి అప్పుడప్పుడు తాగివచ్చి కొట్టి హింసించేవారు. ఇటీవలి కాలంలో అతను మరింత క్రూరంగా వ్యవహరిస్తున్నారు. సిగరెట్లతో కాల్చడం, కొరకడం లాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. 10 రోజుల క్రితం కిందపడేసి చేయి విరిచి వేశారు. దీనితో నా స్నేహితురాలి సాయంతో పోలీసులను ఆశ్రయించాను. వారు పెద్దగా పట్టించుకోలేదు. పదిరోజుల తరవాత రమ్మన్నారు. దీనితో మా బంధువుల ఇంటిలో తలదాచుకున్నాను. నేను విడాకులు తీసుకుని స్వంతగా బతకాలనుకుంటున్నాను. దీనికి తగిన మార్గం చూపండి.

– ఒక సోదరి, కడప.



**జవాబు :** మీ ఆవేదన అర్థం అయింది. మీ పరిస్థితి చూస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు ఉంది. మొదటి పెళ్ళి మీ పెద్దల తప్పు అయినప్పటికి, రెండవ పెళ్ళి చేసుకుని పొరపాటు చేశావు. అది గ్రహ పాటుగా మారింది. నిజానికి మైనరుగా ఉన్నప్పుడు జరిగినవి కాబట్టి రెండు పెళ్ళిళ్ళు చెల్లవు. అయితే మన సమా జంలో చట్టాల కంటే సెంటి మెంట్ల కే విలువ ఎక్కువ అందుకే ఎక్కువ శాతం మంది సర్దుకుని జీవించమని సలహా ఇస్తారు. చట్టాలను అమలు చేయాల్సిన కొందరు అధికారులు అదే చెపుతారు. మీరు సంప్రదించిన పోలీసు అధికారి అలాంటి వ్యక్తి అయి ఉండవచ్చు. లేదా ఇంకేమైనా ప్రలోభాలులేదా ఒత్తిళ్లకు లొంగి ఉండవచ్చు. కాబట్టి ఉన్నతాధికారులను కలిసి కేసు నమోదు అయ్యేలా చూడండి. కోర్టు ద్వారా ఈ పెళ్ళిళ్ళు చెల్లవని తీర్పు వచ్చేందుకు తగిన సాక్ష్యాధారాలు చూపండి. మైనరు అయిన నిన్ను పెళ్ళి చేసుకున్న లేక పెళ్ళి చేసిన వారికి శిక్షలు తప్పవు. కాబట్టి ముందుగానే అందరు రాజీకి వచ్చి తరువాత విముక్తి కలిగిస్తారు. అయితే మీరు ఒకసారి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకుంటే మంచిది మీలో కూడ కొన్ని మానసిక లోపాలు ఉన్నాయని నా భావన.

# వెజిటబుల్ నగ్గెట్స్



కావలసినపదార్థాలు : తురిమిన క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉడికించిన ఆలుగడ్డ: ఒకటి, ఉడికించిన స్వీట్‌కార్న్, పచ్చిబఠాణీ: టేబుల్ స్పూన్ చొప్పున, పనీర్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా: అర టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, బ్రెడ్‌క్రంబ్స్: ఒక కప్పు, కార్న్‌ఫ్లోర్, మైదా: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం తురుము, మెదిపిన ఆలూ, స్వీట్‌కార్న్, బఠాణీ, పనీర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో అర కప్పు బ్రెడ్‌క్రంబ్స్ కూడా వేసి ముద్దలా కలిపి పక్కనపెట్టాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, మైదా, కొద్దిగా ఉప్పు వేసి.. నీళ్లపోసి జారుగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచెయ్యాలి. ముందుగా కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని బుల్లెట్స్‌లా చేసుకుని ముందు మైదా మిశ్రమంలో, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో దొర్లించాలి. ఇలా చేసి పెట్టుకున్న వాటిని వేడి నూనెలో దోరగా కాల్చుకుంటే నగ్గెట్స్ సిద్ధం.

# అసహ్యం!

ఆధ్యాత్మికం

ఆధ్యాత్మిక బాటలో పయనించే వారి పద్ధతి వేరుగా ఉంటుంది. వారికి కష్టం, సుఖం అంటే తేడా తెలియదు. ఇంకా ఇష్టం. అయిష్టం అనేవి ఉండవు. అంతా ఒకటే కుక్కలు, ఇతర జంతువులు భుజించినవి తినేవాడు సాయి. గజానన్ మహారాజూ అంతే. యోగులందరు అలానే ప్రవర్తిస్తారు. అటువంటి వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. ఒక రోజు నడింపల్లి వీరయ్య తాత నడింపల్లి పొలిమేర వల్లకాటికి దారిలో ఒక చచ్చిన పాము కనపడింది. ఆ పామును ముక్కలు ముక్కలుగా చేశాడాయన. వల్లకాడులో మంట చల్లారిన ఒక చితి నిప్పుల్లో కాల్చి తిన్నాడు. ఆయనకు ఎట్టి జుగుస్సా లేదు. చూచే వారికి, వినే వారికి మాత్రమే జుగుస్స. అవధూత వెంకటాంబ, రావి చెరువులో చచ్చిన పింజరి పామును, పురుగులూరే చచ్చిన కుక్క మాంసమును, మురిగిన కప్పలను తినేది. శారీరక స్పృహ లేదు ఆవిడకు. పేడ దిబ్బ గుంటలోని మురుగు నీరు త్రాగింది ఆమె. అవధూత స్థాయికి చేరిన వారు, చేరబోయే వారికి సహ్యాము, అసహ్యము ఉండవు. సాయి సాహిత్యంలో కూడా ఇటువంటి జుగుప్సాకర సంఘటనలు ఎక్కువగా లేవు గాని, అక్కడక్కడా ఉన్నాయి. కుశాభావ్ అనే సాయి భక్తుడు సాయిబాబా చేసిన వమనంలోని గడ్డలను తిన్నాడు. సాయి తినవద్దు అన్నట్లు కొడుతున్నా అతను తిన్నాడు. ఇక ఉపాసనీ జీవితంలో కూడా జుగుప్సాకర విషయాలు న్నాయి. ఉపాసనీ షిరిడీలో ఉన్న ప్పుడు కుష్టు వ్యాది గ్రస్తునకు చేయు సేవ బుద్ధిని పరిశుద్ధం చేస్తుంది. ఇంకా ఉన్నత పథంలోనికి కూడా తీసుకు పోతుంది. ఈ విషయాన్ని ఆయన జూన్ 21, 1924న తెలియచేశారు. ఇతరుల స్థితిని గాని, ఆహారాన్ని గాని చూచి జుగుప్స చెందకుందు ముగాక! అంతా ఈశ్వర సృష్టి అని మనము గ్రహిస్తే జుగుప్సకు చోటే ఉండదు. అట్టి ఏకత్వాన్ని మనకు సాయి ప్రసాదించు గాక!



- యం.పి.సాయినాథ్

## చైనా మాస్టర్స్ సూపర్ బ్యాడ్మింటన్‌లో..
# అనుపమ సంచలనం



**ఢిల్లీ:** చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రౌండ్‌లో భారత్ యువ షట్లర్ అనుపమ ఉపాధ్యాయ సంచలనం సృష్టించింది. ప్రపంచ 15వ ర్యాంకర్, సీనియర్‌ను మట్టి కరిపించింది. చైనాలోని షెన్‌జెన్‌లో జరిగిన మాస్టర్స్ సూపర్ టోర్నమెంట్‌లో జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో 19 ఏళ్ల అనుపమ 21-17, 8-21, 22-20తో ప్రపంచ 15వ ర్యాంకర్, అమెరికాకు చెందిన బీవెన్ జెంగ్‌ను ఓడించింది. 48 నిముషాల పాటు హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో అమె అరంభం నుండే దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో మొదటి గేమ్‌లో 11-3తో అధిక్యం సాధించింది. తర్వాత జెంగ్ కోలుకున్నా అప్పటికే అధిక్యంలో ఉన్న అనుపమ అ గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్ ఒక దశలో ఇరువురు 20-20తో సమంగా నిలిచినప్పటికీ జెంగ్ చేసిన తప్పిదాలతను స్వినియోగం చేసుకున్న భారత్ షట్లర్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్యాభర్తల జంట సుమిత్‌రెడ్డి-సికిరెడ్డి 23-21, 17-21, 21-17తో అమెరికాకు చెందిన ప్రెస్లీ స్మిత్, జెన్నీ ద్వయాన్ని ఓడించి ప్రిక్వార్టర్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియన్షు రాజావత్, మహిళల సింగిల్స్‌లో అకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.

# వరల్డ్ నంబర్ 1 హార్ధిక్ పాండ్యా




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా సత్తా చాటాడు. టీ20 పురుషుల ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సంపాదించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో ఆలౌ రౌండ్ ప్రతిభతో ఆకట్టు కున్న హార్ధిక్‌నప్రపంచ నెంబర్ 1గా అవతరించాడు. ఈ మేరకు ఈ ర్యాకింగ్స్‌ను బుధవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకిన హార్ధిక్ అగ్ర పీఠం కైవసం చేసుకున్నాడు. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ, ఇంగ్లండ్ విధ్వంసకర వీరుడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను హార్ధిక్ అధిగమించాడు. మరోవైపు టీమిండియా యువ సంచలనం, సెంచరీల విరుదు తిలక్‌వ వర్మ ఏకంగా 69 స్థానాలు ఎగబాకి టీ20 మెన్స్ బ్యాటర్స్ ర్యాకింగ్స్‌లో 3వ ర్యాంకు సాధించడం విశేషం. అదే విధంగా మరో శతకాల ప్లేయర్ సంజు శాంసన్ కూడా 17 స్తానాలు జంప్ చేసి 22వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఐసీసీ మెన్స్ ఆల్ రౌండర్ల ర్యాంక్‌లో టాప్ 5లో 244 రేటింగ్ పాయింట్లతో హార్ధిక్ పాండ్యా (భారత్) అగ్రస్థానంలో ఉండగా, 231 పాయింట్లతో దీపేంద్ర సింగ్ ఐరీ (నేపాల్) 2వ, 230 పాయింట్లతో లియామ్ లివింగ్‌స్టన్ (ఇంగ్లండ్), 209 పాయింట్లతో మార్కస్ స్టోయినిస్ (ఆస్ట్రేలియా), 209 పాయింట్లతో వనిందు హసరంగ (శ్రీలంక) ఉన్నారు. అలాగే బ్యాటర్ల జాబితాలో 855 పాయింట్లతో ట్రవిస్ హెడ్ (ఆస్ట్రేలియా), 828 పాయింట్లతో ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), 806 పాయింట్లతో తిలక్ వర్మ (భారత్), 788 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ (భారత్), 742 పాయింట్లతో బాబర్ అజం (పాకిస్థాన్) వరుసగా టాప్ 5 స్థానాల్లో ఉన్నారు.




## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో..
# స్మృతి కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్

**ఢిల్లీ:** మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో టిమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధన కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్ పట్టుకుంది. డబ్ల్యూబీబీఎల్‌లో ఆడిలైడ్ స్ట్రయికర్స్‌కు ఆడే మంధన పెర్త్ స్కార్చర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అదిరిపోయే ఫీల్డింగ్ విన్యాసాన్ని ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి అమండ జేడ్ బౌలింగ్‌లో కార్లీ లీసన్ క్యాచ్‌ను పట్టుకుంది. స్కార్చర్స్ ఇన్నింగ్స్ 15వ తొలి బంతికి లీసన్ కవర్స్ దిశగా షాట్ ఆడగా, మిడ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న స్మృతి వెనక్కు పరిగెడుతూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టుకుంది. ఈ మ్యాచ్‌లో స్మృతి మొత్తం 3 క్యాచ్‌లు పట్టుకుంది. ఈ మూడు అద్భుతమైన క్యాచ్‌లే కావడం విశేషం. మైదానంలో పాదరసంలా కదిలిన స్మృతి బ్యాట్‌తోనూ రాణించింది. 29 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 41 పరుగులు చేసింది. స్మృతి బ్యాట్‌తో, ఫీల్డ్‌తో రాణించడంతో ఆడిలైడ్ స్ట్రయికర్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ జట్టులో మందన 41 పరుగులు, కేటీ మ్యాక్ 41 పరుగులు, లారా వోల్వార్ట్ 48 పరుగులతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది.. స్కార్చర్స్ బౌలర్లలో అలానా కింగ్ 3 వికెట్లు, కెప్టెన్ షోఫీ డివైన్ 2 వికెట్లు పడగొట్టగా, క్లోఇన్స్‌వర్త్ ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 170 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిఇగిన స్కార్చర్స్ టీమ్ బ్యాటర్ మెగాన్ షట్ 3/19, ముసాంగ్వే 2/35, అమండ జేడ్ వెల్లింగ్టన్ 2/26, తహిల మెక్‌గ్రాత్ 1/27 ధాటికి నిర్ణీత ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేయగలిగిందిఇ. స్కార్చర్స్ ఇన్నింగ్స్‌లో బ్రూక్ హ్యాలీడే 47 పరుగులు, సోఫీ డివైన్ 35 పరుగులు, అలానా కింగ్ 29 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు.



# గవాస్కర్ ట్రోఫీ భారత్‌కు చావో రేవో






## వరల్డ్ టెస్టు ఫైనల్‌కు చేరాలంటే ఇదే కీలకం
## విధిగా 4-0తో సిరీస్ గెలవక తప్పని పరిస్థితి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ రేపటి నుండి ప్రారంభం కాబోతోంది. ఈ సిరీస్ టీమిండియాకు చావో రేవో లాంటిదే అని చెప్పవచ్చు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు చేరాలంటే గావస్కర్ ట్రోఫీ 4-0తో సిరీస్ గెలవాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. ఇది జరగాలంటే భారత్ బ్యాటర్లు అసాధరణంగా ప్రదర్శన చేయాల్సిందే. ఇటీవల సొంత గడ్డ మీద న్యూజిలాండ్ చేతిలో టీమిండియా వైట్‌వాష్‌కు గురి కావడంతో ప్రస్తుతం జట్టు ప్లేయర్లంతా తీవ్ర ఒత్తిడి, విమర్శలను ఎదుర్కొంటున్నారు. దీనికి తగినట్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రాహుల్ లాంటి సీనియర్లు ఫామ్‌లో లేకరపోవడంతో పాటు, షమీ కూడా అందుబాటులో లేదు మరోపక్క ప్రత్యర్థి జట్టు గత రెండు సీజన్లలో వలె అంత తేలిగ్గా లొంగేలా కనిపించడం లేదు. ఆస్ట్రేలియా జట్టులో మ్యాచ్ విన్నర్లు చాలా మంది ఉన్నారు. అందరి కన్నా స్టీవ్ స్మిత్‌తో టీమిండియాకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఆ మధ్యలో బాల్ టాంపరింగ్ వివాదం వల్ల ఓ రెండేళ్లు స్మిత్ ఇబ్బంది పడ్డాడు. అయితే అంతకు ముందు స్టీవ్ స్మిత్ ఎలా పరుగుల వరద పారించాడనేది అందరికీ తెలిసిందే. పైగా భారత్ జట్టు అంటే అతడికి ప్రియమైన ప్రత్యర్ధిగా భావిస్తాడు. 2014లో ఏకంగా 4 సెంచరీలతో చెలరేగి ఆడిన స్టీవ్ స్మిత్, గత రెండు సిరీస్‌ల్లో మాత్రం ఒక మోస్తరు ప్రదర్శన మాత్రమే చేశాడు. గత ఏడాది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియాపై శతకం బాది ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక ట్రావిస హెడ్, నిరుడు డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు, వన్డే ప్రపంచ కప్ తుది పోరులో భారత్‌ను దెబ్బ కొట్టిన దెబ్బ ఇప్పటికీ టీమిండియాను భయపెడుతోంది. అలాగే ఓపెనింగ్‌లో ఉస్మాన్ ఖవాజా, మూడో స్థానంలో లబుషేన్ వంటి మెరుగైన బ్యాటర్లు ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హెడ్, కేరీ కీలక పాత్ర పోసించే సత్తా ఉంది. అంతేకాకుండా బౌలింగ్‌లోనూ ఆస్ట్రేలియా బలంగా ఉంది. కెప్టెన్ కమిన్స్‌తో పాటు, స్టార్క్, హేజల్ ఉడ్‌లను ఎదుర్కోవడం అంత ఈజీ కాదు. మరో పేసర్ బోలెండ్ కూడా మంచి ఊపు మీదే కనిపిస్తున్నాడు. కాగా ఆస్ట్రేలియా తమ తుది జట్టులో ఒక స్పిన్నర్‌కు ఛాన్స్ ఇస్తుంది కానీ, ఆ ఒక్కడూ అదిరే ప్రదర్శన చేస్తాడు. లైయన్ ఎలాంటి పిచ్‌పై అయినా టర్న్ చేసి వికెట్లు పడగొట్టగలడు. ఇక లోయరార్డర్‌లో ఆడే కమన్స్, స్టార్క్ బ్యాటింగ్‌లోనూ మంచి ప్రదర్శన చేయగలిగే సత్తా ఉంది. ఇంకా చెప్పాలంటే ఆస్ట్రేలియాకు సిరీస్‌లో ఏకైక సమస్య, ఖావాజాకు సరైన ఓపెనింగ్ భాగస్వామి ఉండకపోవడమే. వార్నర్ రిటైర్ అయ్యాక స్మిత్‌ను ఆ స్థానంలో ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఇక పోతే కొత్త ప్లేయర్ మెక్‌స్వీనీకి అవకాశమిచ్చారు. అతడు కూడా గణనీయంగా సత్తా కలిగిన ప్లేయర్‌గానే భావించి జట్టులో చోటిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా ఎంత వరకూ వ్యూహాత్మకంగా ఆడి విజయం సాధించి, తద్వారా వరల్డ్ ఛాంపియన్ షిఫ్ ఫైనల్‌కు వెళుతుందనేది సర్వత్రా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

## శ్రీలంక, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు





**ఢిల్లీ:** శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య మూడో వన్డే మ్యాచ్ అర్థంతరంగా రద్దయింది. పల్లెకెలె వేదికగా ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా నిలిపివేసినట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 21 ఓవర్ల పాటు సజావుగా సగింది. ఆ తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మ్యాచ్ ఆగిపోయే సమయానికి న్యూజిలాండ్ వికెట్ నష్టానికి 112 పరుగులు చేసింది. టీమ్ రాబిన్సన్ 9 పరుగులు చేసి ఔట్ కాగా, విల్ యంగ్ 56 పరుగులు, హెన్రీ నికోల్స 46 పరుగులతో అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్‌కు ఓ వికెట్ దక్కింది.. కాగా, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో శ్రీలంక తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఆధిక్యాన్ని సంపాదించుకుంది. తద్వారా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.. ఈ సిరస్‌కు ముందు రిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1-1తో డ్రా అయింది. రెండు మ్యాచ్‌ల ట20, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటించింది..

# వాణిజ్యం

# 70.95 బిలియన్ డాలర్లకు విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఇండస్ట్రియల్ ఛాంబర్ సీఐఐ ప్రకారం మేక్ ఇన్ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వివిధ రంగాలకు ఉత్పత్తి అనుబంధిత ప్రోత్సాహక పథకాలు (పీఎల్ఐ) భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో సహాయపడుతున్నాయని పేర్కొంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవుల వంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచడంతో దేశీయ పరిశ్రమను మరింత పోటీగా మారుస్తున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు రాసిన లేఖలో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు భారతదేశానికి అనుకూలంగా మారడంతో అదే సమయంలో భారతదేశంలో విధాన మార్పు కూడా సంభవించిందని అనేకప్రపంచ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను విస్తరించాలని చూస్తున్నాయని నవంబర్ 5న రాసిన లేఖలో పేర్కొన్నారు. ఎఫ్‌డీఐ ఇన్‌ఫ్లోలు 2014-15లో 45.14 బిలియన్‌ల డాలర్ల నుంచి 2023-24 నాటికి 70.95 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ పెట్టుబడుల పెంపుతో భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్ప డానికి విదేశీ పెట్టుబడి దారుల ఆసక్తిని తెలియ జేస్తున్నాయి. ముఖ్యంగా పీఎల్ఐ పథకాలు భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఆటో, ఎలక్ట్రానిక్స్, మెషినరీ, కెమికల్స్, షిప్పింగ్, రైల్వేస్, ఇతర రంగాలలో భారతదేశానికి సంబంధించిన తయారీ సామర్థ్యాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేక్ ఇన్ ఇండియా చొరవలోని ప్రతి అంశాన్ని, వ్యాపారాన్ని సులభతరం చేయడం, లాజిస్టిక్స్, కనెక్టివిటీ, పెట్టుబడి ప్రమోషన్ విషయాల్లో వినూత్న విధానాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు.




## నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులు షురూ

**ముంబై, నవంబరు 20:** దక్షిణాఫ్రికాకు సరికొత్త ఈసీయూవీ న్యూ నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులను నిస్సాన్ మోటార్ ఇండియా ప్రారంభించింది. ఒక కారు, ఒకే ప్రపంచం విధానంతో పాటు భారత్‌ను గ్లోబల్ ఎక్స్‌పోర్ట్ హబ్గా మార్చాలన్న లక్ష్యంలో భాగంగా ఎగుమతులు చేపట్టారు. ఈ వాహనాలు చెన్నైలోని నిస్సాన్ అలయన్స్ ప్లాంట్ నుండి ఎగుమతి అవుతున్నాయి. సరికొత్త మాగ్నైట్ మోడల్స్ దిగుమతి చేసుకున్న మొదటి మార్కెట్‌గా దక్షిణాఫ్రికా అంతర్జాతీయంగా నిలిచింది. భారత్‌లో లాంచ్ అయిన ఒక నెలలోనే, చెన్నై పోర్ట్ నుండి 2,700 యూనిట్లకు పైగా న్యూ మాగ్నైట్ వాహనాలు ఎగుమతయ్యాయి. కాగా 2020 డిసెంబర్‌లో మాగ్నైట్ లాంచ్ అయినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా 150,000 యూనిట్లకు పైగా అమ్ముడుపోయాయి. ఇది నిస్సాన్‌కు మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ చొరవ విజయాన్ని దాటుతోంది. బోల్డ్ లుక్, మెరుగైన భద్రతా ఫీచర్లు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన న్యూ మాగ్నైట్ ఈ యేడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో లాంచ్ అయింది.




## విశాల్ మెగా మార్ట్ ఐపిఒ!

**ముంబై, నవంబరు 20:** సూపర్ మార్కెట్ చైన్ విశాల్ మెగా మార్ట్ పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతున్నట్లు చూపిస్తుంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్‌లో ఐపీవో చేపట్టనుంది. రూ.8,000 కోట్లు సమీకరించే ప్రణాళికలో ఉంది. పీఈ దిగ్గజం కేదారా కేపిటల్ అండ్ పార్ట్నర్స్‌కి పెట్టుబడులున్న కంపెనీ లిస్టయితే 2024 యేడాదికి అతిపెద్ద ఇష్యూగా నిలవనుంది. ఇంకా దేశీయ ప్రైమరీ మార్కెట్లో నాలుగో పెద్ద ఐపీవోగా రికార్డులకు ఎక్కనుంది. మార్చితో ముగిసిన (2023-24) రూ.8,912 కోట్ల ఆదాయం, రూ.462 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవల నమోదవుతున్న దిద్దుబాట్ల కారణంగా నవంబర్‌లో చేపట్టిన ఇష్యూని విశాల్ మెగామార్ట్ డిసెంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఇప్పటికే లండన్, సింగపూర్ తదితర ప్రాంతాలలో రోడ్లపై విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లతో చర్చలు సంబంధిత వ్యక్తులకు చేరాయి. కాగా వచ్చే నెల మధ్యలో చేపటనున్న ఐపీవోలో రాజా ఈక్విటీ జారీలేనట్లు కనిపిస్తోంది.




నిధుల సమీకరణకు వీలుగా హోల్డింగ్ కంపెనీ సంయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి వాటాలు విక్రయించబడతాయి. ప్రస్తుతం విశాల్ మేగామార్ట్‌లలో సంయత్ సర్వీసెస్‌కు 96.55 శాతం వాటా ఉంది. కంపెనీ సీఈవో గుణేందర్ కపూర్ వాటా 2.45శాతంగా ఉంది. సుమారు 626 సూపర్ మార్కెట్ల ద్వారా కంపెనీ దుస్తులు, ఎఫ్ఎక్స్, సాధారణ వర్తక వస్తువులు తదితర పలు ప్రొడక్టులను విక్రయిస్తోంది.


## వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై విప్రో చైర్మన్ కొత్త పంథా

**ముంబై, నవంబరు 20:** వర్క్‌లైఫ్‌బ్యాలెన్స్ అంశంపై ఎప్పుడూ భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉంటాయి. పని వ్యక్తిగత జీవితం మధ్య సమతూకం చాలా ముఖ్యమైనదని కొందరు భావిస్తుంటే, పనికే ఎక్కువ సమయం కేటాయించాలని వాదించేవారూ ఉన్నారు. తాజాగా ఈ అంశంపై విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చాలా ముఖ్యమైనదన్న ఆయన, విషయం ఇప్పుడు వివాదంగా మారిపోయింది.

బెంగళూరు టెక్ సమ్మిట్ 2024లో పాల్గొన్న రిషద్ ప్రేమ్ జీ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యమైన అంశం. కోవిడ్ విజృంభణ కంటే ముందు ఈ విషయాన్ని తెలుసుకున్నా. ఆ తర్వాత వచ్చిన హైబ్రిడ్ వర్కింగ్ మోడల్ కూడా వర్క్ లైఫ్ బ్యాలెన్స్ సాయపడుతుందని నమ్మాలా అని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఒకప్పుడు ఆఫీసుకు వచ్చి పని ముగించుకొని ఇంటికి వెళ్లాక మిగిలిన సమయం అంతా కుటుంబంతో గడిపేవాళ్లం. కానీ ఉద్యోగుల అభిప్రాయాలు మారాయి. ఇప్పుడు విధులు నిర్వహించే సమయంలోనూ ఇన్‌స్టాగ్రామ్ స్క్రోల్ చేయడానికి టైం కావాలని కోరుకుంటున్నారు. అలా కొంత సమయం కూడా పనిచేయడం లేదు అని ప్రేమజీ అన్నారు. పని గంటల విషయంలో ఇన్ఫోసిస్ నారాయణ (నారాయణ మూర్తి) మూర్తి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రేమ్‌జి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వారానికి 70 గంటల పని చేయాలనే తన విధానానికి తుది వరకు మద్దతు ఉంటుందని నారాయణమూర్తి తాజాగా పునరుద్ఘాటించారు. అంతేకాదు తనకు లైఫ్ బ్యాలెన్స్ విధానంపై విశ్వాసం లేదని వెల్లడించిన విషయం తెలిసిందే.


## జాగ్వార్ కొత్త లోగో ఆవిష్కరణ

**ముంబై, నవంబరు 20:** టాటామోటార్స్ యాజమాన్యంలోని లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ (జాగస్) కొత్త లోగోను ఆవిష్కరించింది. త్వరలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకురానున్న తరుణంలో లోగోను సరికొత్తగా తీర్చిదిద్దింది. కాపీ నాథింగ్ క్యాప్షన్‌లో లోగోకు సంబంధించిన చిన్న క్లిక్కైనను ఎక్స్‌వేదికగా పంచుకుంది. జాగ్వార్ విద్యుత్ వాహనాన్ని రాణించాలని చూస్తోంది. 2025 నాటికి మూడు ఎలక్ట్రిక్ కార్ల మోడళ్లను తీసుకు రావాలని ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తలోగోను లాంచ్‌చేసింది. జాగ్వల్ పాత లోగోకి కాస్త భిన్నంగా దీన్ని రూపొందించింది. కొత్త లోగోలో అప్పర్క్యాస్, లోయర్క్యస్ పదాలతో కలిపి లోగో పేరు జాగ్యూర్‌గా తీర్చిదిద్దారు.




## ఫైనాన్స్ డీల్స్‌లో చైనా కంటే మనమే ఎక్కువ

**ముంబై, నవంబరు 20:** జనవరి-అక్టోబర్ కాలంలో భారతదేశం డీల్ పరిమాణంలో 11.9శాతం పెరుగుదలను చూసింది. ఇది ఆసియాపసిఫిక్ ప్రాంతంలో మొత్తం ట్రెండ్‌ను బకింగ్ చేసిందని ప్రముఖ డేటా, అనలిటిక్స్ కంపెనీ గ్లోబల్‌డేటా నివేదిక తెలిపింది. మరో వైపు, ఈ కాలంలో చైనా డీల్ పరిమాణంలో 22.9 శాతం క్షీణతను చవిచూసింది. 2024 జనవరి నుంచి అక్టోబర్ వరకు ఆసియా పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో మొత్తం 11,808 ఒప్పందాలు (విలీనాలు, కొనుగోళ్లు, ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ ఒప్పందాలు) ప్రకటించారు. 2023లో ఇదే కాలంలో ప్రకటించిన 12,406 డీల్‌లతో పోలిస్తే ఈ ఏడాది 4.8 శాతం క్షీణతను చవిచూసింది. జనవరి-అక్టోబర్ మధ్య కాలంలో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ డీల్స్ వరుసగా 16.3 శాతం, 10 శాతం చొప్పున క్షీణించాయని ఒక విశ్లేషణ వెల్లడించింది. అయితే ఈ సమీక్ష వ్యవధిలో ఎం ఏ డీల్‌ల వాల్యూమ్ స్వల్పంగా మెరుగుదలను చవిచూసింది. ఏపీఏసీ డీల్ యాక్టివిటీ క్షీణించడం అనేది గ్లోబల్ ట్రెండ్‌కు అనుగుణంగా ఉంది. ఇందులో అన్ని ప్రాంతాలు డీల్ వాల్యూమ్‌లో పడిపోయాయి. ఏపీఏసీ ప్రాంతం సాపేక్షంగా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. భారతదేశం వంటి కొన్ని ఏపీఏసీ దేశాల్లో అమలు చేస్తున్న ఒప్పంద కార్యకలాపాల మెరుగుదల వల్ల చైనా ఈ స్థాయి క్షీణతను చవిచూసిందని నివేదిక పేర్కొన్నారు. అలాగే సింగపూర్, మలేషియా, హాంకాంగ్, ఇండోనేషియాలు డీల్ పరిమాణంలో వరుసగా 17.6శాతం, 14.4శాతం, 13.9 శాతం, 33 శాతం క్షీణతను చవిచూశాయి. అక్టోబర్‌లో వెలువడిన మరో నివేదిక ప్రకారం ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశంలో విలీనాలు, కొనుగోళ్ల ఒప్పంద కార్యకలాపాల విలువ 66 శాతం పెరిగింది. అంటే దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 10 శాతం వృద్ధిని అధిగమించింది. మొత్తం ఆసియా పసిఫిక్ ప్రాంతం విషయానికి వస్తే 5 శాతం తగ్గింది. భారతదేశానికి సంబంధించిన ప్రత్యేక స్థితిస్థాపకత, ఆకర్షణ వల్ల ఈస్థాయి వృద్ధి సాధ్యమైందని నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా టెక్నాలజీ, మీడియా, ఇండస్ట్రియల్స్, హెల్త్‌కేర్ వంటి రంగాలు మేక్ ఇన్ ఇండియా చొరవతో భారీ ఒప్పందాలకు కారణమయ్యాయి.



## అర్వా ఎలక్ట్రిక్‌తో ప్యూర్ 'ఇవి' డీల్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్(ఇవి) టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ ఇవి (ప్యూర్ ఇవి) (గ్లోబల్ మార్కెట్). 2 (మిడిల్ ఈస్ట్), ఆఫ్రికా(ఆఫ్రికా) దేశాల్లో ఎలక్ట్రిక్ వాహానాలను విక్రయించడానికి క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్ (క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్) అనుబంధ సంస్థ ఆర్వా ఎలక్ట్రిక్ (అర్వా ఎలక్ట్రిక్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా వచ్చే రెండేండ్లలో 50 వేల యూనిట్ల ఎకోడ్రైఫ్ట్, ఈట్రిస్ట్ ఎక్స్ ఎలక్ట్రిక్ వాహానాలను ఎగుమతి చేయనుంది. ఆ తర్వాత నుంచి ఏడాదికి 60,000 యూనిట్లను సరఫరా చేయాల్సిన సమాచారం. ప్యూర్వే ఫౌండర్ అండ్ మేజర్జింగ్ డైరెక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం కేవలం విక్రయాలను మాత్రమే కాకుండా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికన్ దేశాలలో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవడానికి ఉపయోగపడుతుంది. అక్కడి మార్కెట్లలో ప్యూర్ 'ఇవి' బ్రాండ్ వాహానాలను పరిచయం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లో మా ఉనికిని చాటుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. కాగా ప్యూర్ 'ఇవి' ఎగుమతి చేయనున్న ఎకోడ్రైఫ్ట్ 'ఇవి' ప్రారంభ ధర రూ. 1,19,999 (ఎక్స్‌షోరూమ్) ఉండగా, ఈట్రిస్ట్ ఎక్స్ ప్రారంభ ధర రూ.1,49,999గా ఉంది. ఎకోడ్రైఫ్ట్ బైక్ ఒక సారి ఫుల్ ఛార్జీ చేస్తే 151కిమీ రేంజ్ అందిస్తుంది. ఈట్రిస్ట్ ఎక్స్ బైక్ ఒకఫుల్ ఫుల్‌ఛార్జీతో 171కిమీ వరకు రేంజ్ అందిస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.